# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 71 | హైదరాబాద్ | ఆదివారం 31-08-2025 | పేజీలు : 12 | వెల : 1.00





ట్రంప్ వల్ల అమెరికా పరువు పోతోంది..

## నేటి భారతం

- అదృష్టం అంటే ధనం, ఆస్తులుండటంకాదు.. చేతి నిండా పని, కడుపునిండా తిండి, కంటి నిండా నిద్ర, కష్టసుఖాలను పంచుకునే సన్నిహితులుండటమే
- ఒకే ఒక్క రోజు బ్రతికే పువ్వే తల ఊపుతూ విరబూసి నవ్వుతూ ఉంటే... నూరేళ్ళు బ్రతికే మనం చిరునవ్వుతో బ్రతకలేమా ?
- బ్రతికేద్దాం నేస్తమా.... ఉన్నది ఒక్కటే జీవితం "నీ జీవితమే నీకు టీచర్. నీ జీవనగమనంలో అది నిరంతరం పాఠాలు నేర్పుతూనే ఉంటుంది"
- ఒక పని గురించి ఎక్కువ సమయం ఆలోచిస్తూ ఉంటే... దానిని ఎప్పటికీ పూర్తి చేయలేవు."
- "నువ్వు నిజంగా జీవితాన్ని ప్రేమిస్తుంటే.. సమయాన్ని వృథా చేయవద్దు, ఎందుకంటే జీవితాన్ని నిర్దేశించేది సమయమే"
- "ఓటమి అనేది ఒక ఆలోచన.. వాస్తవంగా అంగీకరించనంతవరకు ఓటమి ఎవరిని ఓడించలేదు..."
- మనసు ఎంత నిర్మలంగా ఉంటే... దానిని నియంత్రించడం అంత సులభం.



# మురుగు పొంగొద్దు.. నీట మునగొద్దు

- సిల్ట్ రిమూవల్ పనుల్లో హైడ్రా తలమునకలు..
- క్షేత్రస్థాయిలో పరిశీలించిన హైడ్రా కమిషనర్..
- కృష్ణానగర్ నివాసితులతో త్వరలో సమావేశం..

**హైదరాబాద్, (భారత శక్తి) ఆగస్టు 30:** అమీర్ పేట వద్ద వరద ముప్పు నివారణకు హైడ్రా చర్యలు కొనసాగుతున్నాయి. సంబంధిత శాఖల సహకారంతో పెద్దమొత్తంలో పూడిక తీత పనులు జరుగుతున్నాయి. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంతాల్లో పర్యటించి సమస్య పరిష్కారానికి దిశా నిర్దేశం చేసిన విషయం విధితమే. ఈ క్రమంలోనే అమీర్ పేట తో పాటు.. కృష్ణానగర్ లోని వరద ముప్పు ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శనివారం మరోసారి పర్యటించారు. వర్షాల సమయంలో వరద, నిత్యం మురుగు ముంచెత్తే ప్రాంతాలన్నిటినీ కలియదిరిగారు. దశాబ్దాలుగా పేరుకుపోయిన పూడికతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న నాలాలను పరిశీలించారు. ఈ నెల 26న పర్యటించి.. నాలాల్లో పూడికతీతకు ఆదేశించిన తర్వాత ఆ ప్రాంతాలలో పనులను పర్యవేక్షించారు. స్థానికులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి ఉన్న అవకాశాలను చర్చించారు. ఇటీవల హైడ్రా వచ్చి పూడిక తీత పనులను చేపట్టాక పరిస్థితి కొంతమేర మెరుగుపడిందని.. ఈ పనులు కొనసాగించాలని హైడ్రా కమిషనర్ కు పలువురు విజ్ఞప్తి చేశారు. త్వరలోనే అందరితో సమావేశాన్ని ఏర్పాటు చేసి..

తరువాయి 12లో

# ఎస్‌సీవో సదస్సు కోసం చైనాలో అడుగుపెట్టిన ప్రధాని




- ఎస్‌సీవో శిఖరాగ్ర సదస్సు కోసం చైనాకు ప్రధాని మోదీ
- టియాన్జిన్ నగరానికి చేరుకున్న భారత ప్రధాని
- చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ప్రత్యేకంగా భేటీ
- రష్యా అధ్యక్షుడు పుతిన్‌తోనూ చర్చలు జరపనున్న మోదీ
- అమెరికా సుంకాల నేపథ్యంలో పర్యటనకు పెరిగిన ప్రాధాన్యం





## అసెంబ్లీ సమావేశాలు రెండ్రోజులే జరుపుతారట!

: హరీశ్ రావు

## అసెంబ్లీకి రాకపోతే తప్పు ఒప్పుకున్నట్టే




# వెంకన్నపై భారం వేసి బుల్లెట్‌లా దూసుకెళ్తా




- కుప్పం నియోజకవర్గానికి చేరిన కృష్ణా జలాలు.. పరమసముద్రం వద్ద జలహారతి
- రాయలసీమను రత్నాల సీమగా మార్చే బాధ్యత తనదేనని చంద్రబాబు స్పష్టీకరణ
- వైసీపీ హయాంలో ప్రాజెక్టులపై కేవలం రూ. 2 వేల కోట్లే ఖర్చు చేశారని విమర్శ
- వచ్చే ఏడాదికల్లా చిత్తూరుకు కూడా హంద్రీనీవా నీళ్లు అందిస్తామని హామీ

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై
# తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు

- రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం
- రిజర్వేషన్లపై గత ప్రభుత్వం విధించిన పరిమితిని ఎత్తివేస్తూ జీవో జారీ చేయాలని నిర్ణయం
- కోదండరామ్, అజారుద్దీన్‌లను ఎమ్మెల్సీలుగా ఎంపిక చేయాలని కేబినెట్ నిర్ణయం



భారత శక్తి®

## ఊపందుకొంటున్న స్వదేశీ ప్రచారం

శక్తివంతమైన, అభివృద్ధి చెందిన భారత్‌కు.. స్వయంసమృద్ధి చెందిన భారతదేశమే పునాది. రక్షణ, సాంకేతికత, ఇంధన, అంతరిక్షంతో పాటు తయారీ రంగాల్లో పురోగతి 2047 నాటికి మనల్ని అభివృద్ధి చెందిన భారత్‌గా నిలుపుతుంది'ఇటీవల 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి కార్యక్రమాలను నొక్కిచెబుతూ చేసిన వ్యాఖ్యలివి.యువత స్వదేశంలోనే జెట్ ఇంజిన్లు, సెమీకండక్టర్ చిప్స్, ఇతర సాంకేతిక ఉత్పత్తులను అభివృద్ధి చేయాలని కోరుతున్నా. తద్వారా మనం స్వయంసమృద్ధి సాధించగలం" అని అన్నారు.స్వయంసమృద్ధి అంటే, కేవలం దేశానికే పరిమితం కాదని.. ఇతర దేశాలతో పరస్పర సహకారం కొనసాగిస్తూ శక్తిసామర్థ్యాలను, స్వయంప్రతిపత్తిని పెంపొందించుకోవడమని కూడా అన్నారు.కార్లు, ఫోన్ల తయారీ నుంచి వస్త్రాలు, ఆహార భద్రత వరకూ భారత్ గత కొన్నేళ్లుగా అద్భుతమైన పురోగతి సాధించింది.అయితే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో గందరగోళ పరిస్థితులు, భారత్‌పై అమెరికా 50 శాతం సుంకాల విధింపు వంటి వాటి కారణంగా, 'స్వదేశీ' ప్రచారం ఊపందుకుంటోంది.వ్యవసాయం, మైనింగ్, ఇనుము, ఉక్కు, వాహనాల విడిభాగాలు, పారిశ్రామిక యంత్రాలు, ఫర్నిచర్, తోలు, పాదరక్షల తయారీ, దేశీయ రక్షణ రంగ ఉత్పత్తులు, ఐటీ, ఇతర డిజిటల్ సేవల రంగాల్లో భారత్ స్వావలంబన సాధించింది.కానీ, ఇంకా విదేశీ ముడి పదార్థాలు, టెక్నాలజీ, రీసర్చ్‌పై ఆధారపడిన అనేక రంగాలున్నాయి.మొబైల్ ఫోన్లు, అత్యాధునిక ఎలక్ట్రానిక్ పరికరాల తయారీకి అవసరమైన సెమీకండక్టర్ చిప్స్ వంటి హైటెక్ ముడి వస్తువులను భారత్ దిగుమతి చేసుకుంటోంది.అంతేకాకుండా.. చైనా సాంకేతిక నైపుణ్యం, సరసమైన ధరల కారణంగా భారత్ ఈ వస్తువుల కోసం చైనాపై ఎక్కువగా ఆధారపడుతోంది.ఈ సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ రంగంలో స్వావలంబన సాధించే దిశగా భారత్ ఇప్పటికే విధానపరమైన నిర్ణయాల విషయంలో చొరవ తీసుకుంది.మేక్ ఇన్ ఇండియా, ఇండియా సెమీకండక్టర్ మిషన్, ప్రొడక్ట్ లింక్డ్ ఇన్సెంటివ్ వంటి స్కీముల ద్వారా భారత్‌లో సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తికి అనువైన వాతావరణాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది.ముడి పదార్థాలు/వస్తువుల లభ్యత గురించి ఎలిస్టా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ సీఎండీ సాకేత్ గౌరవ్ మాట్లాడుతూ, "మేం స్మార్ట్ టీవీలను తయారుచేస్తాం. వాటిలో వినియోగించే ముఖ్యమైన విడిభాగాలను విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాలి. మా ఉత్పత్తులలో వినియోగించే అనేక భాగాలను ఇప్పటికీ దిగుమతి చేసుకుంటున్నాం. అవి భారత్‌లో తయారవడం లేదు" అని చెప్పారు.ఎలిస్టా కంపెనీ ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోని కడపలో రూ. 250 కోట్లతో మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌ను ప్రారంభించింది."అలాగే భారతీయ బ్రాండ్లు ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లలో ఒకటి ఏంటంటే.. ఇక్కడ తయారైన వస్తువులు నాణ్యత పరంగా బాగున్నప్పటికీ, మన వినియోగదారులు విదేశీ బ్రాండ్లనే ఇష్టపడతారు" అని సాకేత్ గౌరవ్ అన్నారు.అయితే, రానున్న ఐదేళ్లలో సెమీకండక్టర్స్, ఎలక్ట్రానిక్స్ రంగంలో భారత్ స్వయంసమృద్ధి సాధిస్తుందని కూడా ఆయన అన్నారు."ఐదు నుంచి ఆరేళ్లలో ముఖ్యమైన విడిభాగాలను ఇక్కడే తయారు చేయగలమని ఆశిస్తున్నా. ప్రస్తుతం, అందుకు అవసరమైన టెక్నాలజీ, ప్రాసెస్ చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు లేవు" అని సాకేత్ గౌరవ్ చెప్పారు."భారత్‌లో తయారైన ఉత్పత్తులు విదేశీ బ్రాండ్ల కంటే తక్కువ ధరకే లభిస్తాయి. కానీ, వినియోగదారులు విదేశీ బ్రాండ్లనే ఇష్టపడుతున్నారు."ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల నుంచి టర్బైన్ల వరకు, పర్మినెంట్ మాగ్నెట్స్, లైటింగ్, రాడార్ వ్యవస్థలు, ఎలక్ట్రానిక్ యుద్ధ పరికరాలు, అనేక ఇతర రోజువారీ నిత్యవసరాలతో సహా అనేక ఉత్పత్తుల తయారీకి అవసరమైన రేర్ ఎర్త్ మెటీరియల్స్ కోసం భారత్ దిగుమతులపైనే ఆధారపడుతోంది.భారత్ తనకు అవసరమైన రేర్ ఎర్త్ మెటీరియల్స్‌లో దాదాపు 99 శాతం దిగుమతి చేసుకుంటోంది. అందుకు చైనాపైనే ఎక్కువగా ఆధారపడి ఉంది.భారత్‌లో రేర్ ఎర్త్ మెటీరియల్స్‌ను రీసైక్లింగ్ చేసే అతిపెద్ద కంపెనీల్లో ఒకటైన అటెరో సీఈవో, కంపెనీ సహ వ్యవస్థాపకులు నితిన్ గుప్తా మాట్లాడుతూ, "భారత్ ప్రస్తుతం 99 శాతం రేర్ ఎర్త్ మెటీరియల్స్‌ను దిగుమతి చేసుకుంటోంది. కానీ, ఈ పరిశ్రమ పురోగతికి అనువైన వ్యవస్థను అభివృద్ధి చేసినట్లయితే.. భారత్ 70 శాతం అవసరాలను రీసైక్లింగ్ ద్వారా తీర్చుకోవచ్చు" అని అన్నారు.అటెరో కంపెనీ ఇటీవల తన సామర్థ్యాన్ని 300 టన్నుల నుంచి 30 వేల టన్నులకు పెంచుకుంది."చాలా ముఖ్యమైన ఉత్పత్తుల తయారీలో రేర్ ఎర్త్ మెటీరియల్స్ చాలా కీలకం. భారత్ ఈ విషయంలో స్వయంసమృద్ధి సాధించే దిశగా చర్యలు చేపట్టాల్సి ఉంది. భారత్‌లోనూ రేర్ ఎర్త్ మెటీరియల్స్ నిల్వలు ఉన్నాయి, కానీ ప్రస్తుతం వాటి మైనింగ్ జరగడం లేదు. ప్రపంచంలోని మొత్తం రేర్ ఎర్త్ మెటీరియల్స్‌లో 99 శాతం చైనా నుంచే వస్తున్నాయి, ఈ విషయంలో భారత్ ఇప్పటివరకూ పెద్దగా చేసిందేమీ లేదు" అని నితిన్ గుప్తా అన్నారు."రీసైక్లింగ్ హబ్‌గా మారడం ద్వారా భారత్ తన అవసరాలను తీర్చుకునే దిశగా ముందుకెళ్లొచ్చు. మనం మార్కెట్‌లో పోటాపోటీ ధరకు రీసైకిల్ చేయగలం, కానీ అది భారీ స్థాయిలో జరగాల్సిన అవసరముంది."అయితే, కేవలం రీసైక్లింగ్ ద్వారానే భారత్ అవసరాలు తీరతాయా? అనేదే ఇక్కడి ప్రశ్న.విషయంలో నితిన్ గుప్తా ఆశావహంగానే ఉన్నారు..2025 ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో, భారత్ 9.74 లక్షల టన్నుల డీఏపీ (డైఅమ్మోనియం ఫాస్ఫేట్)ను దిగుమతి చేసుకుంది. గత ఆర్థిక సంవత్సరంలో డీఏపీ మొత్తం దిగుమతులు దాదాపు 45.7 లక్షల టన్నులు. యూరియా దాదాపు 56 లక్షల టన్నులు. ఎరువుల తయారీలో ఇది చాలా కీలకం.దేశీయంగా అవసరమైన ఖనిజాల కొరతతో పాటు అభివృద్ధి చెందిన మైనింగ్, ప్రాసెసింగ్ వ్యవస్థ లేకపోవడం.లిథియం, కోబాల్ట్, మెగ్నీషియం, నికెల్ వంటి ముఖ్యమైన ఖనిజాలకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉంది. అయితే, ఈ కీలకమైన ఖనిజ నిల్వలు భారత్‌లో పరిమితంగానే ఉన్నాయి. లేదంటే నిల్వలు ఉన్నప్పటికీ.. మైనింగ్ సాధ్యమయ్యే పరిస్థితి లేదు.ఆర్థిక వ్యవహారాల విశ్లేషకులు, జర్నలిస్ట్ నరేంద్ర తనేజా మాట్లాడుతూ, "భారతీయ పరిశ్రమలు ముడి చమురు, పెట్రోకెమికల్స్ దిగుమతులపై ఆధారపడి ఉన్నాయి. పెట్రోకెమికల్స్‌పై ఆధారపడని రంగం దాదాపుగా అరుదు. కానీ, ఈ అవసరాలన్నింటికీ భారత్ దాదాపుగా దిగుమతులపైనే ఆధారపడుతోంది. భారత్‌లో ముడిచమురు నిల్వలు లేవని కాదు, కానీ అవి ఉన్నచోట్ల వాటిని వెలికితీయడంలోనూ సవాళ్లున్నాయి" అని అన్నారు.

# చెన్నై, హైదరాబాద్.., బెంగళూరు ఇక 2 అవర్స్

# అమరావతి నుంచి కొత్త లైన్లు

విజయవాడ, ఆగస్టు 30,

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి, హైదరాబాద్ మధ్య బుల్లెట్ రైళ్లు పరుగులు తీయనున్నాయి. హైదరాబాద్- చెన్నై మధ్య హైస్పీడ్ ఎలివేటెడ్ రైలు కారిడార్ నిర్మాణానికి సంబంధించిన ఎలైన్‌మెంట్‌కు ప్రాథమిక ఆమోదం లభించింది. ఈ కారిడార్ అమరావతిని చేరుకుంటూ, సీఆర్డీయే మీదుగా వెళ్తుంది. ఇదే విధంగా, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల మీదుగా వెళ్లే హైదరాబాద్- బెంగళూరు హైస్పీడ్ రైలు కారిడార్ ఎలైన్‌మెంట్‌కూ ప్రాథమిక ఆమోదం లభించింది. ఈ రెండు రైలు మార్గాల నిర్మాణంతో తెలుగు రాష్ట్రాల్లో ముఖచిత్రం పూర్తిగా మారిపోనుంది.మెట్రో నగరాల మధ్య బుల్లెట్ రైళ్లు నడిపేందుకు కేంద్ర ప్రభుత్వం హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్లను నిర్మిస్తున్నది. ఈ ప్రాజెక్టులో భాగంగా, హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ కారిడార్, హైదరాబాద్- బెంగళూరు కారిడార్లు ఏపీ మీదుగా వెళ్తాయి. ఈ రెండు కారిడార్లు ప్రారంభంలో హైదరాబాద్ నుంచి శంషాబాద్ వరకు 38.5 కిలోమీటర్ల వరకూ ఒకే మార్గంలో వెళ్తాయి. అనంతరం, చెన్నై, బెంగళూరు వైపుగా విడిపోయే వేర్వేరు మార్గాలుగా సాగుతాయి.హైదరాబాద్- చెన్నై హైస్పీడ్ కారిడార్ కోసం 839.5 కి.మీ, 749.5 కి.మీ, 744.57 కి.మీలతో 3 ప్రతిపాదిత మార్గాలను పరిశీలించారు. వీటిలో అతి తక్కువ దూరమైన 744.5 కి.మీ. మార్గాన్ని ఎలైన్‌మెంట్‌కు ప్రాథమికంగా ఖరారు చేశారు. ఈ కారిడార్‌లో తెలంగాణలో 6, ఆంధ్రప్రదేశ్‌లో 8, తమిళనాడులో 1 స్టేషన్ నిర్మించనున్నారు. ఏపీలో ప్రతిపాదిత స్టేషన్లు అమరావతి, గుంటూరు, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, నాయుడుపేట, తడ ఉన్నాయి.ఈ మార్గం హైదరాబాద్‌లో ప్రారంభమై అటు నుంచి శంషాబాద్, నార్కట్‌పల్లి, సూర్యాపేట, ఖమ్మం/కోదాడ మీదుగా అఖీఅం ప్రాంతానికి చేరుకుని, అక్కడి నుంచి గుంటూరు వైపు సాగుతుంది. గుంటూరు తర్వాత చీరాల వైపు వెళ్తూ, విజయవాడ - చెన్నై రైల్వే లైన్‌కు సమాంతరంగా చెన్నై వరకు వెళ్లేలా కారిడార్ నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టులో అత్యధికంగా ఏపీలో 448.11 కి.మీ, తరువాత తెలంగాణలో 236.48 కి.మీ, తమిళనాడులో 59.98 కి.మీ మేర రైలు మార్గం ఉండనుంది.ఈ కారిడార్‌ను తిరుపతి మీదుగా మళ్లిస్తే ప్రయాణికులకు మరింత సౌలభ్యం కలుగుతుందని ప్రాథమికంగా చర్చ జరిగింది. గూడూరు నుంచి తిరుపతి మీదుగా మారిస్తే, కారిడార్ పొడవు అదనంగా 53.5 కి.మీ దూరం పెరుగుతుంది. ఈ మార్పుతో నాయుడుపేట, తడ స్టేషన్లు మార్గంలో ఉ



ండకపోవచ్చు. మొత్తం హైస్పీడ్ ట్రాక్ నిర్మాణంలో డబుల్ ట్రాక్, లూప్‌లైన్లు, సైడింగ్స్ కలిపి మొత్తం 1,419.4 కి.మీ వరకు ట్రాక్ నిర్మించాల్సి ఉంటుంది.హైదరాబాద్- బెంగళూరు హైస్పీడ్ కారిడార్‌కు సంబంధించి మూడు ప్రతిపాదిత మార్గాలు 621.8 కి.మీ, 576.6 కి.మీ, 558.2 కి.మీలను పరిశీలించారు. వీటిలో 576.6 కి.మీ మార్గం అత్యుత్తమంగా భావించి ఎలైన్‌మెంట్‌కు ప్రాథమికంగా ఆమోదం లభించింది. ఈ మార్గం ప్రస్తుత హైదరాబాద్- బెంగళూరు హైవేకి చాలావరకు సమాంతరంగా ఉంటుంది. ఈ కారిడార్‌లో తెలంగాణలో 4, ఆంధ్రప్రదేశ్‌లో 6, కర్ణాటకలో 3 స్టేషన్లు నిర్మించనున్నారు. ఏపీలో ప్రతిపాదిత స్టేషన్లు కర్నూలు, డోన్, గుత్తి, అనంతపురం, దుద్దేబండ, హిందూపురం ఉన్నాయి. ఈ మార్గంలో తెలంగాణలో 218.5 కి.మీ, ఏపీలో 263.3 కి.మీ, కర్ణాటకలో 94.80 కి.మీ మేర రైలు మార్గం ఉంటుంది. డబుల్ లైన్, లూప్‌లైన్లు, సైడింగ్స్ కలిపి మొత్తం 1,363 కి.మీ మేర ట్రాక్ నిర్మించనున్నట్లు ఎలైన్‌మెంట్‌లో పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలోని పెనుకొండ సమీపంలో ఉన్న కియా పరిశ్రమ, అనుబంధ పరిశ్రమల నేపథ్యంలో దుద్దేబండ వద్ద ప్రత్యేకంగా స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదన ఉంది.

హైదరాబాద్- అమరావతి- చెన్నై హై స్పీడ్ రైలు కారిడార్, హైదరాబాద్- బెంగళూరు మధ్య బుల్లెట్ రైళ్ల కారిడార్లు పూర్తవడంతో పాటు బెంగళూరు- చెన్నై మధ్య చేపట్టే బుల్లెట్ రైలు కనుక అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నుంచి అమరావతికి.. అమరావతి నుంచి చెన్నై, బెంగళూరు నగరాల మధ్య బుల్లెట్ రైళ్ల చతుర్భుజి ఏర్పాటు అవుతుంది. తద్వారా ఈ నగరాల మధ్య ప్రయాణం గంట నుంచి రెండు గంటల్లోనే పూర్తవుతుంది.

# ఆర్థిక ఇబ్బందులు తప్పవా...

విజయవాడ, ఆగస్టు 30, (

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సాధించాల్సిన నిధులు ఇప్పటికే తెచ్చేసుకున్నారు. తొలి ఏడాదిలోనే అవసరమైన నిధులకు సమీకరణకు కేంద్ర ప్రభుత్వం సహకరించింది. అయితే రానున్న కాలంలో చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనకు వెళ్లినా అనుకున్న స్థాయిలో నిధులు వచ్చే అవకాశాలు లేవన్నది ఉన్నతాధికారుల నుంచి అందుతున్న సమాచారం. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నాయకత్వం ఫోకస్ అంతా బీహార్ పైనే ఉంది. బీహార్ లోనూ, వచ్చే ఏడాది జరగనున్న తమిళనాడుపైన ఎక్కువ దృష్టి పెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీహార్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలకు మాత్రమే ప్రయోజనం చేకూర్చేలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ కు ఇప్పట్లో ఎన్నికలు లేకపోవడంతో పాటు ఇప్పటికే చంద్రబాబు అడిగినంత మేరకు ఆర్థిక సాయం చేయడమే కాకుండా అవసరమైన రుణ సదుపాయాన్ని కూడా కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కానీ ఇప్పుడు బీజేపీకి చంద్రబాబు ప్రయారిటీ కాదన్నది రాజకీయంగా వాస్తవం. చంద్రబాబు నాయుడు కూటమిలోనే ఉన్నందున ఆయన వల్ల రాజకీయంగా ఇబ్బందులు తలెత్తవని కూడా బీజేపీ నేతలు భావిస్తున్నారు. అందుకే విశాఖ స్టీల్ ప్లాంట్ లోని 34 విభాగాల్లో ప్రయివేటీకరణకు సిద్ధమయిందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో జోరుగా వినిపిస్తున్నాయి. దీంతో పాటు పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన నిధుల విడుదలలో కూడా కేంద్ర ప్రభుత్వం ఇక పెద్దగా ఆసక్తి చూపదని చెబుతున్నారు. ఇప్పటికే చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం సహకారం ఉంటుందని భావించి సంక్షేమ పథకాలను గ్రౌండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో లక్షల కోట్లు అప్పులు చేశారు. ఎఫ్ఆర్ఎంబీ పరిమితికి మించి అప్పులు చేశారన్న ఆరోపణలు కూడా విపక్ష వైసీపీ నేతలు చేస్తున్నారు. అదే సమయంలో ఇక ప్రతి నెలా సంక్షేమ పథకాలను అమలు చేయాలంటే చాలా ఖర్చుతో కూడుకున్న పని. ఆంధ్రప్రదేశ్ లో ఆదాయం కంటే హామీలకు అవసరమైన నిధుల అవసరం ఎక్కువ కావడంతో ఇక రానున్న కాలంలో ఆర్థిక పరమైన ఇబ్బందులు తప్పవన్న కామెంట్స్ అధికారిక వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. ఇటీవల ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో చంద్రబాబు సమావేశమయినప్పటికీ ఆశించిన స్పందన లేదని అంటున్నారు. మొత్తం మీద చంద్రబాబు నాయుడుకు రానున్న కాలం ఖజానాను నింపడం, వెల్ఫేర్ స్కీమ్స్ ను కొనసాగించడం కత్తిమీద సాము వంటిదేనన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

# వైసీపీ ఉక్కు రాజకీయం

విశాఖపట్టణం, ఆగస్టు 30

ఏ రాష్ట్రంలోనైనా సరే ప్రతిపక్షాలు బలపడేది ప్రజా ఉద్యమాల ద్వారానే. ఇది చాలాసార్లు రుజువైన విషయం. ఏపీలో 2024 తర్వాత విపక్షాలకు కలిసివచ్చిన అలాంటి అంశాలు చాలా తక్కువ. చేసిన కొద్దిపాటి ఉద్యమాలు నిరసనలు రాష్ట్రం మొత్తాన్ని కదిలించే అంశాలు కావు. కొన్ని ముఖ్యమైన అంశాలు అలాంటివి దొరికినా వాటిని విపక్షాలు సరిగ్గా వాడుకోలేదనే చెప్పాలి. అలాంటి వాటిలో రాయలసీమ మామిడి రైతుల ఆందోళన, నెల్లూరు జిల్లా కర్రేడులో భూములు కోల్పోతున్న గ్రామస్తుల నిరసన, పెరిగిపోయిన విద్యుత్ బిల్లుల అంశాల వంటివి ముఖ్యం. ఇలాంటి ముఖ్యమైన అంశాలపై ఇంతవరకు విపక్షాలు కలిసికట్టుగా ముందుకు దిగిన ఉద్యమాలు లేనే లేవు. పోనీ ప్రధాన విపక్షాలుగా భావించే పార్టీలు ఒంటరిగానన్నా ఇలాంటి ముఖ్యమైన విషయాల్లో ఉద్యమానికి దిగాయా అంటే అదీ లేదు. అలాంటి తరుణంలో ప్రధాన విపక్షం వైసీపీకి ఒక ముఖ్యమైన ఆయుధంలా మారే ఛాన్స్ " విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ " అంశం ద్వారా వస్తోంది.'ఆంధ్రుల హక్కు -విశాఖ ఉక్కు' నినాదంతో ఎంతోమంది బలిదానాలతో సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ఇప్పుడు ప్రైవేటుపరం కాబోతున్న సూచనలు బలంగా కనిపిస్తున్నాయి. ఒకపక్క స్టీల్ ప్లాంట్‌ని ఆదుకుంటామని చెబుతున్న కేంద్రం మరోవైపు "పెట్టుబడుల ఉపసంహరణకు సంబంధించి" గతంలో తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని చెబుతోంది. దీంతో వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు కార్మికులలతోపాటు సగటు తెలుగువాడు వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటు పరం అయిపోతుందన్న నమ్మకానికి దగ్గరవుతున్నారు. ప్రతి నెల వీఆర్ఎస్ తీసుకునే ఉద్యోగుల సంఖ్య పెరుగుతూ ఉండడంతో పాటు తాజాగా 32విభాగాలను ప్రైవేట్‌పరం చేశారంటూ వస్తున్న వార్తలు ఏళ్ల తరబడి ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్న స్టీల్ ప్లాంట్ కార్మికులు ఉద్యోగుల నమ్మకంపై దెబ్బకొడుతున్నాయి. అయితే ప్రైవేటు పరం కాకుండా స్టీల్ ప్లాంట్‌ను కాపాడుతామంటూ కూటమి నేతలు చేస్తున్న ప్రకటనలు ప్రజల్లో నమ్మకాన్ని కలిగించలేకపోతున్నాయి అనేది వాస్తవం అని వామపక్ష నేతలు చెప్తున్నారు. ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వారు చేస్తున్న పోరాటానికి బలం సరిపోవడం లేదు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ఉద్యమించడానికి విపక్ష వైసిపికి ఇది అద్భుతమైన అవకాశమని ఎనలిస్టులు చెప్తున్నారు. వైసిపి అధికారంలో ఉన్న ఐదేళ్లు వారు చెప్పినట్టుగానే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్రం నెమ్మదించింది. ప్రవేటీకరణ నిర్ణయం వెనక్కి తీసుకోకపోయినప్పటికీ దానిపై ముందుకు కూడా వెళ్లలేదు. కాబట్టి ఐదేళ్లు స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకున్నాం అనే క్లయిమ్ వైసిపి నేతలు చేసుకుంటున్నారు. ఇప్పుడు దాన్ని ఆధారంగా చేసుకుని స్టీల్ ప్లాంట్ కార్మికులు ఉద్యోగులతో కలిసి ఉద్యమించే అవకాశం వైసీపీకి ఉంది. నిజంగా అలా చేస్తే ప్రజల్లో పార్టీ ఇమేజ్ కూడా పెరుగుతోంది. కానీ రాష్ట్రంలో తన ప్రత్యర్థులతో కలిసి ఉన్న బిజెపికి ఉప రాష్టపతి ఎన్నికల్లో కేంద్రంలో మద్దతిచ్చిన వింత పరిస్థితి వైసిపిది.చంద్రబాబు, పవన్ పై ఒంటికాలిపై లేచే జగన్మోహన్ రెడ్డి బీజేపీపై అంతే తీవ్రంగా ఈ అంశంపై పోరాడగల ధైర్యం చేస్తారా అనేది రాజకీయవర్గాల్లో చర్చగా మారింది. పోలవరం, అమరావతి, వైజాగ్ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ ఈ మూడు ప్రస్తుతం ఆంధ్రుల సెంటిమెంట్‌తో ముడిపడి ఉన్నవి. అమరావతిపై వైసీపీ ఇప్పటికీ అస్పష్టమైన స్టాండ్ తోటే ఉంది . పోలవరం నిర్మాణాన్ని రివర్స్ టెండరింగ్ పేరుతో ఐదేళ్లు వెనక తీసుకుపోయిందంటూ టిడిపి పదే పదే ఆరోపణలు చేస్తున్నా దానికి సరైన కౌంటర్ వైసీపీ నుంచి రావడం లేదు.

## టాయిలెట్ క్లీనింగ్ యంత్రాలను అందచేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

సికింద్రాబాద్..

రాంగోపాల్ పేట్ డివిజన్ లోని ప్రభుత్వ పాఠశాలలో మూత్రశాలలు కడిగే ఆధునిక యంత్రాన్ని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి పాఠశాల ప్రిన్సిపల్ కు అందజేశారు.ప్రభుత్వ పాఠశాలలలో వనితీరు మెరుగుపరిచేందుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.ప్రభుత్వ పాఠశాలలకు సొంత భవనాలు నిర్మాణం చేసినట్లు పేర్కొన్నారు.శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలను తిరిగి పునరుద్ధరించి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.పాఠశాలలో మూత్రశాలలు ఉన్నప్పటికీ శుభ్రపరిచే వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాలని అన్నారు.పాఠశాలలలో శానిటేషన్ విభాగాన్ని మెరుగుపరచాల్సిన అవసరం ఉందని ప్రభుత్వాన్ని కోరిన కిషన్ రెడ్డి విద్యావ్యవస్థ కోసం కేటాయించిన బడ్జెట్ ను ప్రభుత్వం తగ్గించడం సరికాదని గతంలో మాదిరిగానే విద్య కోసం బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కాకినాడ జెఎన్టీయూ కాంట్రాక్టు ఆత్మహత్య

కాకినాడ

కాకినాడ జెఎన్టీయూ కాంట్రాక్టు ఆత్మహత్య చేసుకున్నాడు. రావికంపాడు వద్ద ప్రొ.మట్టా శ్రీనివాస్ రైలు క్రింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. గత కొంతకాలంగా భార్య భర్తల మధ్య విభేధాలు కొనసాగుతున్నాయి. భార్య అన్నవరం పోలీస్ స్టేషన్ లో శ్రీనివాస్ పై ఫిర్యాదు చేసింది. శ్రీనివాస్ పోలీసుల కౌన్సిలింగ్ మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య బంధువులే తన ఆత్మహత్య కు కారణం అని వాట్సప్ స్టేటస్ లో పేర్లు పెట్టాడు.

## మహిళపై మద్యం బ్యాచ్ దాడి

పామర్రు

యాకమూరు లో నడిరోడ్డుపై మహిళకు అవమానం జరిగింది. మద్యం మత్తులో యువకులు వీరంగం సృష్టించారు. అర్ధరాత్రి సమయంలో మద్యం సేవించి, మహిళపై విచక్షణారహితంగా ప్రవర్తించారు. ఒక కుటుంబాన్ని ఇష్టానుసారంగా కొట్టి, దూషించి, చేతులు వేసి అసభ్యంగా ప్రవర్తించిన, చంపే ప్రయత్నం చేసారు. బాధితులు చావు బతుకుల మధ్యలో వున్నారు. దాడి చేసిన వ్యక్తులు గతంలో పలు కేసుల్లో ముద్దాయిలుగా వున్నారు. ఆడవారిపై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తులపై కఠినంగా చర్యలు తీసుకోవాలంటూ మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి...

## సభాపతి అధ్యక్షతన బీఏసీ భేటీ

హైదరాబాద్.

అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో జరిగిన అసెంబ్లీ బిజినెస్ అడ్వైజరి కమిటీ (ఃంఅ) సమావేశం జరిగింది. న సభ్యులు ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ , విప్ బీర్ల ఐలయ్య, బిఅర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు,బిజెపి ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## భయపడేది లేదు? జాగ్రత్తను తీసుకుంటున్నా ఎమ్మెల్యే కోటంరెడ్డి

నెల్లూరు

శనివారం ఉదయం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ నిన్న ఒక వీడియో చూసి షాక్ కి గురయ్యా. హుందా రాజకీయాలకు చిరునామా అయిన నెల్లూరులో రౌడీ షీటర్లు మాట్లాడుకోవడం చూసా. నన్ను చంపేయాలని రౌడీ షీటర్లు అందరూ మాట్లాడుకున్నారు. ఎస్పీ మూడు రోజుల ముందు నుంచే మా నోటీసులో ఈ వీడియో ఉందని చెప్పారు. కనీసం నాకు ఒక సమాచారం ఇవ్వలేదు. నాకు జాగ్రత్త కూడా చెప్పలేదని అన్నారు. రౌడీ షీటర్లు నన్ను చంపేస్తే డబ్బే డబ్బు అన్నారు కదా, ఎవరు వారికి డబ్బు ఇస్తాను అన్నారు. ఒక పౌరుడిగా నేను అడుగుతున్నా. పోలీసు విచారణలో తేలాలి. నేను ఎవరిపై ఆరోపణలు చేయలేదు, ఎవరి గురించి మాట్లాడలేదు. గుమ్మడికాయల దొంగ ఎవరు అంటే వైసీపీ, వారి సోషల్ మీడియా, సాక్షి రోత పత్రిక తడుముకుంటుంది. వైసీపీ బాధ్యతని మర్చిపోయి అసెంబ్లీకి రాకుండా తప్పించుకు తిరుగుతున్నారు. నా తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కుట్ర అంటూ వైసీపీ ప్రచారం చేసింది. ఆ సంప్రదాయం మా కుటుంబంలో లేదు. రాజ్యం కోసం సొంత ఇంట్లో వాళ్ళని చంపే రాజకీయం మీ డిఎన్ఏ లో ఉందని ఆరోపించారు.

# యూరియా కొరతపై బిఆర్ఎస్ నాయకుల మెరుపు ధర్నా

హైదరాబాద్

వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మాజీ మంత్రులు శనివారం మెరుపు ధర్నా నిర్వహిం చారు. యూరియా కొరతపై ప్రభుత్వం స్పందించి ఇప్పటిలోగా పంపిణీ చేస్తారో చెప్పాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో యూరియా కొరతను నిరసిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆందోళనకు దిగారు. అసెంబ్లీ నుంచి అగ్రికల్చర్ కమిషనరేట్‌కు ర్యాలీగా వెళ్లారు. వ్యవసాయ శాఖ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆ తరువాత అగ్రికల్చర్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగిన కేటీఆర్, హరీశ్ రావు, నిరంజన్ రెడ్డితోపాటు పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అరెస్టు చేశారు.శనివారం తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. శాసనసభ వాయిదా అనంతరం హరీశ్ రావు, కేటీఆర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలతో కలిసి అసెంబ్లీ ఆవరణం నుంచి వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయానికి యూరి యా కొరతను నిరసిస్తూ ర్యాలీగా వెళ్లారు. యూరి యా కొరతపై వ్యవసాయ శాఖ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం బయటకు వచ్చి యూరి కొరతను నిరసిస్తూ బీఆర్ఎస్ సభ్యులు, నేతలు ఆందోళనకు దిగారు.యూరియా కొరత ఎప్పుడు తీరుతుంది రైతులకు పూర్తిస్థాయిలో యూరియా ఎప్పుడు అందుబాటులోకి వస్తుంది వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించే వరకు ఇక్కడినుంచి కదలబోమని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు. ఆందోళనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా కోసం రైతులు రోడ్లెక్కి ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వానికి కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు. ఆందోళన ఉధృతం కావడం తో పోలీసులు జోక్యం చేసు కొని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్ రావులతో పాటు పలువురిని అదుపు లోకి తీసుకున్నారు.

# బీసీ రిజర్వేషన్లపై సంచలన నిర్ణయం

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై సంచలన నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్ల కోటా పరిమితి ఎత్తివేస్తూ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది.ఈ సంచలన నిర్ణయం ద్వారా 50% రిజర్వేషన్ సీలింగ్ కోటా పరిమితి ను, సడలించడాన్ని టార్గెట్ చేస్తోంది. ఈ దిశగా ప్రత్యేక జీవో గవర్నమెంట్ ఆర్డర్, జారీ చేయడానికి సిద్ధం అవుతోంది. తెలంగాణ ప్రభుత్వం 42% బీసీ రిజర్వేషన్ ను ప్రత్యేక జీవో ద్వారా అమలు చేయనుంది.పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 285 ఏ, కు సవరణ:పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 285 ఏ, లో సవరణలు చేయాలని కూడా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది.ఈ సవరణతో బీసీ వర్గాలకు పంచాయతీ రాజ్ ఎన్నికలలో అధిక రిజర్వేషన్లు కల్పించే అవకాశం ఉంటుంది.ఈ సవరణ ద్వారా,బీసీ వర్గాలు ప్రాతినిధ్యం పెంచుకొని,వారికి మరింత స్థానం, అధిక అవకాశాలు కల్పించడానికి మద్దతు లభిస్తుంది.రాష్ట్ర ప్రభుత్వం 50% సీలింగ్‌ను సడలించేందుకు చట్ట సవరణ బిల్లు ప్రవేశపెట్టే నిమిత్తం ప్రణాళికలు సిద్ధం చేసింది.దీనితో, రిజర్వేషన్ల కోటా పరిమితిని నెమ్మదిగా పెంచవచ్చు. ప్రస్తుతం దేశంలో ఉన్న 50% రిజర్వేషన్ సీలింగ్ పరిమితి ను, తొలగించడం ద్వారా, బీసీ,ఎస్సీ,ఎస్టీ వర్గాలకు మరిన్ని అవకాశాలు ఉండనున్నట్లు తెలుస్తోంది.ఆర్డినెన్స్‌కు ఆమోదం లభించకపోవడం:ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నప్పటికీ, ఆర్డినెన్స్ కు ఆమోదం లభించక పోవడంతో, జీవో గవర్నమెంట్ ఆర్డర్, ద్వారా ఈ నిర్ణయాన్ని అమలు చేయాలని రేవంత్ ప్రభుత్వం నిర్ణయించింది.ఈ జీవో ద్వారా, కొత్త రిజర్వేషన్ విధానాన్ని త్వరలో అమలు చేయనుంది. ఈ జీవో కోసం ప్రభుత్వ ఆమోదం ఇప్పటికే సిద్ధం అవుతోంది.ఈ జీవో అమలు చేయడం ద్వారా, తెలంగాణలో బీసీ వర్గాలకు విద్య, ఉద్యోగాలు,పంచాయతీ ఎన్నికలలో మరింత ప్రాతినిధ్యం ఉంటుంది.

# ఎమ్మెల్సీగా మాజీ ఇండియా క్రికెట్ కెప్టెన్ అజారుద్దీన్.?

హైదరాబాద్

గవర్నర్ కోటలో ఎమ్మెల్సీలుగా కోదండరాం అజారుద్దీన్ పేర్లను సిఫార్సును చేస్తూ తెలంగాణ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పుతో కేబినెట్ మరోసారి గవర్నర్ కోట ఎమ్మెల్సీల పేర్లను సిఫార్సు చేసింది, అయితే కోదండరాం పేరుతో పాటు ఈసారి అమీర్ అలీ ఖాన్ స్థానంలో అజారుద్దీన్ కు స్థానం కల్పించింది, రేవంత్ సర్కార్, తెలంగాణ లోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకుంది. షెడ్యూల్ ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్న ట్లు వెల్లడించింది. ఈ మేరకు లోకల్ బాడీ ఎలక్షన్స్‌కు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని.. ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. అంతేకాకుండా..రిజర్వేషన్లలో సీలింగ్ క్యాప్ ఎత్తివేతకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. స్పెషల్ జీవోతో ఎన్నికలకు వెళ్లాలని డెసిషన్ తీసుకుంది.

# రామాయం పట్నం దిశ తిరిగినట్టే

ఒంగోలు, ఆగస్టు 30,

దేశంలో ఇంధన డిమాండ్ అనూహ్యంగా పెరుగుతున్న నేపథ్యంలో, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ భారీ ప్రణాళికతో ముందుకు వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లోని రామాయపట్నం పోర్టు సమీపంలో ఒక అత్యాధునిక చమురు రిఫైనరీ, పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయాలని ఈ ప్రభుత్వ రంగ సంస్థ యోచిస్తోంది. దీనికి సంబంధించిన సాధ్యాసాధ్యాలను ప్రస్తుతం పరిశీలిస్తోంది.ప్రపంచంలో మూడో అతిపెద్ద చమురు దిగుమతి, వినియోగదారు దేశం మనదే. 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా చమురు డిమాండ్ 2.5 మిలియన్ బ్యారెల్స్ పెరుగుతుందని అంచనా వేయగా, అందులో కేవలం భారత్‌లోనే రోజుకు 1 మిలియన్ బ్యారెల్స్ డిమాండ్ పెరగనుందని బీపీసీఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ ఖన్నా సోమవారం జరిగిన సంస్థ వార్షిక వాటాదారుల సమావేశంలో తెలిపారు.ఈ భారీ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని, దేశీయంగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే వ్యూహంలో భాగంగానే బీపీసీఎల్ ఈ కొత్త ప్రాజెక్టును చేపడుతోంది. "భారత్ వృద్ధి సామర్థ్యాన్ని గుర్తించి, ఆంధ్రప్రదేశ్‌లోని రామాయపట్నం పోర్టు సమీపంలో కొత్త రిఫైనరీ-కమ్-పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయాలని బీపీసీఎల్ ఆలోచిస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రాజెక్ట్ పూర్వ కార్యకలాపాలు ఇప్పటికే కొనసాగుతున్నాయి" అని సంజయ్ ఖన్నా అన్నారు.ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక వివరాలు, సామర్థ్యాన్ని ఆయన వెల్లడించనప్పటికీ, గతంలో సంస్థ యాజమాన్యం ఇచ్చిన సమాచారం ప్రకారం... ఏటా 9 మిలియన్ టన్నుల సామర్థ్యం గల ఈ యూనిట్ నిర్మాణానికి సుమారు రూ.95,000 కోట్లు ఖర్చవుతుందని అంచనా. ఈ వ్యూహాత్మక పెట్టుబడి బీపీసీఎల్ పెట్రోకెమికల్ వ్యాపార సామర్థ్యాన్ని విస్తరించడంతో పాటు, భారతదేశాన్ని ప్రపంచ రిఫైనింగ్, పెట్రోకెమికల్ కేంద్రంగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఉంటుందని ఖన్నా వివరించారు.బీపీసీఎల్ రాబోయే 50 ఏళ్ల అవసరాలను తీర్చడానికి 'ప్రాజెక్ట్ ఆస్పైర్'ను చేపట్టింది. ఈ ప్రాజెక్టులో రిఫైనింగ్, మార్కెటింగ్, అప్‌స్ట్రీమ్ రంగాలను బలోపేతం చేయడంతో పాటు, పెట్రోకెమికల్స్, పునరుత్పాదక ఇంధనం, గ్రీన్ హైడ్రోజన్, బయోఫ్యూయెల్స్, గ్యాస్ రంగాల్లోకి అడుగుపెట్టనుంది. "ఇది కేవలం ఒక ప్రాజెక్ట్ కాదు, భవిష్యత్తును తీర్చిదిద్దే ఒక సరికొత్త ఆలోచన" అని ఆయన పేర్కొన్నారు.50 ఏళ్ల క్రితం కేవలం 3.8 మిలియన్ టన్నుల ముడి చమురును పెట్రోల్, డీజిల్‌గా మార్చే ఒకే ఒక రిఫైనరీతో ప్రారంభమైన బీపీసీఎల్, ఇప్పుడు 40.5 మిలియన్ టన్నుల సామర్థ్యంతో మూడు రిఫైనరీలను కలిగి ఉంది. 50 ఏళ్ల క్రితం 3.6 మిలియన్ టన్నుల ఉత్పత్తులను విక్రయించిన సంస్థ, ఇప్పుడు 52.4 మిలియన్ టన్నులకు పైగా పెట్రోలియం ఉత్పత్తులను అందిస్తోంది. "అప్పట్లో మా టర్నోవర్ రూ.552 కోట్లు, లాభం రూ.1.7 కోట్లు. ఇప్పుడు టర్నోవర్ రూ.5 లక్షల కోట్లు దాటగా, లాభం రూ.13,275 కోట్లకు చేరింది" అని ఆయన తెలిపారు.2040 నాటికి నెట్ జీరో ఉద్గారాలు సాధించాలని బీపీసీఎల్ లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే, 2035 నాటికి 10 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన పోర్ట్‌ఫోలియోను నిర్మించాలని యోచిస్తోంది. ప్రస్తుతం సోలార్, విండ్ ఎనర్జీ ప్రాజెక్టుల ద్వారా దాదాపు 155 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి చేస్తోంది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో 71 మెగావాట్ల సోలార్ ప్లాంట్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో 50 మెగావాట్ల రెండు విండ్ ఫారాల వంటి ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయి.పునరుత్పాదక ఇంధనం, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుల కోసం సింగపూర్‌కు చెందిన సెంబ్‌కార్ప్ గ్రీన్ హైడ్రోజన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తో బీపీసీఎల్ ఒక జాయింట్ వెంచర్ ఏర్పాటు చేసుకుంది. గ్రీన్ హైడ్రోజన్ రంగంలో, బీనా రిఫైనరీ వద్ద 5 మెగావాట్ల ఎలక్ట్రోలైజర్ యూనిట్‌ను ప్రారంభించింది. హైడ్రోజన్‌తో నడిచే బస్సులు, వీటీఓఎల్ విమానాల వంటి అత్యాధునిక ఆవిష్కరణలను కూడా సంస్థ అన్వేషిస్తోందని ఆయన తెలిపారు.

# విశాఖలో గూగుల్ డేటా సెంటర్

విశాఖపట్టణం, ఆగస్టు 30,

ప్రముఖ దిగ్గజ సంస్థ గూగుల్ ఇప్పుడు వైజాగ్‌లోనూ అడుగుపెట్టనుంది. సుమారు రూ.50 వేల కోట్ల పెట్టుబడితో 1 గిగావాట్ డేటా సెంటర్ విశాఖపట్నంలో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. అంతేనా.. ఆసియా ఖండంలోనే ఇది అతిపెద్ద హైపర్‌స్కేల్ డేటా సెంటర్ కానుంది. గూగుల్ సంస్థ అమెరికా వెలుపల ఏర్పాటు చేసే అతిపెద్ద కేంద్రానికి సైతం విశాఖ వేదిక కానుంది. ఈ మేరకు గూగుల్‌కు చెందిన ఇన్వెస్ట్ ఇండియా ఎక్స్‌లో వెల్లడించింది. గూగుల్ ప్రతిపాదన గేమ్ ఛేంజర్ కానుంది. ప్రపంచానికి డిజిటల్ హబ్‌గా దేశానికి గుర్తింపు వస్తుందని జాతీయ పెట్టుబడుల ప్రోత్సాహక, సమన్వయ సంస్థ ఇన్వెస్ట్ ఇండియా తన ప్రకటనలో పేర్కొంది. ఇన్వెస్ట్ ఇండియా ప్రకటనలో ఇప్పుడు యావత్ ప్రపంచం ఫోకస్ ఏపీపై నిలిచింది. గూగుల్ క్లౌడ్, సెర్చ్, యూట్యూబ్, ఏఐ వర్క్‌ల పర్యావరణ వ్యవస్థ బలోపేతం చేసేందుకు ఈ డేటా సెంటర్ ఉపయోగపడనుంది. అంతేకాకుండా పరిశ్రమలు, స్టార్టప్‌లు, ప్రభుత్వ అవసరాలకు అనుగుణంగా ఏఐ సేవలను అందుబాటులోకి తీసుకురానుంది.విశాఖలో త్వరలో ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్.. దేశానికి చెందిన మొత్తం డేటా నిల్వ చేయనుంది. దీనివల్ల ఉగ్రమూక చేతిలోకి విలువైన డేటా చేరే అవకాశం తప్పుతుంది. అంతర్జాతీయ బ్యాండ్‌విడ్త్‌ను పెంచేందుకు 3 సబ్ మెరైన్ కేబుల్స్‌కు సరిపడా ల్యాండింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసి డేటా సెంటర్‌ను అనుసంధానిస్తుంది. ముంబయిలో గూగుల్‌కు చెందిన పియరింగ్, క్యాచీ సర్వర్లు ఉన్నాయి. అక్కడి నుంచి సముద్ర మార్గంలో కేబుల్ తీసుకోవడం సులువు అవుతుంది. డార్క్ ఫైబర్ ద్వారా తక్కువ ఖర్చుతో తీసుకోవాలని ప్రణాళికలు వేస్తున్నారు. డేటా సెంటర్ కూలింగ్ కోసం పెద్దఎత్తున నీరు అవసరం అవుతుంది. అందుకే డేటా సెంటర్ ఏర్పాటు కోసం గూగుల్ విశాఖ సముద్ర తీరాన్ని ఎంపిక చేసుకుంది.పైగా ఐటీ రంగంలో రూ.2 కోట్ల పెట్టుబడి పెడితే ఒకరికి ఉపాధి లభిస్తుందని అంచనా. ఆ లెక్కన గూగుల్ సంస్థ పెట్టే సుమారు రూ.50 వేల కోట్ల పెట్టుబడుల ఆధారంగా రాష్ట్రంలోని సుమారు 25 వేల మంది నిరుద్యోగులకు దశలవారీగా ప్రత్యక్ష ఉపాధి అవకాశం లభించనుంది. ఇక పరోక్షంగా మరో 50 వేల మందికి ఉపాధి లభించనుంది. అంతేకాకుండా డేటా సెంటర్ కోసం పునరుత్పాదక విద్యుత్‌ను వినియోగించాలని గూగుల్ నిర్ణయించింది. ఆ విద్యుత్ ప్రాజెక్టుల కోసం సుమారు రూ.20 వేల కోట్లు గూగుల్ ఖర్చు చేయనుంది. సముద్ర తీరం వెంట చిన్న హైడ్రో ప్రాజెక్టులు ఏర్పాటు చేసి, వాటి ద్వారా వచ్చే విద్యుత్‌ను గూగుల్ వినియోగించుకోనుంది.

# శ్రీధర్ రెడ్డి హత్యకు కుట్ర..

నెల్లూరు, ఆగస్టు 20, (

ల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హత్యకు రౌడీషీటర్లు ప్లాన్ చేసిన విషయం బయటపడింది. రౌడీషీటర్ శ్రీకాంత్ కు ప్రధాన అనుచరుడైన జగదీష్ అనే వ్యక్తి సహచర మిత్రులతో మాట్లాడుతున్న వీడియో వైరల్ గా మారింది. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేను చంపేస్తే డబ్బే డబ్బు అంటూ వారు మద్యం మత్తులో మాట్లాడుకుంటున్న వీడియో వైరల్ అయింది. దీంతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హత్యకు కుట్ర జరిగినట్లు తేలిందని పోలీసులు భావిస్తున్నారు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల రౌడీషీటర్ శ్రీకాంత్ కు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పెరోల్ కు సంబంధించి సిఫార్సు కూడా చేసిన సంగతి తెలిసిందే. అయితే నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని చంపించాలనుకుంటున్నదెవరు? వారికి డబ్బులు ఇస్తామన్నది ఎవరు? అన్నది పోలీసుల విచారణలో తేలనుంది. అయితే కోటంరెడ్డి అనుచరులు మాత్రం తమ ఎమ్మెల్యే ను హత్య చేయడానికి వైసీపీ ముఖ్యనేత ఒకరు ప్లాన్ చేశారని చెబుతున్నారు. శ్రీధర్ రెడ్డిని హత్యచేస్తే డబ్బే డబ్బు అంటూ మద్యం మత్తులో మాట్లాడిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయింది. అయితే ఆ వీడియోలో ఎవరి పేర్లు వినిపించలేదు. దీనిపై కోటంరెడ్డి అనుచరులు మాత్రం వీరి వెనక వైసీపీ నేతలు ఉన్నారని చెబుతుండటంతో సింహపురి రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఈ వీడియోపై కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కూడా



స్పందించారు.ఈ వీడియో విషయం తన దృష్టికి వచ్చిందని, అయితే తనను చంపేందుకు వైసీపీ నేతలు కొందరు కుట్ర చేశారన్న అనుమానాలు కలుగుతున్నాయని ఆయన మీడియాతో చెప్పారు. దీనిపై నెల్లూరు జిల్లా ఎస్పీకూడా స్పందించారు. తాము కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ వీడియోను చూశామని, రౌడీ షీటర్ శ్రీకాంత్ అనుచరుడు జగదీష్ ఈ వ్యాఖ్యలు చేయడం వెనక ఎవరున్నారన్న దానిపై తాము దర్యాప్తు చేస్తామని చెబుతున్నారు. నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షిస్తామని చెప్పారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి హత్యకు కుట్ర చేసిందెవరు? వారి ప్లాన్ వెనక ఉన్నదెవరు? అన్నదానిపై దర్యాప్తు చేస్తామని అంటున్నారు. మద్యం మత్తులో హత్య ప్రణాళికపై చర్చించిన జగదీష్, మహేష్, వినీత్ లను పట్టుకుంటే తప్ప అసలు విషయాలు తెలియవు. ఆయన కోరితే భద్రత కల్పిస్తామని చెప్పారు.

# బంగారు కుటుంబాల గుర్తించి దత్తత వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ వెల్లడి

అల్లూరి జిల్లా పాడేరు, ఆగస్టు 30:

మార్గదర్శులు, బంగారు కుటుంబాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు.శనివారం కలెక్టరెట్ వీడియో కాన్ఫరెన్స్ నుండి జిల్లా కలెక్టర్ అందరూ నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ లు, మండల స్పెషల్ ఆఫీసర్ లు, ఎంపిడిఓ లు, తహశీల్దార్లతో, వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ రోజు వరకూ నమోదైన మార్గదర్శులు, బంగారు కుటుంబాల వివరాలపై మండలాల వారీగా ఆరాతీశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేటికీ జిల్లాలో 352 సచివాలయాలకు గాను 329 సచివాలయాలు కవర్ అయ్యాయని, అందులో 16,050 కుటుంబాలకు సంబంధించి 1,24,557 మందికి పి4 కింద దత్తత చేసుకోవడం జరిగిందన్నారు. డుంబ్రిగూడ, ముంచింగ్ పుట్, మండలంలో పురోగతి బాగులేదని వేగవంతం చేయాలన్నారు. మండలం స్థాయిలో మండలం ప్రత్యేక అధికారి పూర్తి భాద్యతలు వహించాలన్నారు. మండలం ప్రత్యేక అధికారి మండలం అధికారులు అందరితో ముఖంగా ఎంపిడిఓ, తహసీల్దార్, మండల ఎడ్యుకేషన్ అధికారులు, మండల వ్యవసాయ అధికారుల తో సమావేశాలు నిర్వహించాలాన్నారు. కొన్ని మండలాల్లో పురోగతి లేదన్నారు.

# పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి.

## -మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రూరల్,

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని, వారి ఆర్థిక అవసరాలకు సీఎం రిలీఫ్ ఫండ్ భరోసాగా నిలుస్తోందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ లబ్ధిదారులకు అందజేశారు. ఇబ్రహీంపట్నం మండలంలోని 24 మందికి రూ.15,69,189లు, విజయవాడ రూరల్ మండలంలోని 11 మందికి రూ.5,40,302లు తాజాగా మంజూరయ్యాయి. మరొకరికి రూ.2.25లక్షల లెటర్ ఆఫ్ కెడిట్ (ఎల్.ఓ.సి) మంజూరైంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు 1096 మందికి రూ.8.29 కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అయినట్లు వెల్లడించారు. చెక్కులను, సీఎం చంద్రబాబు గారి సందేశ పత్రాలను అందచేసిన అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఎటువంటి రాజకీయాలకు తావు లేకుండా ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్‌ఎఫ్ మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# అనర్హులకు కూడా పెన్షన్ ఇమ్మని వైసిపి రాద్ధాంతం చేస్తుంది

బద్వేలు ఉ

ఆంధ్రప్రదేశ్ లోని గ్రామ వార్డు సచివాలయాలలో వికలాంగుల సదరం సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ పూర్తయిందని శుక్రవారంనాడు బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటనలో ఆయన తెలిపిన వివరాల ప్రకారం........ అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందుతుందని వికలాంగుల సదరం సర్టిఫికెట్ల పరిశీలన పూర్తయిందని పెన్షన్ తీసుకుంటున్న అనర్హుల పెన్షన్లు తొలగించబడ్డాయన్నారు. సదరం సర్టిఫికెట్లలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ గ్రామ వార్డు సచివాలయాలకు వెళ్లి పెన్షన్ అప్లై చేసుకోవాలని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అనర్హుల ఏరివేతకే సదరం సర్టిఫికెట్ల పరిశీలన జరిగిందని దీనిపై ప్రతిపక్షాల రాద్ధాంతం చేస్తున్నాయని అనర్హులకు కూడా పెన్షన్ ఇవ్వమని ప్రతిపక్ష నాయకులు మాట్లాడడం చూస్తుంటే జగన్ రెడ్డి ప్రభుత్వంలో కొత్త పెన్షన్ల మంజూరు లో జరిగిన దందా ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం పారదర్శకంగా కొత్త పెన్షన్ల కల్పన, పెన్షన్ల పంపిణీ అమలు చేస్తుందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ అందుతుందని ప్రతి ఒక్కరికి పెన్షన్ అందుతుంటే వైసీపీ నాయకులు కడుపు మంటతో విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు

# గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్టమైన బందోబస్తు

## పోలీస్ కమిషన్ డాక్టర్ బి. అనురాధ

వినాయక నిమజ్జన కార్యక్రమం ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని పోలీస్ కమిషన్ డాక్టర్ బి. అనురాధ అన్నారు. జిల్లావ్యాప్తంగా 2750 పైచిలుకు గణపతి విగ్రహాల ప్రతిష్టాపన.వినాయక మండపాన్ని జియో ట్యాగ్ పూర్తి చేయడం జరిగింది. వినాయక నవరాత్రి ఉత్సవాలకు పటిష్టమైన బందోబస్తుకు పోలీస్ శాఖ సిద్ధమని అన్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. వినాయక నిమజ్జన కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు, ప్రతి వినాయక మండపాన్ని జియో టాకింగ్ చేయడం జరిగిందని తెలిపారు. మరియు గణేష్ నిమజ్జనం జరిగే రూట్ మ్యాప్ లో సీసీ కెమెరాల నిఘాలో ఉంచడం జరిగిందన్నారు. ప్రజలందరూ కలిసిమెలిసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రానున్న పండగలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. ప్రజలందరూ, వినాయక మండపాల ఆర్గనైజర్లు ఉత్సవ కమిటీ మెంబర్లు, సంబంధిత కార్యవర్గ సభ్యులు, స్థానిక పోలీసుల సలహాలు సూచనలు పాటించాలని తెలిపారు. ప్రతి వినాయక మండపం వద్ద పాయింట్ బుక్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, 24చీ7 పోలీసు నిఘా ఉంటుందని తెలిపారు, స్థానిక పోలీసులు ప్రతిరోజు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 24 గంటలు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సిసిటీవీ కెమెరాలను పర్యవేక్షిస్తూ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా సోషల్ మీడియా నందు ఎలాంటి అసత్య ప్రచారాలు జరగకుండా సోషల్ మీడియా బృందం పర్యవేక్షిస్తుందని, ప్రజలను రెచ్చగొట్టేటువంటి అసత్యాలను ప్రచారం చేసిన వారిపై మరియు వాట్సాప్ గ్రూపు యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో చెరువులు కుంటలు, వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నందున నిమజ్జన సమయంలో తగు జాగ్రత్త ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా సంబంధిత వినాయక మండపాల ఆర్గనైజర్లు కార్యవర్గ సభ్యులు తగు జాగ్రత్త చర్యలు తీసుకుని నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు.

## పాతబస్తీలో భద్రతా దళాల ఫ్లాగ్ మార్చ్

హైదరాబాద్

రాబోయే మిలాద్ ఉన్ నబీ మరియు గణేష్ పండుగను దృష్టిలో ఉంచుకుని, సంతోష్ నగర్ పోలీసులు, ఆర్.ఎ.ఎఫ్ పోలీస్ ఫోర్స్ తో సహా, హేవీ పోలీస్ ఫోర్స్ తో కలిసి సంతోష్ నగర్ పోలీస్ స్టేషన్ పరిమితులు, మోయిన్బాగ్, ఈడి బజార్, రక్షాపురం, ఆర్.ఎన్ కాలనీ మరియు ఇతర ప్రదేశాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి చైతన్య కుమార్ ఆదేశాల మేరకు ఈ మార్చ్ నిర్వహించారు.

## వినాయకుడి లడ్డూ చోరీ

హైదరాబాద్

వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధి విజయపురి కాలనీ ఫేస్?2, రోడ్ నం.18 లో భారత్ మాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణేష్ మూర్తి ముందు పెట్టిన లడ్డూ దొంగతనం చేశారు కొంతమంది యువకులు. ఈ దృశ్యాలు సీసీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డు అయ్యాయి. ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయటం తో పోలీస్ లు సీసీ కెమెరా దృశ్యాల ఆదరంగా దర్యాప్తు చేస్తున్నారు.

## భర్తను చంపి ఆత్మహత్యకు ప్రయత్నించిన భార్య

హైదరాబాద్

కే.పి.హెచ్.బి పోలీస్ స్టేషన్ పరిధిలోని 6వ ఫేజ్ లో విషాదం చోటుచేసుకుంది. ఆర్థిక ఇబ్బందులు తాళలేక శుక్రవారం ఉదయం భర్త రామకృష్ణను చంపేసి భార్య రమ్యకృష్ణ సైతం చనిపోదాం అని అనుకోని గొంతు కోసుకొని ఆత్మహత్యాయత్నం చేయగా ధైర్యం చాలక ఈరోజు తెల్లవారుజామున ఇంటి ఓనర్ కు విషయం తెలియజేసింది. సదరు ఓనర్ వెంటనే పోలీసులకు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. అనంతరం భార్యాభర్త నుండి వివరాలు సేకరించి ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. కుటుంబంలో ఆర్థికంగా ఇబ్బందులు తలెత్తడంతోనే ఈ ఘటన చోటు చేసుకుందని పోలీసులు భావిస్తున్నారు. వీరిది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. గత నెల రోజులుగా ఆత్మహత్య చేసుకోవడానికి ఇరువురు ప్రయత్నించినట్లు ఏసిపి రవికిరణ్ రెడ్డి వెల్లడించారు. ఆర్థికంగా చేసిన వ్యాపారాల్లల్లో నష్టం రావడం చుట్టాలల్లో సూటి పోటీ మాటలు అంటుండడంతో చేసేది ఏమీ లేక ఆత్మహత్య శరణ్యమని గ్రహించి ఇరువురు ఈ ఘాతుకానికి ఒడిగట్టారని అన్నారు.

## మహిళ దారుణ హత్య

పరిగి వికారాబాద్ జిల్లా పరిగి మండలం మాదారం గ్రామంలో పద్మమ్మ (36) అనే మహిళ హత్యకు గురైంది. ఊర్లోని కల్లు దుకాణం ముందు సందులో మహిళ మృతదేహం పడిఉండటాన్ని స్థానికులు గుర్తించారు. మహిళ కుడి కన్ను భాగంలో రక్త గాయాలు ఉండటం గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీం ద్వారా ఆధారాలు సేకరించే పనిలో పడ్డారు. కల్లు దుకాణం నడిపిస్తున్న వ్యక్తిపై మహిళ కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ చేస్తున్నారు......

## గణపతి బప్పా మోరియా.. కావాలయ్యా యూరియా కేటీఆర్

హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న ఎరువుల సంక్షోభంపై బీఆర్ఎస్ వినూత్న నిరసన చేపట్టింది. హైదరాబాద్ గన్ పార్క్ ని అమరవీరుల స్తూపం వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు



ఖాళీ యూరియా సంచులతో నిరసన తెలిపారు. కేటీఆర్ ఆధ్వర్యంలో 'గణపతి బప్పా మోరియా.. కావాలయ్యా యూరియా' అంటూ నినాదాలు చేశారు. రైతులకు వెంటనే యూరియా సరఫరా చేయాలన్నారు. అలా సరఫరా చేయలేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోవాలని డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యేలకు పవన్ వార్నింగ్ నివేదికలు ముందు పెట్టిన జనసేనాని

విశాఖపట్టణం, ఆగస్టు 30, (



జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పార్టీ ఎమ్మెల్యేల పనితీరుపై అంతర్గత సర్వే చేయించినట్లు తెలిసింది. కొందరి ఎమ్మెల్యేలపై అవినీతి ఆరోఫణలు రావడంతో ఈ సర్వేను నిర్వహించారు. విశాఖలో జరిగిన పార్టీ ఎమ్మెల్యేలతో పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. వారి పనితీరును ఆయన వారి ముందుంచారు. అధికారంలోకి వచ్చి ఏడాది అయిన తర్వాత జనసేన పార్టీ ఎమ్మెల్యేల పెర్ ఫార్మెన్స్ ను అంచనా వేశారు. గత కొంతకాలంగా జనసేన ఎమ్మెల్యేలపై ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా కొన్ని విషయాల్లో అంటే మద్యం, ఇసుక వంటి విషయాల్లో తలదూర్చడంతో పాటు కొన్ని కాంట్రాక్టుట పనుల్లో ఎమ్మెల్యేలు చేతివాటం ప్రదర్శించడం వంటివి ఆయన దృష్టికి వచ్చాయి. దీనిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. విశాఖలో మూడు రోజుల పాటు జరగనున్న పార్టీ విస్తృత స్థాయి సమావేశాల్లో మొదటి రోజున ఎమ్మెల్యేలతో విడివిడిగా సమావేశమై నియోజకవర్గాల్లో జరుగుతన్న అభివృద్ధి పనులను గురించి, సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు జనసేన క్యాడర్ తో ఎమ్మెల్యల సంబంధాల గురించి కూడా పవన్ కల్యాణ్ ప్రశ్నించినట్లు తెలిసింది. గత ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన ముఖ్య కార్యకర్తలు అసంతృప్తిగా ఉండటాన్ని గుర్తించిన పవన్ కల్యాణ్ వారిని దూరం చేసుకుంటే పార్టీతో పాటు వ్యక్తిగతంగా మీకే నష్టమని ముఖం మీదనే తేల్చి చెప్పారు. తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్యేకు దూకుడు తగ్గించుకోవాలని హితవు పలికినట్లు సమాచారం. మరొకవైపు తాను ఎమ్మెల్యేలకు ర్యాంకులు ఇస్తానని, ర్యాంకుల్లో దిగువ స్థాయి ఉన్న ఎమ్మెల్యేలు తమ పనితీరును మెరుగుపర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లగలగాలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను సొంతం చేసుకునేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని ఎమ్మెల్యేకు చెప్పినట్లు తెలిసింది. ఉత్తరాంధ్ర జిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్యేకు కూటమి నేతలను కూడా కలుపుకుని పోవాలని, గ్రూపులను కట్టవద్దని కొద్దిగా కటువుగానే హెచ్చరించినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. తాను ప్రతి నియోజకవర్గంలో పర్యటిస్తానని, ఆ సమయానికి ఎమ్మెల్యేలు సెట్ కావాలని, లేకుంటే ఇబ్బందులు పడతారని వార్నింగ్ ఇచ్చినట్లు తెలిసింది.

## పిన్నెల్లి బ్రదర్స్‌కు వరుస కష్టాలు

గుంటూరు, ఆగస్టు 30,

వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మరోసారి జైలుకు వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆయన ముందస్తు బెయిల్ పిటీషన్ ను హైకోర్టు కొట్టివేసింది. హైకోర్టులో పిన్నెల్లి సోదరులకు ఎదురుదెబ్బ తగలడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించేందుకు పల్నాడు పోలీసులు సిద్ధమయ్యారు. పల్నాడు జిల్లాలో జరిగిన జంట హత్య కేసుల్లో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి ఇద్దరూ నిందితులుగా ఉన్నారు. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలోని వెల్దుర్తి మండలానికి చెందిన టీడీపీ నేతలు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావుల హత్య కేసులో వీరిద్దరూ ఏ6, ఏ7 నిందితులుగా పోలీసులు గతంలో కేసు నమోదు చేశారు.అయితే రాజకీయ కక్ష సాధింపు తోనే తమపై అక్రమ కేసులు బనాయించారని కోరుతూ హైకోర్టును ఆశ్రయించడంతో వారికి ముందస్తు బెయిల్ లభించింది. గతంలో ఎన్నికల సందర్భంగా ఈవీఎం బాక్సులను ధ్వంసం చేయడంతో పాటు పోలింగ్ కేంద్రం వద్ద పోలీసు అధికారిపై దాడికి యత్నించిన కేసులో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నెల్లూరు జిల్లా జైలులో కొన్ని నెలల పాటు ఉండి శిక్ష అనుభవించి బెయిల్ పై బయటకు వచ్చారు. అయితే ఆ తర్వాత పల్నాడు జిల్లాలో జరిగిన జంట హత్య కేసులో కూడా వీరిని నిందితులుగా చేర్చడంతో ముందస్తు బెయిల్ ను హైకోర్టు నుంచి తెచ్చుకున్నారు. అయితే ఈరోజు పిన్నెల్లి సోదరుల ముందస్తు బెయిల్ ను హైకోర్టు కొట్టివేసింది.పల్నాడు జిల్లాలో జంట హత్య కేసులో పిన్నెల్లి సోదరుల కుట్ర ఉందని ప్రభుత్వం తరుపున న్యాయవాదులు వాదించారు. వీరు ఒక రెస్టారెంట్ లో సమావేశమై హత్యకు కుట్రపన్నారని, ఫోన్ లో కూడా మాట్లాడారని, టెక్నికల్ ఎవిడెన్స్ కూడా ఉందని న్యాయస్థానానికి న్యాయవాదులు చెప్పారు. వాస్తవాలు బయటకు రావాలంటే పిన్నెల్లి సోదరులను అదుపులోకి తీసుకుని విచారిస్తే తప్ప వెల్లడి కావని వాదించారు. వారిద్దరిపై రౌడీషీట్ కూడా ఉందని, గతంలో నేర చరిత్ర కూడా ఉందని చెప్పడంతో హైకోర్టు ముందస్తు బెయిల్ ను కొట్టివేసింది.

## వివేకా హత్య కేసు, సుగాలి ప్రీతి... కేసులను ఛేధించడం ఎలా

విజయవాడ, ఆగస్టు 30

ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చాలా వాటికి ప్రాణం వచ్చినట్లు అయ్యింది. ముఖ్యంగా అమరావతికి ఊపిరి పోసింది కూటమి ప్రభుత్వం. అమరావతి పునర్నిర్మాణ పనులను ప్రారంభించగలిగింది. అయితే రాష్ట్రంలో సంచలనంగా మారిన వివేకానంద రెడ్డి హత్య కేసు, సుగాలి ప్రీతి హత్య కేసులు కూడా త్వరగా ఛేదించి నిందితులకు శిక్షపడేలా కూటమి ప్రభుత్వం చేస్తుందన్న నమ్మకం కలిగింది. కానీ ఏడాదిన్నర అవుతున్న ఈ రెండు కేసులు కనీస స్థాయిలో కూడా ముందుకు కదలకపోవడం ఇబ్బందికరంగా మారింది. ఈ రెండు కేసులను వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగార్చిందన్న ఆరోపణలు, అనుమానాలు ఉన్నాయి. కానీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూటమి వీటినే లేవనెత్తింది. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ రెండు కేసులను తేల్చేస్తామని ప్రకటనలు చేశారు. అందుకే టిడిపి మెడకు వివేకానంద రెడ్డి హత్య కేసు.. జనసేన మేడకు సుగాలి ప్రీతి కేసు చుట్టుకున్నాయి. వాటిని తేల్చకపోతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు ఆ రెండు పార్టీలు మూల్యం చెల్లించుకోవడం తప్పదువైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసు సంచలనంగా మారింది. గుండెపోటు, నారా సుర రక్త చరిత్ర, సిబిఐ అంటూ రకరకాలుగా వైసిపి దారులు మళ్లించింది. కానీ ఆ గొడ్డలి వేటు రక్తపు మరకలు మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు చూపించాయి. ఈ హత్య ఆరోపణలన్నీ వైఎస్ కుటుంబ సభ్యులు చుట్టే తిరిగాయి. అవినాష్ రెడ్డి నేరస్తుడు అంటూ వివేక కుమార్తె సునీత, జగన్ సోదరి షర్మిల టార్గెట్ చేశారు. అందుకు తగ్గ ప్రాథమిక ఆధారాలను కూడా బయటపెట్టారు. అయినా సరే వైసీపీ హయాంలో కేసు విచారణ అడుగు ముందుకు పడలేదు. అవినాష్ రెడ్డి చుట్టూ జగన్ వలయంగా ఏర్పడి కాపాడగలిగారు అన్నది బహిరంగ రహస్యం.వివేకా కేసులో సునీతకు న్యాయం జరగాలి.. హూ కిల్డ్ బాబాయ్ అన్న ప్రశ్నకు జవాబు చెప్పాలి అంటూ గత ఐదేళ్లలో తెలుగుదేశం పార్టీ భారీ స్లోగన్ ఇచ్చింది. జగన్మోహన్ రెడ్డితో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు ఎక్కు పెట్టింది. దోషులకు కొమ్ముకాస్తున్నారంటూ జగన్ పై నేరుగా టిడిపి కార్యకర్తల నుంచి నేతల వరకు విమర్శలు చేస్తూనే వచ్చారు. కానీ కొత్త ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర సమీపిస్తుంది. ఇంకా వివేకా కేసు విషయంలో అసలు వాస్తవాలు బయటకు రావడం లేదు. సునీత ఆరోపిస్తున్న వ్యక్తులు ధైర్యంగా తిరగగలుగుతున్నారు. వివేకా కుమార్తె సునీత పోరాటానికి ఫలితం దక్కలేదు. కానీ వైసీపీ హయాంలో సునీతతో పాటు ఆమె భర్తపై పెట్టిన కేసులను మాత్రం కోర్టు కొట్టి వేయడం ఉపశమనం. అంతకుమించి ఈ కేసు ముందుకు సాగలేదు. అధికారుల సైతం ఈ కేసు విచారణ పూర్తయిందని కోర్టుకు నివేదించారు. ఈ మొత్తం ఎపిసోడ్లో ఇంకా గందరగోళం నడుస్తోంది.ఇదిలా ఉంటే సుగాలి ప్రీతికేసు జనసేన మేడకు చుట్టుకుంది. 14 సంవత్సరాల గిరిజన బాలికను దారుణంగా హత్య చేశారు. చేయకూడని పని చేసి మట్టుపెట్టారు. ఈ కేసు ఏపీలో సంచలనంగా మారింది. అయితే ఈ కేసు మూలాలను, సాక్షాలను వైసిపి ప్రభుత్వం తుడిచేసింది అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు పవన్ కళ్యాణ్. సుగాలి ప్రీతి హత్యకు గాను ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని.. వారి పోరాటాలకు ఫలితం దక్కాలి అంటూ నాడు వైసిపి ప్రభుత్వ హయాంలో పవన్ హీరో చిత పోరాటం చేశారు. దీంతో ఈ కేసు బాధ్యత జనసేనపై పడింది. కూటమిలో కీలక భాగస్వామిగా ఉండడంతో ఇప్పుడు పవన్ ఈ కేసును తేల్చాల్సి వస్తోంది. సుగాలి తల్లి నేరుగా పవన్ పై ఇప్పుడు విమర్శలు చేయడంతో ఆయన స్పందించాల్సి వచ్చింది. జనసేన పోరాట ఫలితం మూలంగానే ఆ కుటుంబానికి న్యాయం జరిగిందని.. కానీ సుగాలి ప్రీతి కేసులో నిందితులకు శిక్ష పడితేనే అసలు న్యాయం జరిగినట్లని పవన్ కళ్యాణ్ చెప్పారు. అయితే ఈ రెండు కేసులను టిడిపి కూటమి తేల్గా తీసుకుంటే మాత్రం ఇబ్బందికరమే. ఈ రెండు కేసులలో అసలు దోషులు ఎవరు? అనేది నిరూపించ లేకపోతే టిడిపి కూటమికి ఇబ్బందికరమే. నిరూపించగలిగితే మాత్రం వైసీపీ అరాచకానికి ఫుల్ స్టాప్ పెట్టిన వాళ్ళు అవుతారు.

## అడవిలో శవమై తేలిన యువతి కేసులో కీలక మలుపు

భూపాలపల్లిజయశంకర్ భూపాలపల్లిలోని అడవుల్లో కుళ్లిన స్థితిలో శవమైన వర్షిణి(22) కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇంట్లోనుండి వెళ్ళిపోయిన రోజే ఎవరో హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. కేసును తప్పుదోవ పట్టించేందుకు క్షుద్రపూజలు చేసినట్టుగా క్రియేట్ చేశారని భావిస్తున్నారు.

## తెలంగాణలో 2 లక్షల 20 వేల ఎకరాల్లో పంట నష్టం కామారెడ్డిలో 77 వేల ఎకరాలు

హైదరాబాద్

తెలంగాణలో గత మూడు రోజులుగా అత్యంత భారీ వర్షాలు పడుతున్నాయి. గత మూడు రోజులుగా మెదక్, కామారెడ్డి,ఆదిలాబాద్,నిజామాద్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు పడుతున్నాయి.జనజీవనం అస్తవ్యవస్థమయ్యింది. వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు తెగిపోతున్నాయి. ఊర్లకు ఊర్లు మునిగిపోయాయి. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయాయి. రోడ్లు కొట్టుకుపోయాయి. వేలాది ఎకరాల్లో పంట నష్టపోయింది.రైతులు తీవ్రంగా నష్టపోయారు.భారీ వర్షాల కారణంగా పంట నష్టాలపై ఆగస్టు 29 ప్రాథమిక రిపోర్ట్ విడుదల చేసింది వాతావరణ శాఖ. ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాలు రాష్ట్ర వ్యాప్తంగా పంటలకు తీవ్ర నష్టం కలిగించాయని తెలిపింది. వ్యవసాయ శాఖ విడుదల చేసిన ప్రాథమిక నివేదిక ప్రకారం మొత్తం 28 జిల్లాల్లో 2 లక్షల 20 వేల443 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా లక్షా 43 వేల 304 మంది రైతులు నష్టపోయారని వ్యవసాయశాఖ అంచనా వేసింది.అత్యధికంగా కామారెడ్డి, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో పంటల నష్టం ఎక్కువగా నమోదైంది. కామారెడ్డి జిల్లాలోనే 77 వేల394 ఎకరాల పంటలు దెబ్బతిన్నాయి. మెదక్ జిల్లాలో 23 వేల169 ఎకరాలు, ఆదిలాబాద్‌లో 21 వేల276 ఎకరాలు, నిజామాబాద్‌లో 18 వేల 417 ఎకరాలు, కొమురం భీం ఆసిఫా బాద్ జిల్లాలో 15 వేల 317 ఎకరాల్లో పంటలు నష్టపోయాయి.ఆ తర్వాత అత్యధికంగా నష్టపోయిన జిల్లాల్లో మంచిర్యాల,ఖమ్మం, నిర్మల్, సూర్యపేట, సిద్దిపేట సంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, గద్వాల ,పెద్దపల్లి, వనపర్తి, భూపాలపల్లి, మహబూబ్ నగర్ , ములుగు,సిరిసిల్లా, నాగర్ కర్నూల్, నల్గొండ, జగిత్యాల రంగారెడ్డి, కరీంనగర్, మేడ్చల్, జనగాం, యాదాద్రి భువనగిరి జిల్లాలు ఉన్నాయి.జిల్లాల వారీగా చూస్తే వరి పంట అత్యధికంగా దెబ్బతింది. మొత్తం 1.09 లక్షల ఎకరాలు వరి నీట మునిగింది. పత్తి 60 వేల ఎకరాలు నష్టం చవిచూసింది. మెక్కజొన్న 16 వేల ఎకరాలు, వేరుశనగ 20వేల 900 ఎకరాల్లో దెబ్బతింది. సోయాబీన్, టమాట, మిర్చి, మినుములు, ఇతర హార్టికల్చర్ పంటలు కూడా గణనీయంగా దెబ్బతిన్నాయని తెలిపింది.

## ప్రజల మనసులో చెరగని ముద్ర "పరిటాల రవి" గొల్లపూడి టీడీపీ కార్యాలయంలో దేవినేని ఉమామహేశ్వరావు నివాళులు

విజయవాడ రూరల్ (గొల్లపూడి) ఆగస్టు 30,

తెలుగుదేశం పార్టీ (టీడీపీ) దివంగత నేత, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర జయంతిని పురస్కరించుకొని గొల్లపూడిలోని టీడీపీ కార్యాలయంలో ఘనంగా నివాళి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు పరిటాల రవి చిత్రపటానికి పూలమాల వేసి, ఆయన రాజకీయ, సామాజిక సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని, పరిటాల రవి ఆదర్శాలను కొనియాడారు.ఈ క్రమంలో దేవినేని ఉమామహేశ్వరావు మాట్లాడుతూ, "పరిటాల రవి ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చి, అసామాన్య రాజకీయ నాయకుడిగా ఎదిగారు. ఆయన ఫ్యాక్షన్ హింసకు వ్యతిరేకంగా పోరాడి, ప్రజల హక్కుల కోసం అలుపెరగని కృషి చేశారు. ఆయన ఆదర్శాలు టీడీపీ కార్యకర్తలకు ఎల్లవేళలా స్ఫూర్తిగా నిలుస్తాయి" అని అన్నారు. పరిటాల రవి రాయలసీమలో సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటాన్ని, ఆయన చూపిన నీతి, నిజాయితీని కొనియాడారు. ఆయన ఆదర్శాలు పార్టీ కార్యకర్తలను ఉత్తేజపరుస్తాయని అభిప్రాయపడ్డారు.ప్రస్థానం... పోరాటంపరిటాల రవి 1958 ఆగస్టు 30న అనంతపురం జిల్లా పెనుకొండలో జన్మించారు. కమ్యూనిస్టు నేపథ్యం ఉన్న కుటుంబంలో పుట్టిన రవి, తన తండ్రి పరిటాల శ్రీరాములు హత్య తర్వాత రాయలసీమలో ఫ్యాక్షన్ హింసకు వ్యతిరేకంగా గట్టిగా నిలిచారు. 1993లో టీడీపీలో చేరిన ఆయన, 1994, 1999, 2004 ఎన్నికల్లో పెనుకొండ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. కార్మిక శాఖ మంత్రిగా ఆయన చేసిన సేవలు రాయలసీమ ప్రజలకు ఎనలేని గుర్తింపునిచ్చాయి. అయితే, 2005 జనవరి 24న ప్రత్యర్థుల దాడిలో ఆయన దురదృష్టవశాత్తూ హత్యకు గురయ్యారు. ఆయన మరణం తర్వాత భార్య పరిటాల సునీత రాజకీయ బాధ్యతలు స్వీకరించి, కూటమి ప్రభుత్వంలో రాప్తాడు ఎమ్మెల్యేగా సేవలు అందిస్తున్నారు.

## అత్యంత ప్రజాదరణ కలిగిన సీఎంలలో చంద్రబాబు కు మూడో స్థానం

అమరావతి,మూడ్ ఆఫ్ ద నేషన్ పేరిట ఇండియా టుడే సర్వేదేశంలోని 28 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల సీఎంల పనితీరుపై సర్వే.ఈ సర్వేలో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు ప్రథమ స్థానం.మమతా బెనర్జీ, చంద్రబాబులకు వరుసగా రెండు, మూడు ర్యాంకులు.దేశంలో అత్యంత ప్రజాదరణ కలిగిన సీఎంలలో చంద్రబాబు మూడో స్థానం దక్కించుకున్నారు. దేశంలోని 28 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల సీఎంల పనితీరుపై 'ఇండియా టుడే' సర్వే నిర్వహించింది. మూడ్ ఆఫ్ ద నేషన్ పేరిట నిర్వహించిన ఈ సర్వేలో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ 36 శాతం జనామోదంతో ప్రథమ స్థానంలో నిలిస్తే.12.5 శాతంతో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ద్వితీయ స్థానంలో నిలిచారు. అలాగే చంద్రబాబు 7.3 శాతం జనామోదంతో మూడో స్థానంలో ఉన్నారు.

## టపాసులు పేలి చిన్నారులకు గాయాలు

నెల్లూరు, ఆగస్టు 30,

ఉదయగిరి మండలం అప్పసముద్రం పంచాయతీ నడింపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మద్యం సేవించి, టపాసులను పేల్చడంతో అదే వైపు నిమర్జనంకు వెళ్తున్న అప్పసముద్రం వినాయకుడిని తీసుకొని వెళ్తున్న ట్రాక్టర్ లో నిప్పు రవ్వలు పడడంతో ఆ ట్రాక్టర్ ఉన్న టపాసులు పేలడంతో 10 మందికి గాయాలయ్యాయి. వారిలో ఎనిమిది మందికి తీవ్ర గాయాలు కాగా ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన వారిలో నలుగురిని వింజమూరులోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. మరో నలుగురిని ఆత్మకూరులోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆయా వైద్యశాలలో గాయాలైన వారికి వైద్యులు చికిత్సలు అందిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు హాస్పిటల్ కి చేరుకొని విచారిస్తున్నారు.

## చెన్నంపల్లె గ్రామంలో పోలీసుల అరాచకం

అనంతపురం, ఆగస్టు 30,

ఎస్సీ నియోజకవర్గంలో ఎస్సీలపై పోలీసులు దాడులు చేసారు. ఎస్సీ కాలనీలో ఇళ్లలోకి దూరి మహిళలను మగ పోలీసులు చితకబాదారు. దాంతో బుక్కరాయ సముద్రం మండలం చెన్నంపల్లి గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. దళితవాడ గణేష్ నిమజ్జనం సందర్భంగా పోలీసులపై రంగులు పడ్డాయని దళితులపై పోలీసులు మండిపడ్డారు. దళితుల ఇళ్ళలోకి దూరి మహిళలని చూడకుండా విచక్షణా రహితంగా చితకబాదారు. బీడియో తీస్తుండగా ఫోన్ లాక్కుని రిపోర్టర్ ను కూడా బుక్కరాయ సముద్రం పోలీసులు చితకబాదారు

## అట్టుడికి పోతున్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం

నెల్లూరు, ఆగస్టు 30,

నెల్లూరు రూరల్ కార్యాలయానికి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అనుచరులు భారీగా చేరుకున్నారు. దాంతో మరోసారి ఎన్నికల హడావుడి తలపించింది. రౌడీ మూకలుకు కొమ్ము కాస్తున్న నెల్లూరు జిల్లా ఎస్పీ డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. అక్కడ అసలు ఏమి జరుగుతుందో అని తీవ్ర గందర గోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. కొన్నివేల మంది రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం కు చేరుకున్నారు.

## వ్యవసాయ శాఖ కమిషనర్ కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వినతి

హైదరాబాద్

అగ్రికల్చర్ కమిషనర్ కి ఎరువుల సంక్షేమం పైన వినతి పత్రం ఇచ్చిన తరువాత భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కమిషనరేట్ కార్యాలయంలో ధర్నాకి దిగారు. రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి ఎరువుల కొరత సమస్య పైన సరైన వివరాలు అందించి పరిష్కార మార్గాలు చూపించేదాకా కదిలేది లేదని ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు భైఠాయించారు. ఎరువుల కొరతకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమంటూ నినాదాలు చేసారు.

## తాండూరులో ఘరానా మోసం

తాండూరు

అమాయక మహిళలే టార్గెట్గా చేసుకొని ఆఫర్ల పేరుతో ఫ్రిజ్ లు, కూలర్లు, బీరువాలు ఇస్తామని డబ్బులు కట్టించుకొని వస్తువులను ఇవ్వకుండా పరారైన ఘటన కలకలం రేగింది.

బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక రాష్ట్రానికి చెందిన కొందరు వ్యక్తులు పట్టణంలోని పాత తాండూరులో ఇంటింటికి తిరుగుతూ వంటింటికి సంబంధించిన విలువైన కంపెనీ ఫ్రిజ్ లు, కూలర్లు, బీరువాలు వంటి ఇంటి వస్తువులపై ఆఫర్లు ఉన్నాయని డబ్బులు చెల్లిస్తే వెంటనే ఆర్డర్ చేసిన వస్తువులను ఇస్తామని కొందరు వ్యక్తులు మహిళలకు చెప్పడంతో సునీత అనే మహిళ తన ఆపరేషన్ కోసం దాచుకున్న 30 వేల రూపాయలను చెల్లించింది. అదేవిధంగా భవాని అనే మహిళ ఐదువేల రూపాయలు చెల్లించింది. ఇలా ఎంతో మంది వద్ద నుంచి డబ్బులు కట్టించుకున్నారు కానీ కొన్న వస్తువులను ఇవ్వకపోవడంతో అమాయకులు కంగుతున్నారు. ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తడం లేదు బిజీ టోన్ రావడంతో మోసపోయామని గమనించిన బాధితులు వెంటనే 100కు డయల్ చేసి పోలీసులకు వివరాలను వెల్లడించారు బాధితులు సునీత, భవాని. తక్షణమే తమకు న్యాయం చేసి వారి నుండి మా డబ్బులు మాకు ఇప్పించాలని తాండూరు పట్టణ పోలీసులను ఆశ్రయించారు.

## ఆర్థిక సమస్యలతో వివాహిత ఆత్మహత్య

హైదరాబాద్ఆర్థిక సమస్యలు, అప్పుల ఒత్తిడి కారణంగా తీవ్ర మనస్తాపానికి గురైన ఓ గృహిణి ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రంగారెడ్డి నగర్లో చోటుచేసుకుంది. రంగారెడ్డి నగర్కు చెందిన బిచిత్ర కుమార్ రౌట్ భార్య చిన్మాయి రౌట్ (37), ఇంట్లో ఫ్యాన్కు ఉ రి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.

# తలనొప్పిగా మారిన యూరియా

హైదరాబాద్, ఆగస్టు 30,



తెలంగాణ రాజకీయాలు ఇప్పుడు యూరియా చుట్టూ తిరుగుతున్నాయి. యూరియా సరైన స్థాయిలో సరఫరా కాకపోవడంతో తెలంగాణ రైతులు ఇబ్బంది పడుతున్నారు. కేంద్రం డిమాండ్ కు తగ్గట్టుగా యూరియా సప్లై చేయకపోవడంతో రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు. వాస్తవానికి యూరియా సరఫరా చేయడం లేదని బిజెపి పార్లమెంట్ సభ్యుడు చెప్పినప్పటికీ.. గులాబీ పార్టీ మీడియా రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేస్తోంది. తన అనుకూల సోషల్ మీడియా గ్రూపుల ద్వారా ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తోంది. ఇవేవీ తెలియని రైతులు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం అని చెప్పుకుంటున్నారు. స్థానిక ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో యూరియా కొరతను సాకుగా మార్చుకొని.. ఎన్నికల్లో లబ్ధి పొందాలని భారత రాష్ట్ర సమితి చూస్తోంది. ఇదే అదునుగా ఎరువు కష్టాలకు కారణం రేవంత్ ప్రభుత్వం అని ప్రొజెక్ట్ చేస్తోంది. దానికి తగ్గట్టుగానే కొంతమంది రైతులతో నెగిటివ్ కామెంట్స్ చేయించి సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం చేయిస్తున్నది.. దురదృష్టవషత్తు ఇలాంటి ప్రచారానికి అడ్డుకట్ట వేసి.. గట్టి కౌంటర్లు ఇవ్వాల్సిన అధికార పార్టీ సోషల్ మీడియా నిశ్శబ్దంగా ఉండిపోయింది. భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా చేస్తున్న ప్రచారాన్ని ఎండ కట్టడంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విఫలం అవుతూనే ఉంది. ఆ పార్టీ సోషల్ మీడియా ఎప్పటికీ మేల్కొంటుంది.. ఎప్పుడు గట్టి కౌంటర్లు ఇస్తుందో అంతు పట్టకుండా ఉంది. స్థానిక ఎన్నికల ముందు రైతులు పడుతున్న యూరియా కష్టాలు అధికార పార్టీకి ప్రతిబంధకంగా మారుతాయి అని విశ్లేషకులు అంటున్నారు. ఎందుకంటే రైతులకు యూరియా సప్లై చేసింది ఎవరనేది తెలియదు. పైగా తెలంగాణ రాష్ట్రంలో వరి సాగు పెరిగిపోయిన నేపథ్యంలో యూరియా కు విపరీతమైన డిమాండ్ ఉంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి కేంద్రం కావలసిన స్థాయిలో యూరియా సప్లై చేయడం లేదని అధికార పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు. అయితే కేవలం తెలంగాణలో మాత్రమే కాదని.. దేశ వ్యాప్తంగా యూరియా కొరత ఉందని బిజెపి నాయకులు అంటున్నారు. అంతర్జాతీయంగా ఏర్పడిన పరిస్థితుల వల్ల యూరియా కొరత నెలకొందని.. త్వరలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని బిజెపి నాయకులు అంటున్నారు.. అయితే రైతులు మాత్రం యూరియా కోసం ఎదురుచూసి ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా రేవంత్ ప్రభుత్వం కేంద్రం మీద ఒత్తిడి తీసుకొచ్చి.. కావలసిన ఎరువులను తెలంగాణకు తీసుకొస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇబ్బంది ఉ ండదు. ఒకవేళ ఇదే తీరు కొనసాగిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిభంధకం తప్పదు. స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లే కంటే ముందు రేవంత్ ఈ సమస్యను పరిష్కరిస్తే సరిపోతుంది

# అల్లు అరవింద్ ఇంట విషాదం

హైదరాబాద్, ఆగస్టు 30

తెలుగు సినిమా ఇండస్ట్రీలో స్టార్ హీరోగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్న నటుడు అల్లు అర్జున్? ఆయన చేసిన ప్రతి సినిమాలో ఏదో ఒక వైవిధ్యమైన కథాంశం అయితే ఉంటుంది? ఇక తను ఇంతకుముందు చేసిన 'పుష్ప 2' సినిమాతో 1850 కోట్లకు పైన కలెక్షన్లు రాబట్టి యావత్ ఇండియన్ సినిమా ఇండస్ట్రీ మొత్తాన్ని తన వైపు తిప్పుకున్నాడు. మరి అలాంటి అల్లు అర్జున్ ఇప్పుడు చేస్తున్న సినిమాలతో మరింత ముందుకు దూసుకెళ్లాలనే ప్రయత్నం చేస్తున్నట్టుగా తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన నుంచి వచ్చే సినిమాలు అతని అభిమానులను అలరించడమే కాకుండా యావత్ ఇండియన్ సినిమా ప్రేక్షకులందరిని మెప్పించే ప్రయత్న అయితే చేస్తున్నాయి. కాబట్టి ఆయన చేసే సినిమాల మీద యావత్ ఇండియన్ సినిమా ప్రేక్షకులందరికి చాలా మంచి అంచనాలైతే ఉన్నాయి. ప్రస్తుతం అల్లు అర్జున్ అట్లీ డైరెక్షన్లో సినిమా చేస్తున్న విషయం మనకు తెలిసిందే. ఇక పాన్ వరల్డ్ లో ఈ సినిమా మీద అల్లు అర్జున్ భారీ ఆశలైతే పెట్టుకున్నాడుఇక ప్రస్తుతం అల్లు అర్జున్ వాళ్ళ నాన్నమ్మ, అల్లు అరవింద్ వాళ్ల అమ్మ, అల్లు రామలింగయ్య భార్య అయిన అల్లు కనకరత్నం గారు 94 సంవత్సరాల వయస్సు లో వృద్ధాప్య సమస్యలను ఎదుర్కొంటు గత కొన్ని రోజులుగా హాస్పిటల్ లోనే ఉంటున్నారు. ఆమె ఆరోగ్యం పూర్తిగా విషమించడంతో ఈరోజు ఉదయం ఆమె కన్నుమూశారు? ప్రస్తుతం అల్లు అర్జున్ ముంబై లో అట్లీ సినిమాకు సంబంధించిన వర్క్ షాప్ లో బిజి గా ఉన్నాడు?ఇక ఈ విషయం తెలిసిన వెంటనే ఆయన హుటాహుటిన హైదరాబాద్ కి బయలుదేరాడు. ఇక ఈరోజు మధ్యాహ్నం కోకాపేటలో ఆమె అంత్యక్రియలు నిర్వహించబోతున్నారు? అల్లు రామలింగయ్య గారు లేకపోవడంతో కనకరత్నం గారు చాలా రోజుల నుంచి ఒంటరిగా ఉంటున్నారు. ఆమె చాలా అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటూ గత కొద్ది రోజుల నుంచి హాస్పిటల్ లోనే ఉ ంటున్నారు. ఆమె ఈ లోకాన్ని వదిలి వెళ్లిపోవడంతో అల్లు కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇక అల్లు అరవింద్ అయితే తన తల్లిని కోల్పోయిన బాధతో తీవ్రమైనగ్రాఘ్నంతికి గురవుతున్నట్టుగా తెలుస్తోంది? ఇక ఇప్పటికే అల్లు అరవింద్ దగ్గరికి పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు వచ్చి తమ సంతాపాన్ని తెలియజేస్తున్నారు?

# ఆదుకుంటున్న ఆశ్రయ ఆకృతి

హైదరాబాద్, ఆగస్టు 30

సమాజంలో వినికిడి లోపంతో బాధపడుతున్న వారికి సహాయం చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో పనిచేస్తున్నాయి. అయితే, వారికి అవసరమైన వైద్యం వారి ఇంటి వద్దకే చేర్చేందుకు ఆశ్రయ ఆకృతి అనే స్వచ్ఛంద సంస్థ ఒక విప్లవాత్మకమైన అడుగు వేసింది. ఆరోగ్య రంగంలో సేవలు అందిస్తున్న ఆప్టమ్ ఇండియా సంస్థ సహకారంతో ఆశ్రయ ఆకృతి స్వచ్ఛంద సంస్థ మొబైల్ హియరింగ్ క్లినిక్‌ను ప్రారంభించింది. అన్ని అత్యాధునిక సదుపాయాలతో ఉన్న ఈ క్లినిక్, హైదరాబాద్‌లోని వెనుకబడిన వర్గాల గడప వద్దకే వెళ్లి చెవి, ముక్కు, గొంతు సంబంధిత వైద్య సేవలను అందించనుంది. ఈ మొబైల్ క్లినిక్ ద్వారా ఆధునిక వైద్య పరికరాలు, వినికిడి పరీక్షలు, ప్రారంభ దశలోనే సమస్యలను గుర్తించడం, సరైన సమయంలో చికిత్స అందించడం వంటి కీలక సేవలు అందుబాటులోకి వస్తాయి. ఈ వినూత్న కార్యక్రమం వినికిడి సమస్యలతో బాధపడుతున్న వారి జీవన నాణ్యతను మెరుగుపరచడమే కాకుండా, ఆరోగ్య రంగంలో ఉన్న అంతరాలను తగ్గించడంలో కూడా కీలక పాత్ర పోషించనుంది. ఆప్టమ్ హైదరాబాద్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఆశ్రయ ఆకృతి వ్యవస్థాపకుడు డి.పి.కె. బాబు, ఆప్టమ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ ఉమా రత్నం కృష్ణన్ గారు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు కమ్యూనిటీ స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించనున్నారు. ఈ శిబిరాల్లో పేదలు, అవసరం ఉన్నవారు ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవచ్చు. అలాగే, నిపుణులైన ఈఎన్‌టి వైద్యుల నుంచి సలహాలు, సూచనలు పొందవచ్చు. ఈ సందర్భంగా మాట్లాడిన డి.పి.కె. బాబు "ఒక చిన్నారి వినికిడి శక్తిని పొందినప్పుడు వారి ప్రపంచమే ఎలా మారిపోతుందో ఆశ్రయ ఆకృతిలో మేం చూశాం. విద్య, స్నేహాలు, భవిష్యత్తు అవకాశాల కోసం కొత్త తలుపులు తెరుచుకుంటాయి. ఈ మొబైల్ హియరింగ్ క్లినిక్ ఆప్టమ్ ఇండియాతో కలిసి ఈ కలను నిజం చేయడానికి హృదయపూర్వకమైన అడుగు. మా లక్ష్యం కేవలం వినికిడి సమస్యలను గుర్తించి చికిత్స చేయడం మాత్రమే కాదు, వారికి ఆశ, గౌరవం, ఆత్మవిశ్వాసాన్ని తిరిగి తీసుకురావడమే" అని అన్నారు. ఆప్టమ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ ఉమా రత్నం కృష్ణన్ మాట్లాడుతూ, "అర్థవంతమైన మార్పు తీసుకురావడంలో భాగస్వామ్య శక్తిపై మాకు నమ్మకం ఉంది. మా 'ఇన్ ఇండియా, ఫర్ ఇండియా' అనే నినాదంతో, మా సిఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా నాలుగు లక్షల మందికి పైగా ప్రత్యక్షంగా, దాదాపు పది లక్షల మందికి పరోక్షంగా సేవలు అందించగలిగాం. ఆశ్రయ ఆకృతితో మా భాగస్వామ్యం ఈ లక్ష్యానికి నిదర్శనం. మా సహకారంతో హైదరాబాద్‌లోని ప్రజలకు మరింత వినికిడి సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఇప్పుడు ఈ మొబైల్ క్లినిక్‌తో ఆ సేవలు సమీప జిల్లాలకు కూడా విస్తరించనున్నాయి. ఇది మా సమిష్టి ప్రభావాన్ని పెంచే ఒక ముఖ్యమైన మైలురాయి" అని పేర్కొన్నారు.

# బురద రాజకీయం షురూ..

హైదరాబాద్, ఆగస్టు 30,

తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా క్లౌడ్ బరస్ట్ జరిగింది. మెదక్, కామారెడ్డి, సిరిసిల్ల జిల్లాలు బాగా ఎఫెక్ట్ అయ్యాయి. అయితే నేతలు వరదలోనూ రాజకీయాలను వెతుక్కుంటున్నారు. ప్రభుత్వ వైఫల్యమంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన విమర్శలు రాజకీయ పరమైనవేనని చెప్పాలి. ఎందుకంటే ప్రకృతి వైపరీత్యాలను ఎవరూ అడ్డుకోలేరు. అందులోనూ జలప్రళయాన్ని ఎవరూ ఆపలేరు. అధికారంలో కాంగ్రెస్ ఉన్నప్పటికీ, బీఆర్ఎస్ ఉన్నప్పటికీ సహాయక చర్యలు చేపట్టాలంటే అందుకు అనువైన పరిస్థితులుండాలి. రాజకీయ నేతలు ఎవరూ సహాయక చర్యల్లో పాల్గొనరు. వాళ్లు కేవలం ఆదేశాలు జారీ చేయడం మాత్రమే.. కానీ వరదల్లో చిక్కుకుపోయిన వారిని సురక్షితమైన ప్రాంతాలకు చేర్చేది ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది మాత్రమేనని గుర్తుంచుకోవాలి. కానీ అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండానే మెరుపు వరదలు వెళ్లిపోయాయి. అయితే భారీగా పంట నష్టం జరిగింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఒడిశా వద్ద తీరం దాటడంతో కొంత ఊపిరిపీల్చుకున్నట్లయింది. జాతీయ రహదారులే కొట్టుకుపోయాయి. రైల్వే ట్రాక్ కూడా దెబ్బతినింది. ఇటువంటి పరిస్థితుల్లో రాజకీయాలు మానుకుని బాధితులకు అవసరమైన మేరకు సాయం అందించాల్సిన పరిస్థితుల్లో పార్టీ నేతల రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలు ఏవగింపును కలిగిస్తున్నాయంటున్నారు. .. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ గోదావరి ఉప్పొంగి భద్రాచలం నీటమునిగింది. మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో కూడా చాలా ఆస్తి నష్టం, పంట నష్టం జరిగింది. నాడు కూడా రాజకీయ నేతలు, మంత్రులు, ముఖ్యమంత్రులు వరద తగ్గిన తర్వాత మాత్రమే ఆ ప్రాంతాల్లో పర్యటించగలిగారు. వారికి భరోసా ఇవ్వగలిగారు. ఇప్పుడైనా జరిగిన పంట నష్టం అంచనా వేసిన తర్వాత రైతులందరికీ సాయం చేయాలని, నష్ట పరిహారం అందించాలని విపక్షాలు కోరడంలో తప్పులేదు. అంతేకాని భారీ వర్షం కురుస్తున్న సమయంలోనే ప్రభుత్వ వైఫల్యం అంటూ ఎక్స్ లో పోస్టులు పెట్టడం ఎంత వరకూ సబబని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికార, విపక్ష పార్టీలు వరదలపై రాజకీయ విమర్శలు మానుకుని బాధితులకు తక్షణ సాయం అందించడంపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు.

## బీబీనగర్ పెద్ద చెరువును పరిశీలించిన రాచకొండ సీపీ

బీబీనగర్

రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు శనివారం నాడు బీబీనగర్ పెద్ద చెరువును సందర్శించి గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. తరువాత నిమజ్జన ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు పలు సలహాలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి డీసీపీలు అక్షాన్ష్ యాదవ్, అడిషనల్ డీసీపీ లక్ష్మీ నారాయణ, ఏసీపీ రాహుల్ రెడ్డి, ట్రాఫిక్ డీసీపీ మనోహర్, ట్రాఫిక్ ఏసీపీ ప్రభాకర్ రెడ్డి, బీబీనగర్ సిఐ ప్రభాకర్ రెడ్డి, ట్రాఫిక్ భువనగిరి సీఐ మధుసూదన్ రెడ్డి, ఎస్సై రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల విచారణ లో వీడిన మిస్టరీ...

### భార్య పోరుపడలేక.. రోడ్డుపై పెట్రోల్ పోసుకుని వ్యక్తి ఆత్మహత్య

విశాఖపట్నం

విశాఖపట్నంలో నడిరోడ్డుపై పట్టపగలు, అందరూ చూస్తుండగా.. ఓ వ్యక్తి ఒంటికి నిప్పంటిచుకున్న ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటన శుక్రవారం ఉదయం ఆరిలోవలో జరిగింది. ఓ వ్యక్తి రోడ్డుపైకి వచ్చి అందరూ చూస్తుండ గానే ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. దీంతో స్థానికులు భయాందోళన చెందారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం 108కి సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని అతడిని 108లో కేజీహెచ్ కి తరలించారు. కుటుంబంలో మనస్పర్థల కారణంగా ఈ అఘాయిత్యానికి పాల్పడి నట్లు ప్రాథమిక సమాచారం. బాధితుడిని చిన్నారావుగా గుర్తించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చిన్నారావు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

## ప్రతి విద్యార్థికి ఒక లక్ష్యం ఉండాలి

### కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్


కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శనివారం రెజిమెంటల్ బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, బూట్లు అందజేసారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు మట్టిలో మాణిక్యాల వంటివారని, ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని చెప్పారు. డబ్బులు లేక విద్య ఆపవద్దని, నేను కూడా పేదరికం నుంచి వచ్చి ఈ స్థాయికి చేరుకున్నాని, లక్ష్యం బలంగా ఉంటే ఎవరైనా ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని, అందుకు నేనే ప్రత్యక్ష ఉదాహరణ అని, ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ఉన్నత చదువులు చదువుకొని మనకు పాఠాలు బోధిస్తారని, వారి మార్గదర్శకత్వంలో చక్కగా విద్యాబుద్ధులు నేర్చుకుని జీవితంలో మంచి స్థితికి చేరుకోవాలని, చదువు కోసం, పాఠశాలలో మౌలిక వసతుల కోసం ఎప్పుడైనా నన్ను కలవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌరీ శంకర్, బద్రీనాథ్ యాదవ్, నాగేష్ యాదవ్, సంతోష్ యాదవ్, అరవింద్ యాదవ్, వెంకట్రాజు, శేఖర్ ముదిరాజ్, శ్రీనాథ్, నందికంటి రవి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.×

## యూరియా అడిగినందుకు రైతులను కొడతారా

### మాజీ మంత్రి హరీష్ రావు

హైదరాబాద్

యూరియా అడిగినందుకు రైతు చెంప చెల్లుమనిపించడమేనా మీ సోకాల్డ్ ప్రజా పాలన? ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా రేవంత్ రెడి అని మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్ అయ్యారు. ఈ ముఖ్యమంత్రికి తెలిసిన విద్యలు



రెండే. మూటలు మోయడం.. మాటలు మార్చడం. యూరియా విషయంలో మొదటి నుంచి ఇప్పటిదాకా ఏం చెప్పారు. రాష్ట్రంలో యూరియా కొరతే లేదన్నారు. ఏఐతో ఫేక్ ఫోటోలతో ప్రచారం అన్నారు. రాష్ట్రంలో రైతుల క్యూలైన్లే లేవన్నారు. తరువాత క్యూలో ఉన్నవాళ్లు రైతులే కాదన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలే లైన్ లో నిల్చున్నారన్నారు. చివరికి యూరియా కొరత నిజమేనని ఒప్పుకున్నారని అన్నారు. కానీ కారణం మాది కాదు కేంద్రంలోని బీజేపీదన్నారు. రష్యా ఉక్రెయిన్ వార్ వల్లే ఈ సంక్షోభం అన్నారు. యుద్ధం వల్ల కాదు.. కాంగ్రెస్ సిద్ధంగా లేకపోవడం వల్ల యూరియా సంక్షోభం అని రైతులకు అర్థమైపోయింది. రైతులపై చేయి చేసుకున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, యూరియా సరఫరా చేయడంలో విఫలమైన ఈ సర్కారు యావత్ రైతాంగానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# టీఆర్ నెంబర్ తో చలాన్లకు చెక్

నిజామాబాద్, ఆగస్టు 30

తెలంగాణలో ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. నిబంధనలు ఉల్లంఘిస్తే చలాన్లతో పాటు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉంటుంది. వాహనం రోడ్డుపైకి వచ్చిన తర్వాత ఎప్పుడు, ఎక్కడి నుంచి ప్రమాదం ఎదురవుతుందో ఎవరూ ఊహించలేరు. మనం జాగ్రత్తగా నడిపినా.. ఎదుటి వ్యక్తి అజాగ్రత్తగా నడిపితే ప్రమాదం తప్పదు. ఇలాంటి సంఘటనల్లో ప్రాణనష్టం, ఆస్తినష్టం జరుగుతుంది. అయినప్పటికీ కొంతమంది నిబంధనలు ఉల్లంఘించడమే కాకుండా, ట్రాఫిక్ చలాన్ల నుండి తప్పించుకోవడానికి నంబర్ ప్లేట్‌లను మార్చి మోసాలకు పాల్పడుతున్నారు. ఈ ట్రిక్స్ వాడటం చట్టవిరుద్ధం మాత్రమే కాకుండా... పట్టుబడితే కఠిన చర్యలు తప్పవు.తెలంగాణ రాష్ట్రంలో ట్రాఫిక్ పోలీసులు తనిఖీలను పెంచారు. వాహనదారుడు మితిమీరిన వేగంతో వెళ్లడం, సిగ్నల్ జంపింగ్ వంటి తప్పిదాలకు పోలీసులు నేరుగా జరిమానాలు విధిస్తున్నారు. అయితే.. కొంతమంది వాహనదారులు ఈ చలాన్లను తప్పించుకోవడానికి వింత పద్ధతులు అవలంబిస్తున్నారు. వాహన నంబర్ ప్లేట్లను మార్చడం.. వాటిలో నుంచి ఒక అంకె తొలగించడం.. వాటి స్థానంలో రాజకీయ నినాదాలు లేదా నేతల పేర్లు రాయడం లాంటి పనులు చేస్తున్నారు. పట్టుబడినపుడు సమాధానం చెప్పలేక ఇబ్బందులు పడుతున్నారు.ఇక మరికొందరు నంబర్ స్పష్టంగా కనిపించకుండా పేపర్ అంటించడం, మట్టి రాసేయడం, వెనక్కి తిరిగి కాళ్లు పెట్టడం లేదా చేతులు కప్పేయడం వంటి ప్రమాదకర చర్యలకు కూడా వెళ్తున్నారు. ఈ ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో వాహనం ఒక్కసారిగా బ్యాలెన్స్ తప్పి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఒక నంబర్‌లో సగ భాగం మాత్రమే కనిపించేలా దాచేస్తే పోలీసులు వెతికినా యజమాని ఎవరో కనుక్కోలేని స్థితి వస్తోంది. ఇలాంటి పనులకు పాల్పడుతూ చాలా మంది ట్రాఫిక్ చలాన్ల నుంచి తప్పించుకుంటున్నారు.కొత్త వాహనం కొన్నప్పుడు మొదట తాత్కాలిక టీఆర్ నంబర్ వస్తుంది. నెలలో శాశ్వత రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. కానీ కొందరు ఏళ్ల తరబడి టీఆర్ నంబర్‌తోనే వాడుతున్నారు. ఈ టీఆర్ నంబర్ ద్వారా అయితే చలాన్లు విధించే అవకాశం ఉండదు అనే కారణంగా ఇలాంటి పనులు చేస్తున్నారు. అయితే ఇలాంటి వారిని పోలీసులు గుర్తించినప్పుడు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల బాన్సువాడలో పెద్ద మోసం బయటపడింది. హైదరాబాద్ నుంచి దొంగతనం చేసిన వాహనాలను తక్కువ ధరకు స్థానికులకు అమ్మేశారు.పత్రాలు లేకపోయినా చవకైన ధరకు వాహనం వస్తుందని నమ్మిన వారు మోసపోయారు. తనిఖీల్లో ఆ వాహనాలు పట్టుబడటంతో పోలీసులు అసలు కథ బయటపెట్టారు. అధికారులు ప్రజలకు హెచ్చరిక జారీ చేస్తూ.. పత్రాలు సరిగా లేని వాహనాలు కొనకూడదని సూచించారు. బాన్సువాడ సీఐ అశోక్ మాట్లాడుతూ.. వాహనాల తనిఖీలు కఠినంగా కొనసాగుతున్నాయి.. నిబంధనలు అతిక్రమించిన వారికి జరిమానాలు తప్పవు.. పత్రాలు లేకుంటే వాహనం స్వాధీనం చేసుకుంటాం.. నంబర్ తప్పు అయితే నేరుగా కేసు నమోదు చేస్తా అని స్పష్టం చేశారు. ఎక్కువగా ట్రాఫిక్ చలాన్లు పెండింగ్‌లో ఉంటే లైసెన్స్ రద్దు చేస్తామన్నారు.

# కబ్జాకు గురవుతున్న కార్పొరేషన్ భూములు

హైదరాబాద్, ఆగస్టు 30,

రంగారెడ్డి జిల్లా బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పార్కు స్థలాలన్నీ కబ్జాకు గురవుతున్నాయి. ఇక్కడ విచిత్రమేమిటంటే తాటికాయ అంత అక్షరాలతో గతంలో బోర్డులు పాతిన చోటనే అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. ఆ స్థలాల్లో నిర్మాణాలకు యథేచ్ఛగా అధికారులు అనుమతులు జారీచేయడం కోసమెరుపు. ఇలా రూ.300 కోట్ల విలువైన భూములు కబ్జాకు గురైనట్లు అంచనా. ఏ పార్టీ అధికారం ఉంటే ఆ జెండా కింద పనిచేస్తున్న తాజా, మాజీ నేతలే అసలు పాత్రధారులు, సూత్రధారులని స్థానికులు చెబుతున్నారు. రంగారెడ్డి జిల్లాలోని బడంగ పేట్ కార్పొరేషన్ ప్రస్తుతం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ఒకటి. ఆదాయంలో రాష్ట్రంలోనే రెండో కార్పొరేషన్ గా ప్రస్తుతం పేరుగాంచింది. కార్పొరేషన్ కు ఇరువైపులా ఆదిభట్ల, తుర్కయంజాల్, జల్ పల్లి, తుక్కు గూడ మున్సిపాలిటీ లు, మీర్ పేట్ కార్పొరేషన్ తో పాటు హస్తినాపురం, బీఎన్ రెడ్డి, వనస్థలిపురం, రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ డివిజన్లు ఉన్నాయి.గతంలో సరూర్ నగర్ మండలంలో తొమ్మిది పంచాయతీలు నాదర్ గుల్, కుర్మలగూడ, అల్మాస్‌గూడ, గుర్రంగూడ, మామిడిపల్లి, బాలాపూర్, మల్లాపూర్, వెంకటాపూర్, సుల్తాన్ పూర్, బాలాపూర్ అనుబంధ గ్రామాలు ఉన్నాయి. ప్రస్తుతం బాలాపూర్ మండలం పరిధిలో కార్పొరేషన్ ఉంది. సమీపంలోనే అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించే ఫ్యూచర్ సిటీ,జిల్లా కలెక్టర్ కార్యాలయం, టాటా ఎయిర్ స్పేస్, టీసీఎస్ లాంటి అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన కంపెనీలు, పలు విద్యాసంస్థలు, వృత్తి విద్యాకేంద్రాలు, ప్రముఖ కార్పొరేట్ దవాఖానాలు, అంతర్జాతీయ గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు ఉన్నాయి.దీంతో ఈ ప్రాంతం అన్ని రంగాల్లో దూసుకుపోతుంది. 2013లో అన్ని పంచాయతీలను కలిపి ప్రభుత్వం బడంగ్పేట్ నగర పంచాయతీని ఏర్పాటు చేసింది. అప్పటినుంచి ప్రాంత అభివృద్ధికి బీజం పడిందనే చెప్పవచ్చు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అనంతరం నగరపంచాయతీ మొదలుకొని మున్సిపాలిటీ,కార్పొరేషన్ గా రూపాంతరం చెందింది. బడంగ్పేట్ కార్పొరేషన్ లో 32 డివిజన్లు ఉండగా 300కు పైగా కాలనీల లో దాదాపుగా 2 లక్షల పైగా జనాభా ఉంది.

# కర్ణాటక-తెలంగాణ మధ్య మరో ట్రైన్

హైదరాబాద్, ఆగస్టు 30

దేశంలో కొత్తగా నాలుగు ప్రధాన రైల్వే ప్రాజెక్టులు రానున్నాయి. దీని ద్వారా భారతీయ రైల్వే లైన్లలో కొత్తగా 565 కిలోమీటర్లు చేరనున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం సమావేశంలో ఈ మేరకు ఆమోదం లభించింది. కనెక్టివిటీ, సరుకు రవాణా, ప్రాంతీయ అభివృద్ధిని పెంచే లక్ష్యంతో సుమారు రూ.12,328 కోట్ల విలువైన నాలుగు ప్రధాన రైల్వే ప్రాజెక్టులను కేబినెట్ ఆమోదించింది. ఈ ప్రాజెక్టులలో గుజరాత్‌లోని కచ్ ప్రాంతంలో ఒక కొత్త రైలు మార్గం రానుంది. కర్ణాటక, తెలంగాణ, బీహార్, అస్సాంలలో మల్టీ-ట్రాకింగ్ పనులు ఉన్నాయి.గుజరాత్‌లోని కచ్ జిల్లాలోని దేశల్పర్?హాజీపిర్?లూనా, వాయోర్?లఖ్‌పత్ రైలు మార్గం మారుమూల ప్రాంతాలకు రైలు కనెక్టివిటీని అందిస్తుంది. రూ.2,526 కోట్ల అంచనా వేసిన ఈ ప్రాజెక్ట్ గుజరాత్‌లోని రైల్వే నెట్‌వర్క్‌కు 145 రూట్ కి.మీ, 164 ట్రాక్ కి.మీలుగా వస్తుంది. ఈ ప్రాజెక్టు మూడు సంవత్సరాలలో పూర్తవుతుందని భావిస్తున్నారు. ఇది ఉప్పు, సిమెంట్, బొగ్గు, క్లింకర్, బెంటోనైట్ రవాణాను సులభతరం చేయడమే కాకుండా, రాన్ ఆఫ్ కచ్, హరప్పా సైట్ ధోలావీరా, కోటేశ్వర్ ఆలయం, నారాయణ్ సరోవర్, లఖ్‌పత్ కోటలకు కనెక్టివిటీ పెంచడం ద్వారా పర్యాటకానికి పెద్ద ఊపునిస్తుంది. మొత్తం 13 కొత్త స్టేషన్లు ఈ ప్రాజెక్టులో భాగంగా వస్తాయి. దీని వలన 866 గ్రామాలు, దాదాపు 16 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుంది.ఇక కర్ణాటక-తెలంగాణ రైల్వే కనెక్టివిటీని పెంచేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ రెండు రాష్ట్రాల్లో రూ.5,012 కోట్ల వ్యయంతో సికింద్రాబాద్?వాడి వరకు మూడో, నాల్గో లైన్ ప్రాజెక్టును కూడా మంత్రివర్గం ఆమోదించింది. ఈ 173 కి.మీ మార్గం ఐదు సంవత్సరాలలో పూర్తవుతుంది.బీహార్‌లో 53 కి.మీ. విస్తరించి రూ.,156 కోట్ల వ్యయంతో భాగల్పూర్?జమాల్‌పూర్ మూడో లైన్ ప్రాజెక్ట్ మూడు సంవత్సరాలలో పూర్తవుతుంది. అస్సాంలో రూ.3,634 కోట్ల వ్యయంతో 194 కి.మీ.లను కవర్ చేసే ఫుర్కేటింగ్?న్యూ టిన్సుకియా డబ్లింగ్ ప్రాజెక్ట్ నాలుగు సంవత్సరాలలో పూర్తి చేయడానికి ప్లాన్ ఉంది.ఈ ప్రాజెక్టులు కలిసి భారతీయ రైల్వే నెట్‌వర్క్‌కు 565 రూట్ కిలోమీటర్లను కొత్తగా వస్తాయి. ఈ కొత్త ప్రాజెక్టులు రద్దీని తగ్గిస్తాయి, కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. ప్రయాణికుల, సరుకు రవాణా సేవలను మెరుగుపరుస్తుంది. ఇది బొగ్గు, సిమెంట్, ఉక్కు, కంటైనర్లు, ఎరువులు, పెట్రోలియం ఉత్పత్తులు, వ్యవసాయ వస్తువులు, ఆటోమొబైల్స్ తరలింపుకు కూడా సపోర్ట్ చేస్తుంది. ఈ ప్రాజెక్టులు ఏటా అదనంగా 68 మిలియన్ టన్నుల సరుకును నిర్వహించగలవని అంచనా.

# సాదాబైనామాలకు లైన్ క్లియర్

హైదరాబాద్, ఆగస్టు 30,

సాదా బైనామాల క్రమబద్ధీకరణ కోసం కొన్నేళ్లుగా ఎదురుచూస్తున్న వారికి గుడ్ న్యూస్ వచ్చేసింది. జీవో 112ను అమలును నిలిపివేస్తూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు ఎత్తివేసింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో సాదా బైనామాల దరఖాస్తులకు మోక్షం కలగనుంది.రాష్ట్రంలో సాదా బైనామాల క్రమబద్ధీకరణ కోసం 2020లో నాటి బీఆర్ఎస్ సర్కార్? జీవో 112ను జారీ చేసింది. ఈ జీవోను సవాల్ చేస్తూ హైకోర్టులో పిల్ దాఖలు కాగా? మధ్యంతర ఉత్తర్వులు జారీ అయ్యాయి. అప్పట్నుంచి ఈ ప్రక్రియపై విచారణ కొనసాగుతూనే ఉంది. అయితే గతంలో ఇచ్చిన ఉత్తర్వులను ఎత్తివేస్తూ మంగళవారం హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది.

సాదాబైనామాల క్రమబద్ధీకరణ - ముఖ్యమైన అంశాలు

చాలా ఏళ్ల క్రితం లేదా పూర్వపు రోజుల్లో కొందరు ఇతరుల నుంచి భూమిని కొనుగోలు చేసినప్పుడు కేవలం కాగితాలపై ఒప్పందాలు రాసుకునేవారు. దానిపై సంతకాలు మాత్రమే ఉండాలి. వీటికి ఎలాంటి చట్టబద్ధత ఉండదు. అధికారికంగా ఎలాంటి రిజిస్ట్రేషన్ పత్రాలు కూడా ఉండవు. వీటినే సాదాబైనామాలు అంటారు.

ఇలా రిజిస్ట్రేషన్ పత్రాలు లేకుండా సాగు చేసుకుంటున్న వారికి పలు రకాలుగా ఇబ్బందులు వస్తున్నాయి. ఇలాంటి అంశాలపై దృష్టిపెట్టిన అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సాదాబైనామాల క్రమబద్ధీకరణను తెరపైకి తీసుకొచ్చింది.ఇలాంటి భూములనూ రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వీలు కల్పించాలని నిర్ణయించింది.

2014 జూన్ 2వ తేదీ ముందు వరకున్న సాదాబైనామా కొనుగోళ్లను 2016లో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం తొలిసారిగా క్రమబద్ధీకరించింది. అప్పట్లో 12.64 లక్షల దరఖాస్తులు అందాయి. వెరిఫికేషన్ తర్వాత 6 లక్షలకుపైగా దరఖాస్తులకు ఆమోదముద్ర పడింది.

ఇక సాదా బైనామాల క్రమబద్ధీకరణ కోసం మరోసారి అంటే,,, 2020 అక్టోబరులో రాష్ట్ర ప్రభుత్వం జీవో 112ను ఇచ్చింది. 2020 లో ప్రభుత్వం విధించిన గడువులోగా 9 లక్షలకుపైగా దరఖాస్తులు అందాయి.

నాటి ప్రభుత్వం ఇచ్చిన జీవో 112ను సవాల్ చేస్తూ నిర్మల్ జిల్లాకు చెందిన షిండే దేవిదాస్ ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్) దాఖలు చేశారు.

పిల్ పై విచారించిన న్యాయస్థానం? ధరణి చట్టంలో నిబంధన లేకుండా క్రమబద్ధీకరణ చేపట్టడం సరికాదంటూ 2020 నవంబరు 11న స్టే ఉత్తర్వులు జారీ చేసింది. అప్పట్నుంచి సాదాబైనామాల ప్రక్రియకు బ్రేక్ పడగా? విచారణ కొనసాగుతూ వచ్చింది.

ఆర్వోఆర్ చట్టం- 1971 రద్ద కావటంతో పాటు కొత్తగా భూభారతి చట్టం అమల్లోకి వచ్చినందున ఈ స్టే ఉత్తర్వులను ఎత్తివేయాలని ప్రభుత్వం తరపు న్యాయవాదులు కోర్టులో వాదనలు వినిపించారు. దీనిపై తాజాగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది.

ప్రభుత్వం తరపున న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ?. 2014కు ముందు 12 ఏళ్లుగా సాదా బైనామాల కింద కొనుగోలు చేసిన భూములను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని వాదించారు. ప్రస్తుతం కొత్తగా భూ భారతి చట్టం తీసుకువచ్చామని పేర్కొన్నారు. ఇందులో సెక్షన్ 6 ప్రకారం 2014కు ముందు 12 ఏళ్లపాటు భూమి స్వాధీనంలో ఉన్నవారికి క్రమబద్ధీకరణ చేయాలని నిర్ణయించినట్లు వివరించారు.

ఇరువైపు వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం?గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేసింది. దీంతో సాదా బైనామాల దరఖాస్తులకు మోక్షం కలిగినట్లు అయింది.

ఈ తీర్పుపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి స్పందించారు. ఈ తీర్పు లక్షలాది మంది పేద ప్రజల కలలను సాకారం చేస్తుందని అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 9.26 లక్షల దరఖాస్తులు పరిష్కారం కాకుండా పోయాయని చెప్పారు. సన్న, మధ్య తరగతి రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని భూభారతి చట్టంలో స్పష్టమైన నిబంధనలను పొందుపరిచామని చెప్పారు.సాదాబైనామాల దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు.

# క్లీన్.. గ్రీన్..అండ్ కట్

హైదరాబాద్, ఆగస్టు 30,

మానవాళి మనుగడకు చెట్లు చాలా ముఖ్యం..హైదరాబాద్ నగరం కాంక్రీట్ జంగల్ గా మారిపోయింది..హైదరాబాద్ శివారు ప్రాంతంలో కూడా అభివృద్ధి చెందడంతో అక్కడ కూడా పచ్చని చెట్లు కనుమరుగవుతున్నాయి..కొన్ని ప్రాంతాలలో అభివృద్ధి, రోడ్ల విస్తరణ పేరుతో చెట్లు నరికేస్తున్నారు..ఇప్పుడు ఇక్కడా అదే జరుగుతోంది..నగర శివారు ప్రాంతం? శంషాబాద్ ఎయిర్ పోర్ట్ ఔఊ44 కర్నూల్ రోడ్డు నుంచి పెద్ద గోల్కొండ సెంటర్ వరకు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. అందుకే రోడ్డుకిరువైపులా ఉన్న చెట్లను తొలగిస్తున్నారు. ఇప్పటికే నగరం కాలుష్యకారకాలతో నరకంగా మారింది. కనీసం శివారు ప్రాంతాలైనా చెట్లతో మంచి ఆరోగ్య వాతావరణంతో కనిపిస్తుండేది. కానీ ఇప్పుడా పరిస్థితి లేకుండా పోయిందంటున్నారు స్థానికులు. అభివృద్ధి పేరుతో ఇష్టారీతిన ప్రకృతి విధ్వంసం జరుగుతోందని, రోజూ ఈదారిన వెళ్తుంటే?ఆచెట్లు ఎంతో ఆహ్లాదకరంగా కనిపించేవని, చల్లటి గాలిని ఇస్తూ ఆరోగ్యానికి రక్షణ కవచంలా ఉన్న ఈచెట్లు కనుమరుగైపోతున్నాయంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారుఇంత హడావుడిగా ఎందుకు నరికేస్తున్నారంటే..ఔఊ 44 కర్నూల్ రోడ్డు నుంచి పెద్ద గోల్కొండ సెంటర్ ఏడు కిలోమీటర్ల వరకు రోడ్డు విస్తరణ ఉంది.. 40 అడుగుల ఉన్న రోడ్డును 100 అడుగుల రోడ్డుగా మారుస్తున్నారు..అందుకే ఈనరికివేత. ఓకేఅభివృద్ధి ముఖ్యమే కానీ, చెట్లను కాపాడడం అంతకుమించి ముఖ్యం..వేసవికాలం, వర్షాకాలంలో చెట్లు మనిషికి ఎంత ఉపయోగపడతాయో అందరికి తెలుసు. అలాంటి చెట్టును నరికితే భవిష్యత్ ఎంత భయంకరంగా ఉంటుందో కూడా తెలుసు అయినా సరే అధికారులు చాలా ఈజీగా నరికేసుకుంటూ పోతున్నారు. చెట్టును తొలగించడం తప్పనిసరైతే..నరకడం కంటే లేటెస్ట్ టెక్నాలజీతో మరోచోట వాటిని తరలించి బతికించొచ్చు కదా అన్నది.నరుకుతున్న చెట్లు ఇప్పటివి కావు. పాతిక ముప్పైఏళ్ల వయసున్నవి. ఇలాంటి చెట్లు పెంచాలంటే మరో పాతికేళ్లు ఆగాలి. కానీ వాటిని చిటికెలో నరికేస్తోంది మన అధికార గణం. చెట్లను నరికేందుకు ఖీడః డిపార్ట్మెంట్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌ను కన్సల్ట్ అయింది. అక్కడ్నుంచి పర్మిషన్ కూడా ఇచ్చారని చెబుతున్నారు అధికారులు.అటవీశాఖ రెండు వైపులా పరిశీలించి ట్రీ ప్రొటెక్షన్ కమిటీకి సిఫార్సు చేశామని. ట్రీ ప్రక్షన్ కమిటీ ఇన్స్పెక్షన్ చేసి ట్రాన్స్ లోకేషన్ ద్వారా చెట్టుని వేరేచోట నాటడం, రిటెన్షన్ అంటే చెట్టును ఎక్కడ ఉందో అక్కడే ఉంచడం, ట్రీ ఫెల్లింగ్ అంటే చెట్టుని పూర్తిగా తొలగించడం లాంటి వాటికి అనుమతులు కూడా ఇచ్చింది. అయితే కొన్నింటిని ఒకచోటు నుంచి వేరే చోటకి తరలించినా బతకవనీ, అన్నిరకాలుగా చెక్ చేశాకే వీటిని తొలగిస్తున్నామంటోంది అటవీశాఖఅధికారులు అంతా ప్రావర్‌గానే చేస్తున్నట్టు కనిపిస్తున్నా..ఇక్కడ చూస్తే మొత్తం తొలగిస్తున్నారు తప్ప, ట్రాన్స్ లోకేషన్ లాంటి చర్యలు అధికారులు తీసుకోవడంలేదంటున్నారు స్థానికులు. ఎంతో ఏపుగా పెరిగిన చెట్లను మరోచోటకు తరలించకుండా ఇష్టారీతిన తొలగించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి పేరుతో పృకృతి విధ్వంసం చేస్తే భవిష్యత్ అంతా భయంకరంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

# ఈ రోజు అసెంబ్లీ తరువాత మళ్ళీ అసెంబ్లీకి రాను

## ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి

హైదరాబాద్ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి శనివారం నాడు భారీగా మద్దతుదారులతో అసెంబ్లీకి చేరుకున్నారు. అమరుల స్థూపానికి నివాళులర్పించారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ అమరవీరుల స్థూపం అంటే గుడి తో సమానం రాష్ట్రం కోసం ప్రాణాత్యాగం చేసిన అమరవీరులు ప్రజల గుండెల్లో సజీవంగా బ్రతికి వుంటారు. ఈ రోజు అసెంబ్లీ తరువాత మళ్ళీ అసెంబ్లీకి రాను. ప్రజలు వరద కష్టాల్లో ఉన్నారు. వారికి అండగా ఉండాల్సిన సమయం ఇది. వరద ప్రాంతాల్లో పర్యటిస్తా..వారికి అండగా ఉంటానని అన్నారు.

# సెప్టెంబర్ 1 నుంచి రేషన్ షాపులు బంద్...

హైదరాబాద్, ఆగస్టు 30,

తెలంగాణలో రేషన్ డీలర్లు ప్రభుత్వానికి షాక్ ఇచ్చేందుకు రెడీ అయ్యారు. సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్రంలో రేషన్ షాపులు బంద్ చేయనున్నట్లు ప్రకటించారు. తమకు రావాల్సిన పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ డీలర్లు ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం తమ సమస్యపై స్పందించకపోతే సెప్టెంబర్ 4న అసెంబ్లీని ముట్టడిస్తామని డీలర్లు హెచ్చరించారు. ఐదు నెలలుగా కమిషన్ బకాయిలు చెల్లించలేదని తెలిపారు. మరి దీనిపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.తెలంగాణలోని రేషన్ డీలర్లు .. ప్రజలు, ప్రభుత్వానికి షాక్ ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు. ఒకేసారి మూడు నెలల రేషన్ పంపిణీ తర్వాత.. వచ్చే నెల అనగా సెప్టెంబర్ 1 నుంచి మళ్లీ రేషన్ పంపిణీ మొదలు కావాల్సి ఉంది. దీనికి మరో రెండు రోజులు సమయం మాత్రమే ఉండగా.. చివరి నిమిషంలో రేషన్ డీలర్లు ఊహించని షాకిచ్చారు. సెప్టెంబర్ 1 నుంచి రేషన్ షాపులు బంద్ చేస్తామని తెలిపారు. ఈ మేరకు రేషన్ డీలర్లు ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. అసలేం జరిగింది.. ఎందుకు రేషన్ డీలర్లు ఇలాంటి నిర్ణయం తీసుకున్నారంటే..

పెండింగ్ బకాయిల విడుదల కోసం రేషన్ డీలర్లు పోరు బాట పట్టారు. దీనిలో భాగంగా సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాలు బంద్ చేస్తామని తెలిపారు. సెప్టెంబర్ 1 నుంచి రేషన్ బియ్యం పంపిణీ చేసేది లేదని తేల్చి చెప్పారు. బియ్యం పంపిణీ కమిషన్ బకాయిల విడుదల గురించి ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా లాభం లేకుండా పోతుందని.. ఈ సమస్య పరిష్కారం కోసమే తాము సెప్టెంబర్ 1 నుంచి రేషన్ షాపులు బంద్ చేయబోతున్నట్లు ప్రకటించారు.రేషన్ బియ్యం పంపిణీ బకాయిలను తక్షణమే రిలీజ్ చేయాలని కోరుతూ.. గురువారం నాడు రేషన్ డీలర్లు.. రాష్ట్ర పౌరసరఫరాల భవన్ ఎదుట నిరసన తెలిపారు. ఈక్రమంలోనే సెప్టెంబర్ 1న రేషన్ దుకాణాల బంద్ గురించి వారు ప్రకటన చేశారు. అలానే వారి ఆందోళనకు సంబంధించిన కార్యాచరణను కూడా ఈ సందర్భంగా వెల్లడించారు. బకాయిల విడుదల విషయంలో ప్రభుత్వం స్పందించకపోతే.. సెప్టెంబర్ 4వ తేదీన రేషన్ డీలర్లంతా అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. అలానే రేషన్ బియ్యం పంపిణీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ.. ఇప్పటికే తాము అన్ని జిల్లాల కలెక్టర్లకు, సివిల్ సప్లై అధికారులకు వినతి పత్రాలు ఇచ్చామని తెలిపారు.రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించి.. ప్రభుత్వం రేషన్ డీలర్లకు సుమారు ఐదు నెలల కమిషన్ బకాయిలు చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టింది. ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించి డీలర్లకు కమిషన్ బకాయిలను చెల్లించలేదు. అలానే జూన్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుదారులందరికి ఒకేసారి 3 నెలల రేషన్ బియ్యం పంపిణీ చేసిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన కమిషన్ కూడా చెల్లించలేదని డీలర్లు తెలిపారు. అంతకు ముందు రెండు నెలల కమిషన్ కూడా చెల్లించలేదన్నారు. దీనికి సంబంధించి నెలకు రూ.25 కోట్ల చొప్పున.. 5 నెలలకు కలిపి 125 కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. ఈ పెండింగ్ బకాయిలను చెల్లిస్తేనే.. వచ్చే నెల రేషన్ పంపిణీ చేస్తామని తెలిపారు. మరి ప్రభుత్వం వీరి డిమాండ్ మీద ఎలా స్పందిస్తుందో చూడాలి.

# వీరాభిమానిని కలిసిన మెగాస్టార్ చిరంజీవి

హైదరాబాద్

మెగాస్టార్ చిరంజీవి రాజేశ్వరి అనే మహిళా వీరాభిమానిని కలిశారు. కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన ఆమె చిరును కలిసేందుకు అక్కడి నుంచి సైకిల్ తొక్కుకుంటూ హైదరాబాద్ కు వచ్చారు. సైకిల్పై అంత దూరం నుంచి వచ్చారని తెలిసి ఆశ్చర్య పోయిన చిరంజీవి రాజేశ్వరికి ఓ చీరను బహుమతిగా ఇవ్వడంతో పాటు పిల్లల చదువుకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. దీంతో ఆమె ఎమోషనలై కన్నీళ్లు పెట్టుకున్నారు. అంతకుముందు ఆమె చిరంజీవికి రాఖీ కట్టారు.

# కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ నిరుపేదల పాలిట వరం

## చేవెళ్ల ఎమ్మెల్యే "కాలే యాదయ్య

చేవెళ్లశుక్రవారం చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య చేవెళ్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో చేవెళ్ల మండలానికి చెందిన లబ్ధిదారులకు రూ పదకొండులక్షల ఒకవెయ్యి రెండువందలడెబ్బైఆరు విలువ గల 11 కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. తరువాత చేవెళ్ల, మొయినాబాద్, శంకర్ పల్లి మరియు షాబాద్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన మొత్తం రూ ఇరవైఎనిమిదిలక్షల ఎనభైతొమ్మిదివేల ఐదువందలు) విలువ గల 66 చీఫ్ మిస్టర్ రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరదనీటి డ్రైన్స్ పనులను పరిశీలించిన సుధీర్ రెడ్డి..

ఎల్బీనగర్, ఆగష్టు 30 (భారత శక్తి):

చైతన్యపురి డివిజన్ పరిధిలోని దిల్ సుఖ్ నగర్ కమ్యూనిటి హాల్ వద్ద రోడ్డు మీద జరుగుతున్న వరదనీటి డ్రైన్స్ పనుల్లో భాగంగా శనివారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి



సుధీర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో చిన్న పాటి వర్షానికి మీద నుంచి వచ్చే(బస్ డిపో దగ్గర నుంచి,రాజధాని థియేటర్,చుట్టుపక్కల నుండి)వర్షపునీరు ఇక్కడ ఉన్న డ్రైన్స్ లైన్స్ చిన్నగా ఉండడం వల్ల వర్షపునీరు ఇక్కడ నిల్చుండడం జరుగుతుంది. రోడ్డు మీద పోయే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఇక్కడ ఉన్న డ్రైన్స్ పెద్దగా చేయించడం జరుగుతుందని, పనులు అతి త్వరలోనే పూర్తి కావడం,రాబోయే రోజుల్లో ఇక్కడ వర్షపు నీరు ఆగకుండా జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్,డివిజన్ యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు రాజేశ్వర్,రోజా పద్మిని,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గీతాంజలి మహిళా డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు..

ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)ఆగష్టు 30:


గీతాంజలి మహిళా డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని కళాశాల చేర్మెన్ వేణుమాధవ్,



డైరెక్టర్ శ్రీధర్ లు అన్నారు. హనుమకొండ, బీమారం లోని ఎం.టి. ఆర్ గార్డెన్ లో శనివారం నిర్వహించడం జరిగింది అని, గత 20 సంవత్సరం ల నుండి మా కళాశాల విద్యార్థినులు అన్ని రకాలుగా అభివృద్ధి చెందుచున్నారు అని, అన్ని రకాల కంపెనీలలో 1000 కి పైగా పిల్లలు ప్లేస్మెంట్ సాధించారని అన్నారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 77 శాతం ఉత్పత్తి సాధించిన మణుగూరు ఏరియాజనరల్ మేనేజర్ దుర్గం రాంచందర్

మణుగూరు,ఆగస్టు 30 (భారతశక్తి): ఆగష్టు నెలలో మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 7 లక్షల 58 వేల 500 టన్నులకు గాను 5 లక్షల 58 వేల 755 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించామని ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రాంచందర్ అన్నారు. శనివారం జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ ఆగష్టు నెలలో 77 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించమన్నారు. 01 ఏప్రిల్, 2025నుండి 30 ఆగష్టు, 2025 వరకు ప్రోగ్రెస్సివ్ బొగ్గు ఉత్పత్తి 44 లక్షల 18 వేల టన్నుల లక్ష్యానికి గాను 45 లక్షల 32 వేల786 టన్నులు వెలికితీశామన్నారు. అంటే




103 శాతం సాధించమన్నారు. ఆగష్టు నెలలో మణుగూరు ఏరియా 5 లక్షల 82 వేల 755 టన్నుల బొగ్గును రవాణా చేశామన్నారు. 01 ఏప్రిల్,2025 నుండి 30 ఆగష్టు, 2025 వరకు ప్రోగ్రెస్సివ్ గా 45 లక్షల 19 వేల 605 టన్నులు రవాణా చేయడం జరిగిందన్నారు. ఆగష్టు నెలలో ఓవర్ బర్డెన్ డిపార్ట్ మెంటల్ గా 12 లక్షల క్యూబిక్ మీటర్లకు లక్ష్యానికి గాను 76 % తో 9 లక్షల 10 వేలక్యూబిక్ మీటర్లు తీయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్ కొండాపురం వీరభద్ర రావు, ప్రాజెక్టు అధికారి మణుగూరు ఓసి చంద్రశేఖర్, ఏరియా రక్షణ అధికారి వెంకట రామరావు, ఏజిఎం (ఐఈడి) సిహెచ్ రాంబాబు, డిజిఎం (పర్సనల్) ఎస్. రమేశ్, డిజిఎం(సివిల్) శివ ప్రసాద్, డివై.సిఎంఓ జ్యోతిర్మయి, పర్యావరణ అధికారి జె.శ్రీనివాసరావు, ఏరియా సెక్యూరిటీ అధికారి కే. శ్రీనివాస్, సీనియర్ ఎస్టేట్స్ అధికారిని కే. స్వప్న, డివై. ఎఫ్ఎం పి.రమేష్, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిరోధానికి పటిష్ట చర్యలు:జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, ఆగస్టు 30(భారతశక్తి) : మత్తుపదార్థాల వినియోగం, విక్రయాలు, రవాణాను అరికట్టడానికి జిల్లాలో పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.

కలెక్టరేట్ లోని విసి హాలులో జిల్లాలో మత్తు పదార్థాల నివారణ, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నిరోధంపై.. జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా స్థాయి యాక్షన్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల మూల సరఫరా రవాణాను అరికట్టేందుకు జిల్లాలో పటిష్టమైన నిఘా చర్యలు అవలంబించాలని తెలిపారు. విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, వర్కర్లను లక్ష్యంగా చేసుకుని సరఫరా జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని.. మాదకద్రవ్యాలు విక్రయాలు జరిగే చోట గట్టి నిఘా ఉంచాలన్నారు. మాదకద్రవ్యాల బారిన పడిన బాధితుల పట్ల సున్నితంగా వ్యవహరించాలని పోలీస్ శాఖకు సూచించారు. బాధితులకు కౌన్సిలింగ్ నిర్వహించడంతో పాటు పునరావాసం కల్పించాలని అన్నారు.

స్వచ్ఛంద సంస్థల సహకారంతో మత్తు పదార్థాల వల్ల జరిగే నష్టాల గురించి స్కూల్స్, కాలేజ్ లలో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. జిల్లాలో ప్రతి మెడికల్ షాప్ నందు సీసీ టీవి కెమెరాలు ఏర్పాటు చేసి.. నిషేధిత మందుల అమ్మకాలను అరికట్టడంతో పాటు.. 18 సం లోపు బాలలకు డాక్టర్ ప్రెస్క్రిప్షన్ లేకుండా ఎలాంటి మందులు ఇవ్వబడవు ! అన్న సూచిక బోర్డ్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అధిక ప్రాచుర్యం ఉన్న సామాజిక మాధ్యమాల్లో... డ్రగ్స్ నిరోధకంపై విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. గ్రామ స్థాయిలో ఆశ వర్కర్, మహిళా పోలీస్, ఏ.ఎన్. ఎం., అంగన్వాడీ వర్కర్స్ ల సహకారంతో.. మత్తు పదార్థాల వినియోగంపై పర్యవేక్షణ చేయాలన్నారు. స్కూల్స్ మరియు కాలేజ్ ల పరిసర ప్రాంతాల్లో ఎటువంటి మత్తు పదార్థాలు అమ్మకుండా చూడాలన్నారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ఎన్.డి.పి.సి. యాక్ట్ ప్రకారం... 2022 నుండి ఇప్పటి వరకు జిల్లాలో 109 కేసులు నమోదయ్యాయని అందుకు సంబంధించి 448.మండింజ్ అరెస్ట్ చేసి వారి నుండి 662.455 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. 2025 సంవత్సరం ప్రారంభం నుండి ఇప్పటి వరకు 18 కేసులకు సంబంధించి 53 మంది అరెస్ట్, 27.291.కిలోల గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

జిల్లాలో %AGLE టీమ్స్ ద్వారా మాదకద్రవ్యాల నిరోధకం, వాడకం పై ప్రత్యేక నిఘా చర్యలు చేపట్టడం జరుగుతొందన్నారు. అక్రమ డ్రగ్స్ వాడకం, రవాణాపై సమాచారాన్ని తెలిపేందుకు.. పోలీసు శాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ : 1972 లకు కాల్ చేయవచ్చన్నారు.

రిమ్స్ ప్రాంగణంలోని డి.అడ్డిక్షన్ సెంటర్ ను ఎల్లవేళలా అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ హాస్టళ్లనందు డ్రగ్స్ వినియోగం జరగకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలన్నారు. స్కూల్స్, కాలేజ్, హాస్టల్స్, మరియు హొటల్స్, ఇంజనీరింగ్, మెడికల్ కాలేజ్ లలో బోర్డ్ లు.. మత్తు పదార్థాల నివారించే చర్యలపై పోస్టర్లను ఏర్పాటు చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో కడప.మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, కస్టమ్స్ శాఖ, పోలీసు, ఎక్సైజ్, రెవెన్యూ, విద్య, వైద్య, వ్యవసాయ, రవాణా, సంక్షేమ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అంకిత భావంతో పనిచేయాలి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి




కడప, ఆగస్టు 30(భారతశక్తి) : ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలను కార్యదీక్షతో, అంకిత భావంతో పూర్చి చేసి.. ప్రజలకు ఎలాంటి కొరత లేకుండా చూడాలని.. వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.

శనివారం ఉదయం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో.. జెడ్పి చైర్మన్ రాంగోవిందరెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్ కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల జడ్పి సర్వ సభ్య సమావేశం జరిగింది.

ఈ సర్వసభ్య సమావేశానికి.. వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు, రాష్ట్ర ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే సి. ఆదినారాయణ రెడ్డి, జెడ్పి సీఈవో ఓబులమ్మ, ఎమ్మెల్సీలు రాంగోపాల్ రెడ్డి, పి. రామసుబ్బా రెడ్డి, రామచంద్రా రెడ్డి, కమలాపురం, ప్రొద్దుటూరు ఎమ్మెల్యేలు కృష్ణ చైతన్య రెడ్డి, నంద్యాల వరదరాజుల రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాష్, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు.

కార్యక్రమంలో ముందుగా.. పులివెందుల, ఒంటిమిట్ట నూతన జెడ్పిటిసీ సభ్యులుగా ఎన్నికైన మారెడ్డి లతారెడ్డి, అద్దలూరు ముద్దు కృష్ణారెడ్డి లు ప్రమాణ స్వీకారం చేశారులి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలా మంచి చేసేందుకే అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రజలకు సంతృప్తి కరమైన కనీస, మౌలిక సదుపాయాలను కల్పించే దిశగా సమస్యలు లేని జిల్లాగా తీర్చిద్దేందుకు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన అన్ని అభివృద్ధి పలనులను, గతంలో చేపట్టి ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న పనులను కుడా ప్రణాళిక ప్రకారం పూర్తిచేసేలా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. అలాగే ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో అధికారులతో పాటు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పనిచేయాలన్నారు.

జిల్లాలో ఎలాంటి ఎరువుల కొరత లేదని ఖరీఫ్ ప్రారంభంలోనే 12 వేల మెట్రిక్ టన్నులు పంపిణీ చేసామన్నారు. ఇంకనూ సీజన్ అవసరానికి సరిపడా ఇండెంట్ పెట్టడం జరిగిందన్నారు. ఆర్.ఎస్.కే. లు, డీలర్ల వద్ద యూరియా అందుబాటులో ఉంది. విడతల వారీగా పంపిణీ చేయుడం జరుగుతోందన్నారు. జిల్లా

ఆర్%డ%బి సంబంధిత శాఖలలో ప్రభుత్వ ధనాన్ని అక్రమంగా సొంతానికి వాడుకుంటున్నట్లు ఆరోపణలు వచ్చిన అధికారులపై కచ్చితంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వికలాంగ పెన్షన్లలో అనర్హులకు తొలగించే ప్రక్రియలో.. సదరం బోర్డు ద్వారా రీ వెరిఫికేషన్ చేపట్టి నిజంగా అర్హతలు ఉన్న వారికి న్యాయం జరిగేలా చేస్తామన్నారు. నిజంగా అర్హతలు ఉండి నష్టపోతున్నాము అని భావించేవారు.. చాలామంది అప్పీలు వేయడం జరిగిందని.. విచారణ పూర్తి అయ్యేవరకు పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. సర్వసభ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలను.. పరిశీలించి వచ్చే సమావేశం నాటికి అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి వైఎస్సార్ కడప జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు.

అంతకుముందు అజెండా అంశాల వారీగా వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికను సమర్పించగా.. పలువురు సభ్యులు లేవనెత్తిన అంశాలపై అధికారులు సమాధానాలిచ్చారు...లి

చక్రాయపేట మండలంలో వర్షపాతం తక్కువగా ఉందని, కరువు మండలంగా ప్రకటించాలని, ఈ ప్రాంతంలో పంటలకు యూరియా అవసరం.చాలా ఉందని, వెంటనే పంపిణీ చేయాలని.. ఆ మండల జడ్పిటిసి సంభ్యులు కోరారు. కాంట్రాక్టర్లు చేసిన పనులకు బిల్లు అందక నానా అవస్థలు పడుతున్నారని.. ప్రభుత్వం నుండి బిల్లులు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు జెడ్పిటిసీ సభ్యులు సభాధ్యక్షుల దృష్టికి తీసుకువచ్చారు.

జాయింట్ ఎల్.పి.ఎం. రికార్డుల విషయంలో రెవెన్యూ వారి తప్పిదాల వల్ల చాలా మంది రైతు కుటుంబాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను కోల్పోతున్నారని.. ఈ విషయంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కు తెలియజేసారు.

జెడ్పి చైర్మన్ రామ్ గోవింద్ రెడ్డి అలాగే.. ఎకరాకు ప్రభుత్వం అందిస్తున్న 100 కేజీల సబ్సిడీ యూరియా ఏ మాత్రం సరిపోవడం లేదని.. 200 కేజీల యూరియా సరఫరా చేయాలని.. సభా ముఖంగా తెలిపారు.

ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని ఆర్బికే ఫెసిలిటేషన్ సెంటర్ కు ఇప్పటికీ పాత బోర్డుతోనే.. వైఎస్ఆర్ ఆర్బికే ఫెసిలిటేషన్ సెంటర్ అని.. వుండడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ రామ చంద్రారెడ్డి మాట్లాడుతూ.. కడప నగర పరిసరాల్లో కూడా పలు చెరువులు ఉన్నాయని.. కొంతమంది ఆక్రమణ దారులు కబ్జాలకు పాల్పడుతున్నారని, ఊటుకురు చెరువులో ఒక ఆయిల్ మిల్ కూడా నిర్వహణలో ఉందని అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొంతమంది టీచర్లను 20 ఏళ్లుగా డిప్యుటేషన్ పైన డీఈవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారని.. వారిని తరగతులకు వెళ్లేలా చూడాలని కోరారు.

ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడీ లు మాట్లాడుతూ.. రైతు సేవా కేంద్రాల్లో రైతులకు సంతృప్త స్థాయిలో సేవలు అందడం లేదని, క్షేత్ర స్థాయిలో అధికారులు గమనించాలని సభా దృష్టికి తెచ్చారు. అలాగే... అనర్హులైన పెన్షనర్లను లబ్ధిదారుల జాబితా నుండి తొలగించే ప్రక్రియ చేపట్టడంలో.. చాలామంది నిజమైన లబ్ధిదారులు నష్టపోతున్నారని తెలిపారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో రైతులకు వ్యవసాయ సాగు, ఎరువుల యాజమాన్యంపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. అధిక మోతాదులో ఎరువులు వాడటం.. కూడా అనేక అనర్థాలకు దారితీస్తుందని, వ్యవసాయ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే.. సర్వసభ్య సమావేశంలో లేవనెత్తిన సమస్యలను.. తర్వాత జరిగే సర్వసభ్య సమావేశం లోపు.. పరిష్కారం చూపాలని అధికారులకు తెలిపారు.

# ఎన్నికల ప్రక్రియపై రాజకీయ పార్టీల నేతలతో సమావేశంయఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు

మణుగూరు,ఆగస్టు 30 (భారతశక్తి): తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు, గ్రామ పంచాయితీ ఎన్నికలకు సంబంధించి మండలంలోని అన్ని గ్రామపంచాయితీల ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల ప్రచురణపై అభ్యంతరాలను స్వీకరించడానికి శనివారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన నోటిఫికేషన్ నెం.548/ టిజిఎస్ఈసి-పిఆర్/2025 సర్కులర్ నెం.1498/



టిజిఎస్ఈసి-పిఆర్/2024 ప్రకారం మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ముసాయిదా ఓటర్ల జాబితాపై తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారన్నారు. కొన్ని గ్రామాలలో పేర్ల నమోదులో తప్పులు, కొన్ని పేర్లు లేకపోవడం వంటి సమస్యలను వారు ప్రస్తావించారన్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై కూడా కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేశారన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో కొన్ని పోలింగ్ కేంద్రాలు దూరంగా ఉన్నాయని, వాటిని మార్చాలని ప్రతినిధులు కోరారని తెలిపారు. అభ్యంతరాలను రికార్డులో నమోదు చేయడం జరిగిందని ఎంపీడీఓ తెలిపారు. ఈ అభ్యంతరాలను జిల్లా పంచాయితీ అధికారి డిపిఓ కు సమర్పించి పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం, అభ్యంతరాల స్వీకరణకు ఈరోజుతో గడువు ముగిసిందని, తుది జాబితాల ప్రచురణ 02.09.2025న ఉంటుందని పార్టీల నేతలకు తెలియజేశారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు చురుకుగా పాల్గొనడం ద్వారా ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించబడతాయని ఎంపీడీఓ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సమావేశానికి హాజరై, తమ విలువైన సలహాలు, సూచనలు చేసి అభ్యంతరాలను అందించినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన రాజకీయ పార్టీల ప్రతినిధులు, గ్రామ కార్యదర్శులు, పంచాయితీ అధికారులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందించిన మేము సైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్..


మణుగూరు,ఆగస్టు 30 (భారతశక్తి): మండల పరిధిలోని చెరువు ముందు విప్పల సింగారం గ్రామానికి చెందిన బదావత్ గణేశ్ అనారోగ్యంతో మృతి చెందారు. ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న మేము సైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ముందుకు వచ్చారు. శనివారం మృతుడి కుటుంబాన్ని



పరామర్శించి, మనో ధైర్యం కల్పించి రూ.3 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సెక్రటరీ మార్తి శ్రీనివాసరావు, కోశాధికారి రంగా శ్రీనివాసరావు, ట్రస్ట్ సభ్యులు పి. జగన్ మోహన్, చిందుకూరి రామారావు, తమ్మిశెట్టి వాసు, శ్రీనివాస్, సురేష్, గ్రామస్థులు పాల్వంచ రాములు, కళ్యాణ్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ కవి చౌడూరి నరసింహారావు కు సేవ పురస్కారం తో సత్కారం

హైదరాబాద్ న్యూ నాగోలు వాస్తవ్యులైన ప్రముఖ కవి, పత్రికా రచయిత, సంస్కృతాంధ్ర భాషా పండితుడు చౌడూరు నరసింహారావుకు సేవ పురస్కారం తో ఘన సన్మానం జరిగింది. గత శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా నెల్లూరు టౌన్ హాల్లో సేవ తెలుగు భాషా సాహితీ సాంస్కృతిక సంస్థ



ఆధ్వర్యంలో జరిగిన తెలుగు భాషా ఉత్సవాల్లో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి, పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి. గౌరీ శంకర్, సేవ తెలుగు భాషా సాహితీ సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల సుబ్బరాయుడు, రాష్ట్రపతి పురస్కార గ్రహీత, ప్రముఖ సామాజిక వేత్త రఘు సతీష్ కుమార్ ల చేతుల మీదుగా సేవ పురస్కారం తో సత్కరించబడ్డారు. తనను పురస్కారంతో సత్కరించడం పట్ల చౌడూరి సేవ సంస్థ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వెలుగు జిలుగుల తెలుగు భాష అనే కవితను చక్కగా ఆలపించి, సభాసదుల ప్రశంసలను అందుకున్నారు. చౌడూరికి పురస్కారం లభించడం పట్ల నాగోల్ కు చెందిన సాహితీవేత్తలు, ఆయన సన్నిహితులు చౌడూరిని అభినందించారు.

# ధోనీకి బీసీసీఐ స్పెషల్ ఆఫర్.. గంభీర్ అంగీకరిస్తాడా?




ఎంఎస్ ధోనీ భారత్‌కు రెండు ప్రపంచ కప్‌లు, ఛాంపియన్స్ ట్రోఫీ అందించిన సారథి. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిపాడు. ఇప్పటికీ తన మాయాజాలంతో అభిమానులను ఆకట్టుకుంటున్నాడు. 2020లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ధోనీ ప్రస్తుతం ఐపీఎల్‌లోనే ఆడుతోన్న విషయం తెలిసిందే. వచ్చే ఎడిషన్‌లో బరిలోకి దిగుతాడా? లేదా? అనేది ఇంకా తెలియరాలేదు. ఈ క్రమంలో ధోనీకి భారత క్రికెట్ బోర్డు స్పెషల్‌గా ఓ ఆఫర్ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి.

2021 టీ20 ప్రపంచకప్ సమయంలో ధోనీని బీసీసీఐ మెంటార్‌గా నియమించుకుంది. కేవలం ఆ టోర్నీ వరకే సేవలు అందించేలా ఒప్పందం చేసుకుంది. ఆ తర్వాత ధోనీకి ఎలాంటి బాధ్యతలు ఇవ్వలేదు. ఈసారి మాత్రం అలా షార్ట్‌టర్మ్ కాకుండా.. భవిష్యత్తును దృష్టిలోఉంచుకొని అతడి చురుకైన వ్యూహాలను సుదీర్ఘంగా వాడుకోవాలని భావిస్తున్నట్లు బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. అందుకే, మరోసారి మెంటార్‌గా ధోనీని నియమించుకునేందుకు సిద్ధమైనట్లు సమాచారం. మరి మాజీ కెప్టెన్ అందుకు అంగీకరిస్తాడా? లేదా? అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

ప్రధాన కోచ్ ఏమంటాడో?

ప్రస్తుతం టీమ్‌ఇండియా ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ ఉన్నాడు. మెంటార్‌గా ధోనీ విషయంలో అతడు సానుకూలంగా ఉండకపోవచ్చని క్రికెట్ విశ్లేషకుల అంచనా. ధోనీ నాయకత్వంలో గెలిచిన వన్డే, టీ20 ప్రపంచకప్ జట్లలో గంభీర్ కూడా సభ్యుడే. అప్పుడు క్రెడిట్ అంతా సారథిగా ధోనీకి ఇవ్వడం సరికాదంటూ ఆ తర్వాత చాలా సందర్భాల్లో గంభీర్ వ్యాఖ్యానించాడు. జట్టు కలసికట్టుగా ఆడితేనే విజయాలు వరిస్తాయని చెప్పే గంభీర్.. ధోనీ వంటి దిగ్గజ క్రికెటర్‌ను తనకంటే కాస్త పైపదవిలో ఉంచేందుకు ఇష్టపడతాడా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఇటీవల వీరిద్దరూ కలిసి ఓ కార్యక్రమంలో ఉన్న వీడియోలు వైరల్‌గా మారాయి. అందులో ఇద్దరూ సరదాగానే సంభాషించుకోవడం గమనార్హం.


# ఆకిబ్ నబీ 'హ్యాట్రిక్ ం 1'.. 47 ఏళ్ల నాటి కపిల్ రికార్డు గల్లంతు



జమ్మూకశ్మీర్‌కు చెందిన ఓ యువ బౌలర్ చరిత్ర సృష్టించాడు. దులీప్ ట్రోఫీలో తొలిసారి వరుసగా నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఇందులో హ్యాట్రిక్ కూడా ఉండటం విశేషం. ఇలా దులీప్ ట్రోఫీలో హ్యాట్రిక్ తీసిన మూడో బౌలర్ నబీ. అంతకుముందు కపిల్ దేవ్ (1978), సాయిరాజ్ బహుతులే (వెస్ట్ జోన్, 2001) ఈ ఘనత సాధించారు. నార్త్ జోన్ తరఫున 47 ఏళ్ల కిందట కపిల్ రికార్డును ఇప్పుడు నబీ తుడిచిపెట్టాడు. ఈస్ట్ జోన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో నబీ ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. కేవలం 10.1 ఓవర్లలో 28 పరుగులు మాత్రమే ఇచ్చిన నబీ 5 వికెట్లు పడగొట్టాడు. అతడి దెబ్బకు ఈస్ట్‌జోన్ తొలి ఇన్నింగ్స్‌లో 230 పరుగులకే కుప్పకూలింది. అంతకుముందు నార్త్ జోన్ మొదటి ఇన్నింగ్స్‌లో 405 పరుగులు చేసింది.

ఓవైపు అర్ష్‌దీప్, హర్షిత్ రాణా వంటి అంతర్జాతీయ బౌలర్లు తన జట్టులో ఉన్నా సరే ప్రత్యర్థిపై నబీ ప్రభావం చూపించడం గమనార్హం. నబీపై అర్ష్‌దీప్ ప్రశంసల వర్షం కురిపించాడు. అయితే తన లక్ష్యం భారత జట్టు జెర్సీని ధరించడమేనని నబీ స్పష్టంచేశాడు. "మేం టీ బ్రేక్‌కు వెళ్లినప్పుడు మా కోచ్ ఒకటే చెప్పాడు. పిచ్ చాలా ఫ్లాట్‌గా ఉంది. ఇంకాస్త దూకుడుగా బౌలింగ్ చేయమన్నాడు. మేం అదే చేశాం. ఇలాంటి ఘనత సాధించడం ఆనందంగా ఉంది. చాలా అరుదుగా మాత్రమే జరుగుతుంటుంది. నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు తీయడం బాగుంది. అంతకంటే మాకు ఫస్ట్ ఇన్నింగ్స్ ఆధిక్యం రావడం మరింత సంతోషాన్నిస్తుంది. బౌలర్‌గా అదే మాకు ముఖ్యం. గత ఏడాది రంజీ మ్యాచ్‌లో రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, శివమ్ దూబె, శార్దూల్ ఠాకూర్, శ్రేయస్ అయ్యర్‌పై ఆడా. అందులో రోహిత్ మినహా మిగతావారిని ఔట్ చేశా. ఎప్పటికైనా నేనూ భారత జెర్సీ ధరించాలనేదే నా కల. టీమ్‌ఇండియాకు ప్రాతినిధ్యం వహించడం కంటే మరేదీ ముఖ్యం కాదు" అని నబీ వెల్లడించాడు.

# రాజస్థాన్ రాయల్స్ ప్రధాన కోచ్ పదవికి రాహుల్ ద్రవిడ్ గుడ్‌బై



భారత మాజీ క్రికెటర్, మాజీ ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ ( కీలక నిర్ణయం తీసుకున్నాడు. రాజస్థాన్ రాయల్స్ ప్రధాన కోచ్ పదవి నుంచి వైదొలిగాడు. ఈ మేరకు ఫ్రాంఛైజీ తన అధికారిక సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది. ఆర్‌ఆర్‌కు ( సేవలు అందించినందుకు ధన్యవాదాలు చెప్పింది. గత ఐపీఎల్ సీజన్ ముందు వరకు భారత కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తించిన ద్రవిడ్.. తర్వాత ఆర్‌ఆర్‌కు వచ్చాడు. అయితే, కాలికి గాయం కావడంతో కట్టుతోనే జట్టు వెంట ప్రయాణించిన వీడియోలు అప్పుడు వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఎందుకు కోచ్ బాధ్యతలు వదిలేశాడనేది తెలియలేదు.

"ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందే రాహుల్ ద్రవిడ్ తన పదవి నుంచి వైదొలిగారు. రాజస్థాన్‌తో చాలా కాలంపాటు ప్రయాణించారు. ఆటగాళ్లపై ఆయన ప్రభావం చాలా ఉంది. ఫ్రాంఛైజీలో అద్భుతమైన సంప్రదాయం నెలకొల్పడంలో కీలక పాత్ర పోషించారు. ఫ్రాంఛైజీలో మరింత ఉన్నతమైన స్థానం ఇస్తామని ఆఫర్ చేసినా వద్దని తిరస్కరించారు. రాజస్థాన్ రాయల్స్ ఆటగాళ్లు, అభిమానుల నుంచి ద్రవిడ్‌కు (ధన్యవాదాలు చెబుతున్నాం" అని ఆర్‌ఆర్ పోస్టు చేసింది.

2024లో టీమ్‌ఇండియా టీ20 ప్రపంచకప్ సాధించిన సమయంలోనే రాహుల్ ద్రవిడ్ భారత్ కోచ్‌గా తన పదవీకాలం పూర్తిచేసుకున్న సంగతి తెలిసిందే. ఆ తర్వాత అదే ఏడాది రాజస్థాన్ రాయల్స్‌కు హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. ఈ ఫ్రాంఛైజీతో అతడికి మంచి అనుబంధం ఉంది. గతంలో ఆ జట్టుకు కెప్టెన్‌గానూ వ్యవహరించాడు. ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత కొంతకాలం ఆర్‌ఆర్‌కు మెంటార్‌గా పనిచేశాడు.



# కొట్టుకొనేంత వరకూ వెళ్లారు.. డీపీఎల్ ఎలిమినేటర్‌లో ఘర్షణ

సాధారణంగా అంతర్జాతీయ క్రికెట్‌లో ఆటగాళ్లు దూకుడుగా ఉంటారు. దేశం కోసం ప్రాతినిధ్యం వహించేటప్పుడు ఆ మాత్రం ఉండటం సహజమే. ఇక లీగ్‌ల విషయానికొస్తే.. ఇక్కడంతా కమర్షియల్. విజయం కోసం చూస్తారే కానీ ఘర్షణకు దిగడం చాలా తక్కువ. కానీ, దేశవాళీ క్రికెట్‌లో ఇటీవల ఆటగాళ్లు ఒకరిపై మరొకరు దూసుకుపోయేంత పరిస్థితులు ఉత్పన్నం కావడం ఆందోళనకు గురిచేసే అంశమే. తాజాగా దిల్లీ ప్రీమియర్ లీగ్‌లోనూ ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. ఒక దశలో ప్లేయర్లు కొట్టుకొనేవరకూ వెళ్లారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

డీపీఎల్ 2025 నాకౌట్ స్టేజ్‌కు చేరుకుంది. సౌత్ దిల్లీ సూపర్ స్టార్స్, వెస్ట్ దిల్లీ లయన్స్ జట్ల మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ జరిగింది. తొలుత సౌత్ దిల్లీ బ్యాటింగ్‌కు దిగింది. 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన వెస్ట్ దిల్లీకి ఆరంభంలోనే షాక్ తగిలింది. స్వల్ప వ్యవధిలోనే రెండు వికెట్లు కోల్పోయింది. అయితే, ఓపెనర్ క్రిష్ యాదవ్ (31), మయాంక్ గుసైన్ (15నా)తో కలిసి నితీశ్ (134నా: 55 బంతుల్లో 8 ఫోర్లు, 15 సిక్స్‌లు)తో తన జట్టును గెలిపించాడు. వెస్ట్ దిల్లీ 17.1 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి 202 పరుగులు చేసి విజయం సాధించింది. క్రిష్ - నితీశ్ కలిసి మూడో వికెట్‌కు 98 పరుగులు జోడించి ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు.

ఇక్కడే మొదలు..

నితీశ్ - క్రిష్ జోడీ మరింత ప్రమాదకరంగా మారుతున్న వేళ సౌత్ దిల్లీ బౌలర్ భార్తి ఇన్నింగ్స్ 11వ ఓవర్ తొలి బంతిని ఊరించేలా విసిరాడు. క్రిష్ యాదవ్ భారీ సిక్స్ కొట్టేందుకు ప్రయత్నించి బౌండరీ లైన్ వద్ద అన్‌మోల్ శర్మ చేతికి చిక్కాడు. అప్పుడే బౌలర్ - బ్యాటర్ మధ్య మాటల యుద్ధం మొదలైంది. ఒకరినొకరు నెట్టుకోవడంతో పరిస్థితి ఉద్విగ్నంగా మారింది. వారిని సహచరులు విడదీశారు. కీలక వికెట్ దక్కడంతో సౌత్ దిల్లీ ప్లేయర్లు సంబరాలు చేసుకున్నారు. డగౌట్‌కు వెళ్లే క్రమంలో క్రిష్ యాదవ్ ఏవో వ్యాఖ్యలు చేయడంతో మళ్లీ వాతావరణం వేడెక్కింది. సౌత్ దిల్లీ ఆటగాడు సుమిత్ మాథూర్ అసహనం వ్యక్తంచేస్తూ క్రిష్ వైపు దూసుకొచ్చాడు. అక్కడే ఉన్న నితీశ్ రాణా కలుగజేసుకొని సుమిత్ భుజంపై చేయి వేసి పక్కకు తీసుకెళ్లాడు. వెంటనే క్రిష్‌ను పెవిలియన్‌కు వెళ్లిపోవాలని మహిళా అంపైర్ సూచించారు. అంతకుముందు దిగ్వేశ్ రాఠీ, నితీశ్ రాణా కూడా కాస్త కవ్వింపులకు దిగారు. కానీ, క్రిష్ - సుమిత్ తీరు మాత్రం నెట్టింట వైరల్‌గా మారింది. దేశవాళీలో ఇలాంటి లీగ్‌లు నిర్వహించేది కొట్టుకోవడానికి కాదని.. టాలెంట్‌ను బయటకు ప్రదర్శించేందుకేనని ఫ్యాన్స్ నుంచి కామెంట్లు వస్తున్నాయి.

# కొట్టుకొనేంత వరకూ వెళ్లారు.. డీపీఎల్ ఎలిమినేటర్‌లో ఘర్షణ

సాధారణంగా అంతర్జాతీయ క్రికెట్‌లో ఆటగాళ్లు దూకుడుగా ఉంటారు. దేశం కోసం ప్రాతినిధ్యం వహించేటప్పుడు ఆ మాత్రం ఉండటం సహజమే. ఇక లీగ్‌ల విషయానికొస్తే.. ఇక్కడంతా కమర్షియల్. విజయం కోసం చూస్తారే కానీ ఘర్షణకు దిగడం చాలా తక్కువ. కానీ, దేశవాళీ క్రికెట్‌లో ఇటీవల ఆటగాళ్లు ఒకరిపై మరొకరు దూసుకుపోయేంత పరిస్థితులు ఉత్పన్నం కావడం ఆందోళనకు గురిచేసే అంశమే. తాజాగా దిల్లీ ప్రీమియర్ లీగ్‌లోనూ ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. ఒక దశలో ప్లేయర్లు కొట్టుకొనేవరకూ వెళ్లారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

డీపీఎల్ 2025 నాకౌట్ స్టేజ్‌కు చేరుకుంది. సౌత్ దిల్లీ సూపర్ స్టార్స్, వెస్ట్ దిల్లీ లయన్స్ జట్ల మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ జరిగింది. తొలుత సౌత్ దిల్లీ బ్యాటింగ్‌కు దిగింది. 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన వెస్ట్ దిల్లీకి ఆరంభంలోనే షాక్ తగిలింది. స్వల్ప వ్యవధిలోనే రెండు వికెట్లు కోల్పోయింది. అయితే, ఓపెనర్ క్రిష్ యాదవ్ (31), మయాంక్ గుసైన్ (15నా)తో కలిసి నితీశ్ (134నా: 55 బంతుల్లో 8 ఫోర్లు, 15 సిక్స్‌లు)తో తన జట్టును గెలిపించాడు. వెస్ట్ దిల్లీ 17.1 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి 202 పరుగులు చేసి విజయం సాధించింది. క్రిష్ - నితీశ్ కలిసి మూడో వికెట్‌కు 98 పరుగులు జోడించి ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు.

ఇక్కడే మొదలు..

నితీశ్ - క్రిష్ జోడీ మరింత ప్రమాదకరంగా మారుతున్న వేళ సౌత్ దిల్లీ బౌలర్ భార్తి ఇన్నింగ్స్ 11వ ఓవర్ తొలి బంతిని ఊరించేలా విసిరాడు. క్రిష్ యాదవ్ భారీ సిక్స్ కొట్టేందుకు ప్రయత్నించి బౌండరీ లైన్ వద్ద అన్‌మోల్ శర్మ చేతికి చిక్కాడు. అప్పుడే బౌలర్ - బ్యాటర్ మధ్య మాటల యుద్ధం మొదలైంది. ఒకరినొకరు నెట్టుకోవడంతో పరిస్థితి ఉద్విగ్నంగా మారింది. వారిని సహచరులు విడదీశారు. కీలక వికెట్ దక్కడంతో సౌత్ దిల్లీ ప్లేయర్లు సంబరాలు చేసుకున్నారు. డగౌట్‌కు వెళ్లే క్రమంలో క్రిష్ యాదవ్ ఏవో వ్యాఖ్యలు చేయడంతో మళ్లీ వాతావరణం వేడెక్కింది. సౌత్ దిల్లీ ఆటగాడు సుమిత్ మాథూర్ అసహనం వ్యక్తంచేస్తూ క్రిష్ వైపు దూసుకొచ్చాడు. అక్కడే ఉన్న నితీశ్ రాణా కలుగజేసుకొని సుమిత్ భుజంపై చేయి వేసి పక్కకు తీసుకెళ్లాడు. వెంటనే క్రిష్‌ను



పెవిలియన్‌కు వెళ్లిపోవాలని మహిళా అంపైర్ సూచించారు. అంతకుముందు దిగ్వేశ్ రాఠీ, నితీశ్ రాణా కూడా కాస్త కవ్వింపులకు దిగారు. కానీ, క్రిష్ - సుమిత్ తీరు మాత్రం నెట్టింట వైరల్‌గా మారింది. దేశవాళీలో ఇలాంటి లీగ్‌లు నిర్వహించేది కొట్టుకోవడానికి కాదని.. టాలెంట్‌ను బయటకు ప్రదర్శించేందుకేనని ఫ్యాన్స్ నుంచి కామెంట్లు వస్తున్నాయి.

# 1,600 కిలోమీటర్లు ప్రయాణించి విధి నిర్వహణ: స్టార్‌బక్స్ సీఈవో కోసం ఏర్పాట్లు

మనం ఉద్యోగాల కోసం నిత్యం పొరుగు ఊళ్లకు వెళ్లేవారిని చూస్తుంటాం.. ఏ వంద కిలోమీటర్లో అయితే రోజువారీ రాకపోకలు చేస్తారు. అంతకుమించితే చాలామంది ఆయా ఊళ్లలోనే ఉండేందుకు ఇష్టపడతారు. కానీ, అమెరికా కాఫీ దిగ్గజం స్టార్‌బక్స్ నూతన సీఈవో బ్రియాన్ నికోల్ మాత్రం తన ఇంటి నుంచి 1,600 కిలోమీటర్ల దూరంలోని కార్పొరేట్ ఆఫీస్‌కు రాకపోకలు సాగించాలని నిర్ణయించుకొన్నారు. ఇందుకోసం కార్పొరేట్ జెట్ కూడా సిద్ధమైనట్లు అధికారిక లేఖ తెలియజేస్తోంది.




ప్రస్తుతం నికోల్ కాలిఫోర్నియాలోని ఇంట్లో ఉంటున్నారు. ఇక స్టార్‌బక్స్ ప్రధాన కార్యాలయం సియాటెల్‌లో ఉంది. దీంతో అతడికి ప్రత్యేక విమానం సిద్ధమైంది. కంపెనీ హైబ్రీడ్ వర్క్ పాలసీ ప్రకారం వారంలో కనీసం మూడు రోజులు సియాటెల్ నుంచి ఆయన పని చేయనున్నారు.

స్టార్‌బక్స్ సీఈవోగా ఆయన నియామకం ఇటీవలే ఖాయమైంది. ఏటా 1.6 మిలియన్ డాలర్లు ఆయనకు వార్షిక వేతనం రూపంలో ఇవ్వడంతోపాటు నగదు బోనస్‌గా 3.6 మిలియన్ డాలర్ల నుంచి 7.2 మిలియన్ డాలర్లు అందుకొనే అవకాశం ఉంది. ఇవేకాక వార్షిక అవార్డ్ కింద 23 మిలియన్ డాలర్ల విలువైన వాటాలు, ఆయన ప్రయాణానికి జెట్ కూడా ఇవ్వనున్నారు. ఇలాంటి ప్రయాణ ఒప్పందం గతంలో ఆయన 2018లో చిపోటిల్ సంస్థతో కూడా చేసుకొన్నారు.

స్టార్‌బక్స్ సియాటెల్ సెంటర్లోనే నికోల్ ప్రధాన కార్యాలయం ఉంటుంది. ఆయన కంపెనీ భాగస్వాముల కార్యాలయాలను విజిట్ చేయడం, స్టోర్లలో కస్టమర్లతో మాట్లాడటం, రోస్టింగ్ ఫెసిలిటీలను తనిఖీ చేయడం, ప్రపంచంలోని వివిధ బ్రాంచిలను సందర్శించడం ఆయన ప్రధాన విధుల్లో భాగం.

# సెట్‌టాప్- బాక్స్ అవసరం లేదిక.. స్మార్ట్‌టీవీల్లోనే జియోటీవీం సేవలు

ప్రముఖ టెలికాం సంస్థ రిలయన్స్ జియో (తన జియో టీవీం ( సేవలను





విస్తృతం చేసింది. ఇప్పటివరకు జియో ఫైబర్, జియో ఎయిర్‌ఫైబర్ కనెక్షన్లు తీసుకున్న వినియోగదారులకు సెట్-టాప్ బాక్స్‌లో ఈ యాప్ అందుబాటులో ఉండేది. ఇకపై ఆండ్రాయిడ్, యాపిల్, అమెజాన్ ఫైర్ ఓన్‌లోనూ జియో టీవీం సేవలు అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంతో సబ్‌స్క్రైబర్లు సింగిల్ లాగిన్‌తో 800 డిజిటల్ ఛానెళ్లను వీక్షించొచ్చని జియో ఓ ప్రకటనలో తెలిపింది.

దాదాపు అన్ని స్మార్ట్‌టీవీ ప్లాట్‌ఫామ్స్‌లోనూ జియో టీవీం సేవలు లభిస్తాయని జియో తెలిపింది. తద్వారా న్యూస్ ఎంటర్‌టైన్‌మెంట్, స్పోర్ట్స్, మ్యూజిక్ విభాగాలకు చెందిన ఛానెళ్లను వీక్షించొచ్చని పేర్కొంది. జియో సినిమా ప్రీమియం, డిస్నీం హాట్‌స్టార్, సోనీలివ్, జీ5 వంటి ఓటీటీ యాప్స్‌ను కూడా వినియోగించొచ్చని తెలిపింది. ఇందుకోసం ఆండ్రాయిడ్ టీవీల్లో గూగుల్ ప్లే స్టోర్ నుంచి జియో టీవీం యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. జియో ఫైబర్, జియో ఎయిర్ ఫైబర్ సబ్‌స్క్రైబర్లు ఈ యాప్ ద్వారా కంటెంట్‌ను వీక్షించొచ్చు.

జియో ఎయిర్‌ఫైబర్ వినియోగదారులకు అన్ని ప్లాన్లపైనా, జియో ఫైబర్ పోస్ట్‌పెయిడ్ అయితే రూ.599, రూ.899 ఆ పై ప్లాన్లు తీసుకున్న వారు ఈ యాప్‌లో లాగిన్ అవ్వొచ్చు. జియో ఫైబర్ ప్రీపెయిడ్ యూజర్లు అయితే రూ.999 లేదా అంతకంటే ఆపై ప్లాన్లు కలిగి ఉండాలి. ఎల్‌జీ ఓఎస్ ఆధారిత టీవీలకు త్వరలో ఈ యాప్ సపోర్ట్ అందిస్తామని జియో తెలిపింది. శాంసంగ్ స్మార్ట్‌టీవీ యూజర్లు ఈ యాప్‌ను వినియోగించలేరు. అలాంటి వారు సెట్-టాప్ బాక్స్‌ను కొనుగోలు చేయాల్సి ఉంటుంది.

# ఒకే ట్రిప్‌లో అయోధ్య, వారణాసి దర్శనం.. ఐఆర్‌సీటీసీ ప్యాకేజీ వివరాలివే..

పుణ్యక్షేత్రాలు దర్శించుకోవాలనుకొనే యాత్రికులకు, ప్రకృతి అందాలు చుట్టిరావాలనుకొనే ప్రయాణికుల కోసం ఇండియన్ రైల్వే అండ్ టూరిజం కార్పొరేషన్ అనేక టూరిజం ప్యాకేజీలను తీసుకొస్తూ ఉంటుంది. తాజాగా అయోధ్య, వారణాసి పుణ్యక్షేత్రాల దర్శనం కోసం గంగా సరయూ దర్శన్ పేరిట కొత్త టూర్ ప్యాకేజీని ప్రకటించింది. కాజీపేట, మంచిర్యాల, పెద్దపల్లి, రామగుండం, సికింద్రాబాద్, సిర్పూర్ కాగజ్ నగర్ రైల్వేస్టేషన్లలో టూరిస్టులు రైలు ఎక్కొచ్చు. యాత్ర ముగించుకున్నాక సికింద్రాబాద్‌లో దిగాల్సి ఉంటుంది. ఈ ట్రిప్ మొత్తం ఐదు రాత్రులు, ఆరు పగళ్లు కొనసాగుతుంది. ప్రతి ఆదివారం ఈ ట్రైన్ అందుబాటులో ఉ ంటుంది. సెప్టెంబర్ 22 నుంచి వివిధ తేదీల్లో ప్రయాణానికి టికెట్లు అందుబాటులో ఉన్నాయి.



ప్రయాణం కొనసాగుతుందిలా..

మొదటి రోజు ఉదయం 9:25 గంటలకు సికింద్రాబాద్ (దానాపూర్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ నం: 12791) నుంచి యాత్ర ప్రారంభమవుతుంది. ఆ రాత్రంతా ప్రయాణం ఉంటుంది. రెండో రోజు వారణాసి చేరుకుంటారు. ముందుగా బుక్ చేసిన హొటల్‌కు చేరుకుంటారు. ఆ సాయంత్రం కాశీ విశ్వనాథుని పుణ్యక్షేత్రం, గంగ హారతి చూస్తారు. ఆ రాత్రి అక్కడే బస ఉంటుంది.

మూడో రోజు ఉదయం అల్పాహారం తీసుకున్నాక వారణాసిలో ప్రసిద్ధ ఆలయాలను (కాశీ విశ్వనాథ ఆలయం, కాలభైరవ్ మందిర్ ) సందర్శించుకోవచ్చు. సాయంత్రం షాపింగ్ ఉంటుంది. రాత్రి బస అక్కడే. నాలుగో రోజు టిఫిన్ తిన్నాక అయోధ్య చేరుకుంటారు. అక్కడ హొటల్‌లో కాసేపు సేదతీరాక అయోధ్య ఆలయం, హనుమంతుని దర్శనం, దశరథ్ మహల్‌ను చుట్టివస్తారు. ఇ

# ఐకూ నుంచి రెండు కొత్త ఫోన్లు.. 42 గంటల బ్యాటరీ లైఫ్‌తో ఇయర్‌బడ్స్

చైనాకు చెందిన మొబైల్ తయారీ సంస్థ ఐకూ ) రెండు కొత్త స్మార్ట్‌ఫోన్లను భారత మార్కెట్లో లాంచ్ చేసింది. ఆకర్షణీయమైన లుక్‌తో ఐకూ జెడ్9ఎం జెడ్9ఎస్ ప్రో పేరిట వీటిని ఆవిష్కరించింది. ఆండ్రాయిడ్ 14తో పనిచేసే ఈ మొబైల్స్ 64 రేటింగ్ కలిగి ఉన్నాయి. వీటి ధర, ఫీచర్ల వివరాలపై ఓ లుక్కేయండి.




ఈ కొత్త స్మార్ట్‌ఫోన్ 6.77 అంగుళాల ఫుల్ హెచ్‌డీం అమోలెడ్ డిస్‌ప్లేతో వస్తోంది. ఆండ్రాయిడ్ 14 ఆధారిత ఫన్‌టచ్ ఓఎస్14తో తీసుకొచ్చిన ఈ మొబైల్‌లో 120%ఎ్ట% రిఫ్రెష్ రేటు ఉంది. ఇందులో మీడియాటెక్ డైమెన్సిటీ 7300 ప్రాసెసర్ అమర్చారు. వెనుక వైపు 50 ఎంపీ కెమెరా, 2ఎంపీ డెప్త్ సెన్సర్.. అమర్చారు. ముందువైపు 16 ఎంపీ కెమెరా ఇచ్చారు. 5,500 బ్యాటరీ 44%ఔ% ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది.

ఒకే ట్రిప్‌లో అయోధ్య, వారణాసి దర్శనం.. ఐఆర్‌సీటీసీ ప్యాకేజీ వివరాలివే..

వేరియంట్ ధర రూ.19,999గా కంపెనీ నిర్ణయించింది. 8జీబీం256జీబీ వేరియంట్ ధర రూ.21,999గా, 12జీబీం256జీబీ వేరియంట్ ధర రూ.23,999గా ఐకూ పేర్కొంది. ఓనిక్స్ గ్రీన్, టైటానియం మ్యాట్ రంగుల్లో లభిస్తుంది. ఆగస్టు 29 నుంచి వీటి విక్రయాలు ప్రారంభమవుతాయి. హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్/డెబిట్ కార్డ్ ద్వారా కొనుగోలు చేస్తే ప్రారంభ ఆఫర్ కింద రూ.2,000 డిస్కౌంట్ పొందొచ్చు. 6 నెలల పాటు నో- కాస్ట్ ఈఎంఐ సదుపాయం ఉంది.

ఐకూ జెడ్9ఎస్ ప్రో

ఐకూ జెడ్9 ఎస్‌లో ఉన్న డిస్‌ప్లే, ఆండ్రాయిడ్ ఫీచర్లే ఐకూ జెడ్9ఎస్ ప్రోలోనూ ఉన్నాయి. ప్రో మోడల్‌లో స్నాప్‌డ్రాగన్ 7 జనరేషన్ 3 ప్రాసెసర్ అమర్చారు. వెనుక వైపు 50 ఎంపీ సోనీ %×వీశ%882 సెన్సర్, 8 ఎంపీ అల్ట్రా వైల్డ్ కెమెరా ముందువైపు 16 ఎంపీ సెల్ఫీ కెమెరా ఇచ్చారు. 5,500% బ్యాటరీ 80%ఔ% ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. ఈ మొబైల్ కూడా రెండు వేరియంట్లలో లభిస్తుంది. 8జీబీం128జీబీ వేరియంట్ ధర రూ.24,999 కాగా, 8జీబీం256జీబీ వేరియంట్ ధర రూ.26,999గా కంపెనీ ప్రకటించింది. 12జీబీం256జీబీ వేరియంట్ ధర రూ.28,999గా ఐకూ పేర్కొంది. లక్సీ మార్బల్, ఫ్లామ్‌బాయంట్ ఆరెంజ్ రంగుల్లో లభిస్తుంది. ఆగస్టు 23 నుంచి వీటి విక్రయాలు ప్రారంభమవుతాయి. హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్/డెబిట్ కార్డ్ ద్వారా కొనుగోలు చేసే వారికి ప్రారంభ ఆఫర్ కింద రూ.3,000 డిస్కౌంట్ పొందొచ్చు. 6 నెలల పాటు నో- కాస్ట్ ఈఎంఐ సదుపాయం ఉ ంది.




42గంటల బ్యాటరీ లైఫ్‌తో ఇయర్‌బడ్స్

స్మార్‌ఫోన్లతో పాటు ఐకూ తన మొదటి ఇయర్‌బడ్స్‌ను విడుదల చేసింది. కొత్త ట్రూ వైర్‌లెస్ ఇయర్ బడ్స్‌ను (%ుఔూ వఝతీఎబఎం%) యాక్టివ్ నాయిస్ క్యాన్సిలేషన్ తో తీసుకొచ్చింది. ఇవి 30%ఎఎ% వరకు నాయిస్ క్యాన్సిలేషన్‌ను సపోర్ట్ చేస్తుంది. సింగిల్ ఛార్జ్‌తో 42గంటల వరకు బ్యాటరీ లైఫ్, 10నిమిషాల ఛార్జింగ్‌తో మూడు గంటల పాటు ప్లే బ్యాక్ టైమ్ వస్తుంది. బ్లూటూత్ 5.3, గూగుల్ ఫాస్ట్ పెయిర్, హ్యాండ్ ఫ్రీ అసిస్టెంట్ కంట్రోల్ వంటి వాటికి సపోర్ట్ చేస్తుంది. దీని ధర రూ.1,899గా కంపెనీ నిర్ణయించింది. ఆగస్టు 23 నుంచి వీటి విక్రయాలు ప్రారంభమవుతాయి.

# కొత్త తరానికి స్టార్ బజార్ బాధ్యతలు.. ఇంతకీ ఎవరీ నెవిల్లే టాటా?




టాటా గ్రూప్‌లో ( కొత్తతరం మొదలైంది. యువ రక్తానికి బాధ్యతల అప్పగింత ప్రారంభమైంది. గ్రూప్ కంపెనీల్లో ఒకటైన స్టార్ బాధ్యతలను 32 ఏళ్ల నెవిల్లే టాటా ) చేపడుతుండడమే ఇందుకు సంకేతం. ఇంతకీ ఎవరీ నెవిల్లే టాటా? రతన్ టాటాకు ఏమవుతారు?

టాటా గ్రూప్, బ్రిటిష్ రిటైలర్ టెస్కో ఏర్పాటుచేసిన జాయింట్ వెంచర్ ట్రెంట్ లిమిటెడ్. స్టార్ మార్కెట్‌తో పాటు వెస్ట్ సైడ్, జుడియో, జరా వ్యాపారాలు నిర్వహిస్తోంది. దీనికి టాటా సన్స్ చైర్మన్ రతన్ టాటా సవతి సోదరుడు నోయల్ టాటా ఛైర్మన్‌గా ఉన్నారు. ఆయన కుమారుడే ఈ నెవిల్లే టాటా. ట్రెంట్ హైపర్ మార్కెట్ బోర్డులో సభ్యుడిగా ఉన్న నెవిల్లే.. ఎగ్జిక్యూటివ్ బాధ్యతలు చేపట్టడంలో భాగంగా నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా వైదొలిగినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

లండన్‌లోని బేయెస్ బిజినెస్ స్కూల్‌లో విద్యాభ్యాసం చేసిన నెవిల్లే.. 2016 నుంచి ట్రెట్ లిమిటెడ్ బాధ్యతలు చూస్తున్నారు. తొలుత ఫుడ్, బేవరేజెస్ వ్యాపారంలో నిమగ్నమయ్యారు. తర్వాత దుస్తుల వ్యాపారమైన జుడియో నిర్వహణ కార్యకలాపాలు చూశారు. తర్వాత కొన్నాళ్ల పాటు విదేశాల్లో చదువుకున్నారు. తాజాగా స్టార్ మార్కెట్ వ్యాపార బాధ్యతలను అందుకున్న ఆయనకు కొంతకాలం పాటు తండ్రి నోయల్ టాటా మార్గదర్శనం చేస్తారని, త్వరలో సీఈఓ లేదా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టనున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి.

నెవిల్లే టాటా మాత్రమే కాదు.. నోయల్ టాటా కుమార్తెలు కూడా టాటా గ్రూప్ సంస్థల్లో యాక్టివ్‌గా ఉన్నారు. టాటా గ్రూప్‌నకు చెందిన ఇండియన్ హొటల్స్ విభాగానికి లేహ్ టాటా (39) బాధ్యతలు వహిస్తున్నారు. టాటా డిజిటల్ బాధ్యతలు మాయా టాటా చూస్తున్నారు. ఈ ముగ్గురూ టాటా గ్రూపునకు చెందిన వివిధ ట్రస్టులకు ట్రస్టీలుగా వ్యవహరిస్తున్నారు.

# వెంకన్నపై భారం వేసి బుల్లెట్‌లా దూసుకెళతా: సీఎం చంద్రబాబు

**అమరావతి (భారత శక్తి) ఆగస్టు 30:** పవిత్రమైన సంకల్పంతో ఏ పని మొదలుపెట్టినా విజయం తథ్యమని, ఆ తిరుమల వెంకన్నపై పూర్తి భారం వేసి రాష్ట్రాభివృద్ధి కోసం బుల్లెట్‌లా ముందుకు దూసుకెళతానని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. కరవుతో అల్లాడే రాయలసీమను రతనాల సీమగా మార్చే పూర్తి బాధ్యత తనదేనని ఆయన ఉద్ఘాటించారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలోని పరమసముద్రం వద్దకు కృష్ణా జలాలు చేరుకున్న చారిత్రక సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముందు ఆయన కృష్ణా నదికి జలహారతి ఇచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సభలో చంద్రబాబు మాట్లాడుతూ, "ఈ జలాలతో కుప్పానికి రెండేళ్ల ముందే కృష్ణా పుష్కరాలు వచ్చాయి. ఒకప్పుడు కరవు వస్తే పశువుల దాహం తీర్చడానికి రైళ్లలో నీళ్లు తెప్పించుకున్న దుస్థితి నుంచి, ఇవాళ 738 కిలోమీటర్ల దూరం నుంచి కృష్ణా జలాలను ఇక్కడికి తీసుకురాగలిగాం. ఇది తెలుగుదేశం ప్రభుత్వ ఘనత. మల్యాల నుంచి 27 లిఫ్ట్ ఇరిగేషన్ల ద్వారా నీటిని తరలించి అసాధ్యాన్ని సుసాధ్యం చేశాం. పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లోని 110 చెరువులను నింపే అవకాశం ఇప్పుడు కలిగింది" అని వివరించారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించగలిగితే తన జన్మ సార్థకమవుతుందని ఆయన భావోద్వేగంగా అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "2014 19 మధ్య కాలంలో రాయలసీమ ప్రాజెక్టుల కోసం మేము రూ.12,500 కోట్లు ఖర్చు చేస్తే, వైసీపీ ఐదేళ్ల పాలనలో కేవలం రూ.2 వేల కోట్లతో సరిపెట్టింది. వాళ్లు అసత్యాలు చెప్పడంలో దిట్టలు. గేట్లతో సెట్టింగ్‌లు చేసి నీళ్లు తెచ్చినట్లు నాటకాలడటం తప్ప చేసిందేమీ లేదు. మేము కష్టపడి నీళ్లు తీసుకొస్తే ఇప్పుడు జీర్ణించుకోలేకపోతున్నారు" అని మండిపడ్డారు. మంచి పనులను అడ్డుకోవడమే పనిగా పెట్టుకున్న వైసీపీ ఒక విషవృక్షంగా మారిందని, దమ్ముంటే అభివృద్ధి, సంక్షేమంలో పోటీ పడాలని సవాల్ విసిరారు. భవిష్యత్ ప్రణాళికలను వివరిస్తూ, హంద్రీనీవా ఫేజ్ 1, ఫేజ్ 2 ప్రాజెక్టుల ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందించడంతో పాటు పరిశ్రమలకు కూడా నీళ్లు ఇస్తామని తెలిపారు. "ఇప్పుడు కుప్పానికి నీళ్లు వచ్చాయి. రాబోయే ఏడాది కాలంలోగా హంద్రీనీవా ద్వారా చిత్తూరుకు కూడా నీళ్లు ఇచ్చే బాధ్యత నేను తీసుకుంటున్నాను" అని హామీ ఇచ్చారు. పోలవరంబనకచర్ల అనుసంధానం పూర్తి చేసి, వంశధార నుంచి పెన్నా నది వరకు నదులను అనుసంధానిస్తే రాష్ట్రంలో కరవు అనే మాటే వినిపించదని స్పష్టం చేశారు. నీళ్లు లేని పరిస్థితి వస్తేనే నీటి విలువ తెలుస్తుందని, భూమిని కూడా ఒక జలాశయంగా మార్చడం ఎంతో ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. నదుల అనుసంధానం ప్రయోజనాలను తెలంగాణ నేతలు కూడా గ్రహించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు

**హైదరాబాద్ (భారత శక్తి) ఆగస్టు 30:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై తెలంగాణ మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. పంచాయతీల్లో రిజర్వేషన్‌పై గత ప్రభుత్వం విధించిన పరిమితిని ఎత్తివేస్తూ జీవో జారీ చేయాలని నిర్ణయించింది. దీని ఆధారంగా ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ మంత్రివర్గం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీన్‌లను ఎంపిక చేయాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయించింది. గతంలో అమీర్ ఖాన్‌కు అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఈసారి ఆయన స్థానంలో అజారుద్దీన్‌కు అవకాశం ఇచ్చింది. ఈ మేరకు కోదండరామ్, అజారుద్దీన్‌ల పేర్లను సిఫార్సు చేస్తూ గవర్నర్‌కు పంపించింది.

## ఎస్‌సీవో సదస్సు కోసం చైనాలో అడుగుపెట్టిన ప్రధాని మోదీ

**చైనా, ఆగస్టు 30:** అమెరికాతో వాణిజ్య సంబంధాలు కాస్త బెడిసికొట్టిన కీలక తరుణంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చైనా పర్యటనకు వెళ్లారు. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ఆయన శనివారం చైనాలోని టియాన్జిన్ నగరానికి చేరుకున్నారు. ఏడేళ్ల విరామం తర్వాత చైనాలో అడుగుపెట్టిన ప్రధాని మోదీకి అక్కడి ప్రభుత్వం ఘన స్వాగతం పలికింది. ఇటీవల భారత్‌పై అమెరికా 50 శాతం మేర వాణిజ్య సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేస్తున్నందుకు గానూ ఇందులో 25 శాతం సుంకాన్ని విధించింది. ఈ పరిణామాల నేపథ్యంలో




మోదీ చైనా పర్యటనకు అంతర్జాతీయంగా ప్రాధాన్యం ఏర్పడింది. ప్రపంచ దేశాలన్నీ ఈ పర్యటనను ఆసక్తిగా గమనిస్తున్నాయి. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు మోదీ ఈ పర్యటన చేపట్టారు. సదస్సు సందర్భంగా ఆయన జీ జిన్‌పింగ్‌తో పాటు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తోనూ విడిగా సమావేశం కానున్నారు. ఇతర దేశాల నేతలతోనూ ప్రధాని చర్చలు జరిపే అవకాశం ఉంది. జపాన్ పర్యటనను ముగించుకున్న వెంటనే ప్రధాని మోదీ నేరుగా చైనాకు బయల్దేరి వెళ్లారు.

## అసెంబ్లీకి రాకపోతే తప్పు ఒప్పుకున్నట్టే : కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి ఫైర్

**హైదరాబాద్ (భారత శక్తి) ఆగస్టు 30 :** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై రేపటి నుంచి శాసనసభలో చర్చ జరగనుందని, ఈ చర్చకు కేసీఆర్ తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన డిమాండ్ చేశారు. కేసీఆర్ సభకు రాకపోతే కాళేశ్వరం విషయంలో జరిగిన తప్పును స్వయంగా అంగీకరించినట్లే అవుతుందని అన్నారు. కాళేశ్వరం అంశంలో తప్పు జరిగింది కాబట్టే కేసీఆర్ భయపడుతున్నారని కోమటిరెడ్డి ఎద్దేవా చేశారు. ఆ భయంతోనే ఆయన న్యాయస్థానాన్ని ఆశ్రయించారని ఆరోపించారు. "అసెంబ్లీకి రావాల్సిందే.. తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాల్సిందే" అని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ సభకు వచ్చి చర్చలో పాల్గొని, ప్రభుత్వ ఆరోపణలకు జవాబివ్వాలని సవాల్ విసిరారు. మరోవైపు, తెలంగాణ శాసనసభ సమావేశాల్లో భాగంగా దివంగత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి పట్ల సంతాప తీర్మానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా, గోపీనాథ్ విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుగ్గా ఉండేవారని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా, శాసనమండలిలో మాజీ ఎమ్మెల్సీలు రత్నాకర్, రంగారెడ్డి మృతి పట్ల సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టి నివాళులర్పించారు.

## ట్రంప్ వల్ల అమెరికా పరువు పోతోంది..

### భారత్‌ను చైనా వైపు నెడుతున్నారు: యూఎస్ మాజీ అధికారులు ఫైర్

* **భారత్‌పై ట్రంప్ విధించిన భారీ సుంకాలపై తీవ్ర వ్యతిరేకత**
* **ట్రంప్ విధానాలు అమెరికా ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయన్న మాజీ జాతీయ భద్రతా సలహాదారు**
* **అమెరికా కంటే చైనా బాధ్యతాయుతమైన దేశంగా కనిపిస్తోందని వ్యాఖ్య**

**అమెరికా, ఆగస్టు 30 :** భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన భారీ సుంకాలపై సొంత దేశంలోనే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ట్రంప్ అనుసరిస్తున్న మొండి విధానాలు అమెరికా బ్రాండ్ ప్రతిష్టను దెబ్బతీయడమే కాకుండా, వ్యూహాత్మకంగా కీలకమైన భారత్‌ను చైనాకు దగ్గర చేస్తున్నాయని వైట్‌హౌస్ మాజీ ఉన్నతాధికారి, గతంలో అధ్యక్షుడు జో బైడెన్‌కు జాతీయ భద్రతా సలహాదారుగా పనిచేసిన జేక్ సలివాన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇటీవల 'ది బల్వార్క్' అనే పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన సలివాన్, ట్రంప్ విధానాల వల్ల అంతర్జాతీయంగా అమెరికా పలుచనైపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఏడాది క్రితం లేనివిధంగా ఇప్పుడు చాలా దేశాల్లో అమెరికా కంటే చైనాయే ప్రజాదరణ పొందుతోంది. అమెరికా బ్రాండ్ ప్రతిష్ఠ మంటగలిసిపోతుండగా, చైనా మరింత బాధ్యతాయుతమైన దేశంగా కనిపిస్తోంది" అని ఆయన వ్యాఖ్యానించారు. ట్రంప్ చర్యల వల్ల మిత్రదేశాలు అమెరికాను నమ్మలేని ఓ పెద్ద ఆటంకంగా చూస్తున్నాయని, అందుకే అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని భావిస్తున్నాయని ఆయన తెలిపారు. భారత్‌తో లోతైన, స్థిరమైన సంబంధాన్ని నిర్మించుకోవడానికి తాము ప్రయత్నిస్తే, ట్రంప్ మాత్రం ఆ దేశంపై భారీ వాణిజ్య యుద్ధం ప్రకటించారని సలివాన్ విమర్శించారు. "ఈ పరిస్థితుల్లో, అమెరికాకు ప్రత్యామ్నాయంగా బీజింగ్‌తో చర్చలు జరపాల్సి వస్తుందేమోనని భారత్ ఆలోచించే ప్రమాదం ఉంది" అని ఆయన హెచ్చరించారు. భారత్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై అధ్యక్షుడు ట్రంప్ సుంకాలను 50 శాతానికి పెంచిన విషయం తెలిసిందే. అన్యాయమైన వాణిజ్య పద్ధతులు, రష్యా నుంచి ముడి చమురు దిగుమతిని నిలిపివేయకపోవడమే ఇందుకు కారణమని ట్రంప్ ప్రభుత్వం అధికారికంగా చెబుతోంది. అయితే, పాకిస్థాన్‌తో వివాదంలో మధ్యవర్తిత్వం చేస్తానన్న ట్రంప్ ప్రతిపాదనను భారత్ తిరస్కరించినందుకే ఈ సుంకాలను విధించారన్న కథనాలు కూడా వినిపిస్తున్నాయి. ట్రంప్ విధానాలను కేవలం సలివాన్ మాత్రమే కాకుండా, గతంలో అమెరికా ప్రభుత్వంలో పనిచేసిన పలువురు ఉన్నతాధికారులు కూడా తీవ్రంగా తప్పుబడుతున్నారు. ఒబామా హయాంలో విదేశాంగ మంత్రిగా పనిచేసిన జాన్ కెర్రీ, "గొప్ప దేశాలు బెదిరింపులకు పాల్పడవు, దౌత్యపరంగా ప్రయత్నిస్తాయి" అంటూ గతవారమే ట్రంప్ విధానాలను విమర్శించారు. అదేవిధంగా, ట్రంప్ మాజీ సహాయకుడు జాన్ బోల్టన్ కూడా స్పందిస్తూ, దశాబ్దాలుగా రష్యా, చైనాల నుంచి భారత్‌ను దూరం చేసేందుకు అమెరికా చేసిన ప్రయత్నాలను ట్రంప్ ప్రమాదంలో పడేశారని మండిపడ్డారు.

## అసెంబ్లీ సమావేశాలు రెండ్రోజులే జరుపుతారట!

* **అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించకుండా పారిపోతున్నారని విమర్శ**
* **వరదలపై చర్చకు వస్తే అధికార కాంగ్రెస్ పార్టీ బురద రాజకీయం చేస్తోందని ఆగ్రహం**
* **సమావేశాలు 15 రోజుల పాటు నిర్వహించాలని బీఏసీలో కోరామన్న హరీశ్ రావు**

హైదరాబాద్ (భారత శక్తి) ఆగస్టు 30 : వరదలపై చర్చకు వస్తే అధికార కాంగ్రెస్ పార్టీ బురద రాజకీయం చేస్తోందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించకుండా పారిపోతున్నారని ఆయన విమర్శించారు. బీఏసీ నుంచి వాకౌట్ చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రెండు రోజులే అసెంబ్లీ నడిపిస్తామని ప్రభుత్వం చెబుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలు 15 రోజుల పాటు నిర్వహించాలని బీఏసీలో కోరామని హరీశ్ రావు తెలిపారు. వరద నష్టాలు, ఎరువుల కొరత, గురుకులాల్లో వందకు పైగా మరణాలు, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి అసెంబ్లీలో చర్చించాలని కోరామని ఆయన అన్నారు.

## కాళేశ్వరం కమిషన్ నివేదికపై రేపే అసెంబ్లీలో చర్చ

**: మంత్రి శ్రీధర్‌బాబు**

**హైదరాబాద్ (భారత శక్తి) ఆగస్టు 30:** అసెంబ్లీ సమావేశాలు ఎన్నిరోజులు నిర్వహించాలనే దానిపై రేపు నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. శాసనసభ వ్యవహారాల కమిటీ (బీఏసీ) సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఆదివారం సభలో చర్చ జరుగుతుందన్నారు. ''బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆదివారం సభలో పెడతాం. కాళేశ్వరంపై సభలో భారత రాష్ట్రసమితి పవర్ పాయింట్ ప్రజెంటేషన్




ఇచ్చేందుకు స్పీకరే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. అన్ని అంశాలపై చర్చ చేయాలంటే.. నాలుగైదు రోజుల తర్వాత సభ నడుపుతాం. గణేష్ నిమజ్జనం, వరదల దృష్ట్యా సభను వాయిదా వేయాలి'' అని శ్రీధర్‌బాబు తెలిపారు.

**బీఏసీ నుంచి భారత రాష్ట్రసమితి వాకౌట్**

బీఏసీ సమావేశం నుంచి భారత రాష్ట్ర సమితి వాకౌట్ చేసింది. ఎరువుల కొరత, వరదలు, రైతుల సమస్యలపై రేపు చర్చ జరగాలని భారత రాష్ట్ర సమితి నేతలు డిమాండ్ చేశారు. స్పష్టమైన హామీ రాకపోవడంతో బీఏసీ నుంచి ఆ పార్టీ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు.

## ప్రముఖ కవి చౌడూరి నరసింహారావు కు "సేవ పురస్కారం"తో సత్కారం

హైదరాబాద్ (భారత శక్తి) ఆగస్టు 30 : హైదరాబాద్ న్యూ నాగోలు వాస్తవ్యులైన ప్రముఖ కవి, పత్రికా రచయిత, సంస్కృతాంధ్ర భాషా పండితుడు చౌడూరు నరసింహారావుకు "సేవ పురస్కారం" తో ఘన సన్మానం జరిగింది. గత శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా నెల్లూరు టౌన్ హాల్లో సేవ తెలుగు భాషా సాహితీ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన తెలుగు భాషా ఉత్సవాల్లో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి, 'పద్మశ్రీ' ఆచార్య కొలకలూరి ఇనాక్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి. గౌరీ శంకర్, సేవ తెలుగు భాషా సాహితీ సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల సుబ్బరాయుడు, రాష్ట్రపతి పురస్కార గ్రహీత, ప్రముఖ సామాజిక వేత్త రఘు సతీష్ కుమార్ ల చేతుల మీదుగా "సేవ పురస్కారం" తో సత్కరించబడ్డారు. తనను పురస్కారంతో సత్కరించడం పట్ల చౌడూరి సేవ సంస్థ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా "వెలుగు జిలుగుల తెలుగు భాష" అనే కవితను చక్కగా ఆలపించి, సభాసదుల



ప్రశంసలను అందుకున్నారు. చౌడూరికి పురస్కారం లభించడం పట్ల నాగోల్ కు చెందిన సాహితీవేత్తలు, ఆయన సన్నిహితులు చౌడూరిని అభినందించారు.

## ములుగు ఎస్పీ ఎదుట లొంగిపోయిన ఏడుగురు మావోయిస్టులు

**ములుగు (భారత శక్తి) ఆగస్టు 30:** : ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ సమక్షంలో శనివారం నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఏడుగురు సభ్యులు లొంగిపోయారు. జిల్లా పోలీసులు, సీఆర్పీఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం సంయుక్తంగా ''పోరు కన్నా ఊరు మిన్న మన ఊరికి తిరిగి రండి'' పేరిట అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ కల్పిస్తున్న పునరావాస సదుపాయాల గురించి వివరిస్తున్నారు. వీటి గురించి తెలుసుకున్న నిషేధిత మావోయిస్టు పార్టీలో వివిధ హోదాలలో పనిచేస్తోన్న నలుగురు మహిళలు సహా ఏడుగురు సభ్యులు నక్సలిజాన్ని విడిచిపెట్టి ప్రశాంతమైన జీవితం గడపాలనే



ఉద్దేశంతో ఎస్పీ ఎదుట లొంగిపోయారు. వీరిలో ఏరియా కమిటీ సభ్యుడు(ACM) తాటి ఉంగి, ముగ్గురు పార్టీ సభ్యులు కొడ్మే సుక్కు, పోడి భీమ్, కుంజం వరలక్ష్మి, పద్మం మరో ఇద్దరు ఉన్నారు.

# మురుగు పొంగొద్దు.. నీట మునగొద్దు







(మొదటిపేజీ తరువాయి)

ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హైడ్రా కమిషనర్ హామీ ఇచ్చారు. సంబంధిత శాఖలన్నిటితో సమన్వయంగా పని చేసి.. వారి సహకారంతో వరద ముంచెత్తకుండా చర్యలు తీసుకుంటామని కమిషనర్ చెప్పారు. మురుగు ముంచెత్తే రహదారుల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగిస్తామన్నారు. పూడిక తీత పనులకు సహకరించిన స్థానికులను కమిషనర్ అభినందించారు.

**అమీర్ పేటలో పెద్దమొత్తంలో పూడిక తీత**

భారీ వర్షం పడినప్పుడల్లా.. నడుం లోతు వరద నీరు నిలవడానికి అమీర్ పేటలోని మైత్రినగర్, అంటే అమీర్ పేట మెట్రో స్టేషన్ కింద ప్రాంతం చౌరస్తాలో భూగర్భ బాక్సు డ్రైన్లు పూడుకుపోవడమే కారణమని అక్కడి పరిస్థితిని గమనించిన కమిషనర్ భావించారు. జూబ్లీహిల్స్, గాయత్రి హిల్స్, కృష్ణానగర్ ప్రాంతాల నుంచి సారథీ స్టూడియో పక్కనుంచి వచ్చే కాలువతో పాటు.. యూసఫ్ గూడ, మధురానగర్, శ్రీనివాస్ నగర్ వెస్ట్ నుంచి వచ్చే వరద కాలువలు కలిసి అమీర్ పేట వద్ద రోడ్డు దాటుతున్నప్పుడు ఇబ్బందులను కూడా పరిశీలించారు. ఎగువ నుంచి భారీమొత్తంలో చెత్త కొట్టుకువచ్చి.. ఇక్కడ భూగర్భ బాక్సు డ్రైన్లు మూడుంటే రెండు పాక్షికంగా.. మూడోది మొత్తం పూడుకుపోవడాన్ని గమనించారు. శ్రీనివాసనగర్ వెస్ట్ లో బాక్సు డ్రైన్లను ఓపెన్ చేసి భారీమొత్తంలో జరుగుతున్న పూడిక తీత పనులను పరిశీలించారు. డ్రైన్ లైన్లకు భారీ మొత్తంలో అడ్డుపడిన పరుపులు, ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు పనులను పర్యవేక్షించారు. అమీర్ పేట ప్రధాన రహదారి కింద ఉన్న బాక్సు డ్రైన్లలో పూర్తిగా పూడుకుపోయిన లైనును కూడా క్లియర్ చేయాలని కమిషనర్ ఆదేశించారు.

* **జూబ్లీహిల్స్ నుంచి అమీర్ పేట వరకూ పర్యటన**

జూబ్లీహిల్స్, వెంకటగిరి, కృష్ణానగర్, ఎల్లారెడ్డిగూడ, యూసఫ్ గూడ, మధురానగర్, శ్రీనివాస్ నగర్, శ్రీనగర్ కాలనీల మీదుగా సాగే వరద, మురుగు నీటి కాలువలను హైడ్రా కమిషనర్ పరిశీలించారు. కొన్ని చోట్ల 8 మీటర్ల లోతున్న కాలువలు ఆరేడు అడుగుల మేర పూడుకుపోవడాన్ని గమనించారు. కృష్ణా నగర్ లో ప్రగతినగర్ వద్ద వరద కాలువలను మొత్తం పూడ్చేసి జరిగిన ఆక్రమణలను వెంటనే తొలగించాలని కమిషనర్ ఆదేశించారు. పైన పేర్కొన్న ప్రాంతాల్లో వరద నీరు నిలవకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. పూడికను మొత్తం తొలగించిన తర్వాత వరద సమస్య చాలా వరకు తగ్గుతుందని తాము భావిస్తున్నామని.. లేని పక్షంలో అన్ని శాఖలతో సమావేశాన్ని నిర్వహించి.. ఇందులో స్థానికులను కూడా భాగస్వామ్యం చేసి.. శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ చెప్పారు. కృష్ణకాంత్ పార్క్ లో ఉన్న చెరువులను కూడా విస్తరించి వరదను హోల్డ్ చేసే విధంగా తీర్చి దిద్దుతామని అన్నారు. వందేళ్ల వరకూ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కమిషనర్ పర్యటన ఆద్యంతం స్థానికులు వెంట ఉండి సమస్యలను వివరించారు. ఈ ప్రాంతాల్లో పలుమార్లు కమిషనర్ పర్యటించి సమస్య పరష్కారానికి చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.





## ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి..

**హైదరాబాద్, (భారత శక్తి) ఆగస్టు 30:** హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమీషనర్ ఆర్ వి కర్ణన్ శనివారం కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చుడి బజార్ లో ఉన్న ప్రధాన ఈవీఎం గోదామును పరిశీలించారు. జూబ్లీ హిల్స్ శాసనసభ ఉప ఎన్నిక కోసం భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాల ప్రకారం, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ పరిశీలన జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ గోదాం లోపల ఉన్న వస్తువుల నిల్వ ఉన్న భద్రతా , స్థితిగతులు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు.



## పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నది..

* **వెల్లడించిన రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు, ఐపీఎస్**
* **పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను ఘనంగా సత్కరించిన కమిషనర్**

**ఎల్బీనగర్, (భారత శక్తి) ఆగస్టు 30 :** రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తూ ఈ రోజు పదవీ విరమణ పొందిన నందు కుమార్, డీ.ఎస్.పీ. ఫింగర్ ప్రింట్ బ్యూరో, అనంతయ్య, సబ్ ఇన్స్పెక్టర్, కంట్రోల్ రూమ్, మేఘమాల, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్, బాలాపూర్ పోలీస్ స్టేషన్, సుబ్బా రెడ్డి, హెడ్ కానిస్టేబుల్, సిఏఆర్ అంబర్పేట లకు సీపీ సుధీర్ బాబు రాచకొండ పోలీస్ కార్యాలయంలో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఎంతో కాలం పాటు పోలీసుశాఖలో సమర్థవంతంగా, క్రమశిక్షణతో పనిచేసి తమ సేవలు అందించినందుకు వారిని అభినందించారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని, పెన్షన్, ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పదవీ విరమణ పొందే అధికారులు, సిబ్బంది సంక్షేమం కోసం తాను ఏర్పాటు చేసిన పెన్షన్ డెస్క్ ద్వారా త్వరగా పెన్షన్ మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ ఇందిరా, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శివ కుమార్, సీసీఆర్బీ ఏసిపి రమేష్, సీఈఓ అడ్మిన్ పుష్పరాజ్, ఏఏఓ అశోక్ రెడ్డి, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్. భద్రా రెడ్డి, కృష్ణా రెడ్డి, కో ఆపరేటివ్ డైరెక్టర్ టేకుల రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## స్ట్రోమ్ వాటర్ డ్రైన్ నిర్మించేందుకు రాచకాలువకు సంబంధిత అధికారులతో సర్వే..

**ఎల్బీనగర్, (భారత శక్తి ) ఆగస్టు 30 :** ఈ కార్యక్రమంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మరియు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ DE శుక్లజ మరియు సర్వేయర్ జ్యోతి తో కలిసి సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ త్వరలోనే స్ట్రోమ్ వాటర్ డ్రైన్ పనులు ప్రారంభమవుతాయని మరియు వీలైనంత త్వరగా పనులు ప్రారంభించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ AE సతీష్, హైడ్రా SI ముజాఫర్, లా & ఆర్డర్ SI అనిల్,జలమండలి మేనేజర్ సిరివెన్నెల,ఇంజనీరింగ్ విభాగం AE కార్తీక్, వర్కి ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, జలమండలి వర్కి ఇన్స్పెక్టర్ రవీందర్ మరియు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు

## జీహెచ్ఎంసి పురోగతిలో మీ సేవలు మరువలేనివి

**: కమిషనర్ ఆర్ వి కర్ణన్**

* **పదవి విరమణ పొందిన 25 మంది జిహెచ్ఎంసి అధికారులు, ఉద్యోగులకు ఆత్మీయ సత్కారం**

**హైదరాబాద్, (భారత శక్తి) ఆగస్టు 30:** జీహెచ్ఎంసి పురోగతిలో పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సేవలు మరువలేనివనీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ అన్నారు. శనివారం సాయంత్రం GHMC హెడ్ ఆఫీస్ లో పదవీ విరమణ పొందిన వివిధ స్థాయిలోని 25 మంది అధికారులు, ఉద్యోగులను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ శాలువా , పూల దండలతో సత్కరించారు. గిఫ్ట్ లను బహుకరించారు. ఈ సందర్భంగా కమీషనర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ... పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులందరూ తమ ఉద్యోగ జీవితంలో ఎంతో నిబద్ధత,అంకిత భావంతో సేవలందించారన్నారు. వారి కృషి, అందించిన సేవలు తమ సహచర ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. రిటైర్మెంట్ అన్నది జీవితంలో కొత్త అధ్యాయం లాంటిదని, రిటైర్మెంట్ పొందిన వారు వారి కుటుంబ సభ్యులతో సమయం గడుపుతూ, తమ ఆసక్తులకు ప్రాధాన్యం ఇస్తూ ఆరోగ్యంతో, ఆనందంగా గడపాలని ఆయన సూచించారు. వారి మున్ముందు జీవితం ఆయురారోగ్యాలతో ఆనందంగా గడపాలని కోరారు.



**పదవీ విరమణ పొందిన వారి వివరాలు:** డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు టి. ఎస్. ఆర్. అంజనేయులు, పీర్ సింగ్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ కే. శ్రీనివాస్ రావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ సయ్యద్ సయ్యిదుద్దిన్, సీనియర్ అసిస్టెంట్ లు ఎం. నర్సింహరావు, పి. రమేష్, వి.ఆర్.విజయలింగం, ప్రాజెక్ట్ ఆఫీసర్ లు కె.ప్రభాకర్, ఎం.సంగారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ కె.జానకి, రికార్డు అసిస్టెంట్ షేక్ రమీజుద్దీన్, హెల్త్ అసిస్టెంట్ పి.దుర్గారావు, జూనియర్ ఫిట్టర్ కె.సత్యనారాయణ, హెవి వెహికిల్ డ్రైవర్ మహమ్మద్ రబ్బని, శానిటరి జవాన్ ఎం.డి అయుబ్, పి.హెచ్ వర్కర్ టి.నర్సింహా, ఆఫీస్ సబార్డినేట్ రామ్ సింగ్, కామాటి లు జంగరాజ్, ఎస్.వెంకటయ్య, లింగయ్య, బి.శంకరయ్య, చౌకిదార్ ఎల్.గిరిజ, చైన్ మెన్ డి.మహేందర్, మెన్ మజ్దూర్ జె.ఆంజనేయులు, కామాటన్ కృషీ డి బేగం. కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ వేణుగోపాల్, సిపిఆర్ఓ మహ్మద్ ముర్తుజా, పిఆర్ఓ యం దశరథం ఏ.ఎం.సి శారద, సహ ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.